www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

బుధవారం
25-09-2024

సంపుటి : 01 । సంచిక : 143 । పేజీలు : 12 । వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




డా॥ కాచం సత్యనారాయణ CMD

## అక్టోబర్ 16న విచారణకు రావాలి

**ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్‌కు నాంపల్లి కోర్టు ఆదేశం**




**విశ్వంభర, హైదరాబాద్:** ఓటుకు నోటు వ్యవహారానికి సంబంధించిన ఈడీ కేసులో అక్టోబర్ 16న విచారణకు హాజరు కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీచేసింది. నాంపల్లి మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టులో ఇవాళ జరిగిన విచారణకు **మిగతా2లో...**

## హెజ్‌బొల్లా కమాండర్ హతం

- ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో మరో ఆరుగురి మృతి
- లెబనాన్ మిలిటెంట్ సంస్థకు గట్టి ఎదురు దెబ్బ
- హెజ్ బొల్లా అగ్రనాయకుల మరణంతో తీవ్రరూపం దాల్చిన ఉద్రిక్తతలు..
- ఆందోళన వ్యక్తం చేస్తున్న ఐక్యరాజ్యసమితి



3



# పేదలకు భరోసా

**చెరువులు, నాలాలు, మూసీ తీరంలో ఉండే వారి వివరాలు సేకరించండి**

- ఔటర్ లోపల ఉన్న చెరువుల పరిరక్షణకు చర్యలు
- ఆక్రమణలకు గురి కాకుండా చెరువుల వద్ద సీసీ కెమెరాలు
- వేగంగా మెట్రో విస్తరణ పనులు
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

**విశ్వంభర, హైదరాబాద్:**

హైదరాబాద్‌లో చెరువులు, నాలాలను రక్షించాలని, అదే సమయంలో పరీవాహక ప్రాంతంలో నివసించే పేదలకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులైన పేదల వివరాలను సేకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వారికి భరోసా కల్పించేందుకు తప్పకుండా ప్రయత్నం చేయాలన్నారు. వారు రోడ్డున పడే పరిస్థితి ఉండకూడదని, వారికి డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించాలని, లేదా ఇతర ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు. జూబ్లీ హిల్స్ లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్, హైదరాబాద్ మెట్రో రైలు పై సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ **మిగతా2లో...**


**మూసీ అభివృద్ధి ప్రాజెక్టులో నిర్వాసితులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు**
**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం** 9

## అమెరికా పర్యటనలో జెలెన్‌స్కీతో ప్రధాని మోదీ

**నెలల రోజుల వ్యవధిలోనే ఆ ఇద్దరూ రెండో సారి భేటీ**

**సమ్మిట్ ఆఫ్ ద ఫ్యూచర్ మీటింగ్‌లో కలిసిన ఇద్దరు నేతలు**

**దౌత్యం, చర్చల ద్వారా శాంతియుత పరిష్కారాన్ని ఆశిస్తున్నామన్న మోదీ**



**ఢిల్లీ:** అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. న్యూయార్క్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోల్డోమిర్ జెలెన్‌స్కీని కలిశారు. ఆ ఇద్దరూ ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొన్నారు. నెలల రోజుల వ్యవధిలోనే ఆ ఇద్దరూ రెండో సారి భేటీ అయ్యారు. ఆగస్టు 23వ తేదీన ఉక్రెయిన్‌లో మోదీ పర్యటించిన విషయం తెలిసిందే. రష్యాతో జరుగుతున్న యుద్ధాన్ని నిలిపివేసేందుకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు ఆ సమయంలో మోదీ హామీ ఇచ్చారు. తాజాగా న్యూయార్క్‌లో జరుగుతున్న సమ్మిట్ ఆఫ్ ద ఫ్యూచర్ మీటింగ్‌లో కలిశారు. ఇటీవల జరిగిన భేటీ గురించి ఇద్దరూ మాట్లాడుకున్నారు. ద్వైపాక్షిక సంబంధాలపై సంతోషం వ్యక్తం చేసుకున్నారు. ఉక్రెయిన్‌లో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి కూడా చర్చించుకున్నారు. దౌత్యం, చర్చల ద్వారా శాంతియుత పరిష్కారాన్ని ఆశిస్తున్నట్లు మరోసారి ఉక్రెయిన్ వివాదంపై **మిగతా2లో...**

## రాజ్య సభ ఎంపీ పదవికి ఆర్.కృష్ణయ్య రాజీనామా

**ఆమోదించిన రాజ్యసభ ఛైర్మన్ ధనఖడ్**



**విశ్వంభర, అమరావతి:** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఏపీ రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. వైసీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన కృష్ణయ్య తన పదవికాలం మరో నాలుగేళ్ల పాటు ఉండగానే తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను సోమవారం రాజ్యసభ ఛైర్మన్ **మిగతా2లో...**

## గరీబోళ్లకు ఒక న్యాయం సీఎం అన్నకు ఒక న్యాయమా?

**హైడ్రా పేరుతో పేదవాళ్ల బతుకులను రోడ్డుపై వేస్తున్నారు**

**దమ్ముంటే పర్మిషన్ ఇచ్చిన వాళ్లపై చర్యలు తీసుకోండి**

**హైడ్రాపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు**



**విశ్వంభర, హైదరాబాద్ :** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదన్న ఆలోచనతో హైదరాబాద్ ప్రజలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పగబట్టారని, అందుకే పేదలు, మధ్యతరగతి వారిని టార్గెట్ చేసి బుల్‌డోజర్లు పంపుతున్నారని బీ ఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గ నేతల స మావేశంలో కేటీఆర్ తో పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, మాధవరం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. **మిగతా2లో...**



10

## సనాతన ధర్మం జోలికి రావొద్దు

- ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోం
- సెక్యులరిజం అంటే వన్ వే కాదు
- తిరుమల లడ్డూ అపవిత్రంపై ఆవేదన కలుగుతోంది
- టీటీడీ గత ఛైర్మన్ విచారణ ఎదుర్కోవలసిందే
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**హిందువులకు మనోభావాలు ఉండవా?**
సనాతన ధర్మంతో పెట్టుకుంటే సహించేది లేదు
పవన్ వ్యాఖ్యలకు మద్దతు ప్రకటించిన బండి సంజయ్
ఎక్స్ వేదికగా పోస్ట్ 2

## శ్రీలంక నూతన ప్రధానిగా హరిణి అమరసూర్య



**కొలంబో:** శ్రీలంక నూతన ప్రధానిగా హరిణి అమరసూర్య నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆమె ప్రమాణస్వీకారం **మిగతా2లో...**

మరిన్ని తాజా వార్తల కోసం **స్కాన్** చేయండి



**నేటి చికెన్ ధరలు**

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 125 | ₹ 147 |
| **స్కిన్** | **స్కిన్ లెస్** |
| ₹ 213 | ₹ 243 |



2

## కేంద్ర మంత్రి గడ్కరీతో అసెంబ్లీ స్పీకర్ భేటీ

రహదారుల విషయంలో వినతి

ముడా కేసులో సిద్ధరామయ్యకు

## చుక్కెదురు

**కర్ణాటక ముఖ్యమంత్రిపై విచారణకు హైకోర్టు అనుమతి**

**గవర్నర్ ఆదేశాలను సమర్థించిన హైకోర్ట్**



**బెంగళూర్:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సీఎం కుటుంబానికి మంగళూరు అర్బన్ డెవలప్‌మెంట్ **మిగతా2లో...**

## కాళేశ్వరం డిజైన్లను ఎవరు తయారు చేశారు?

**ఇంజినీర్లను ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్**

**వ్యాప్కోస్ సంస్థ తయారు చేసినట్లు చెప్పిన ఇంజినీర్లు**

**విశ్వంభర, హైదరాబాద్:**



కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొన సాగుతోంది. మంగళవారం కమిషన్ ముందు ఇంజినీర్లు, మాజీ ఇంజినీర్లు విచారణకు హాజరయ్యారు. ఉన్నతాధికారులకు తెలియకుండా ఈఈ తిరుపతిరావు అనే అధికారి ఏజెన్సీలకు రూ. 1600కోట్ల బ్యాంకు గ్యారంటీలు ఇచ్చినట్లుగా ఇంజినీర్లు కమిషన్‌కు తెలిపారు. బ్యాంకు గ్యారంటీలు **మిగతా2లో...**

## అమెరికా టూర్‌లో జెలెన్‌స్కీతో ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)
ప్రధాని మోదీ తెలిపారు. సంక్షోభాన్ని పరిష్కరించేందుకు భారత్ సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు మోదీ చెప్పారు. గడిచిన మూడు నెలల్లో మోదీ, జెలెన్‌స్కీ కలుసుకోవడం ఇది మూడవ సారి.

## రాజ్య సభ ఎంపీ పదవికి ఆర్.కృష్ణయ్య రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)
జగదీప్ ధనఖడ్‌కు అందజేశారు. కృష్ణయ్య రాజీనామాను ఆమోదిస్తున్నట్టు రాజ్యసభ చైర్మన్ మంగళవారం ప్రకటించారు. పదవీ కాలం ఇంకా నాలుగేళ్లు ఉండగానే ఆర్. కృష్ణయ్య రాజీనామా చేశారు. తెలంగాణలో బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కొన్ని అడ్డంకులు ఉన్నాయని, అందుకే ఎంపీ పదవికి రాజీనామా చేసినట్టు ఆర్. కృష్ణయ్య తెలిపారు.

**బీసీ ఉద్యమం బలోపేతానికే రాజీనామా: కృష్ణయ్య**
"ఇంకా నా పదవీ కాలం నాలుగేళ్లు ఉంది.. అయినప్పటికీ బీసీ ఉద్యమం కోసం త్యాగం చేశా. తెలంగాణలో బీసీల ఉద్యమం బలోపేతం చేయాలని కొద్ది నెలలుగా అనేక కార్యక్రమాలు చేపట్టాం. బీసీ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ చెప్పింది.. 9 నెలలు గడిచినా పెంచలేదు. ఇప్పుడు ఉద్యమం పతాక స్థాయికి చేరుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 50శాతం పెంచాలి, చట్ట సభల్లో కూడా రిజర్వేషన్ పెంచాలి. రాజకీయాలకు అతీతంగా ఉంటా. బీసీ డిమాండ్లతో ఏ పార్టీ మద్దతు ఇస్తే.. ఆ పార్టీ మద్దతు తీసుకుంటా" అని ఆర్.కృష్ణయ్య తెలిపారు.

## కేంద్ర మంత్రి గడ్కరీతో అసెంబ్లీ స్పీకర్ భేటీ



**విశ్వంభర, ఢిల్లీ:** కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మంగళవారం ఢిల్లీ లోని వారి అధికార నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గంలోని అత్యంత ముఖ్యమైన మూడు రాష్ట్ర రోడ్లను జాతీయ రహదారులుగా మార్చాలని కోరారు.అదేవిధంగా నియోజకవర్గంలోని 7 రోడ్లకు సిఆర్ఐఎఫ్ పరిధిలో నిధులను మంజూరు చేయాలని కేంద్ర మంత్రి ని కోరారు.ఈ కార్యక్రమం లో చేవెళ్ల బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, తెలంగాణ లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, స్పీకర్ ఓఎస్డి పి. వెంకటేశం, నాయకులు మాణిక్ రెడ్డి పాల్గొన్నారు

## కాళేశ్వరం డిజైన్లను ఎవరు తయారు చేశారు?

(మొదటి పేజీ తరువాయి)
ఏజెన్సీలకు ఇచ్చే ముందు అండర్ టేకింగ్ ఏజెన్సీల నుంచి ఏమైనా తీసుకున్నారా అని ఇంజినీర్లను కమిషన్ ప్రశ్నించింది. ఈఎన్సీ కార్యాలయంలో జరిగిన సమావేశం మినిట్స్‌ను అనుసరించకుండానే విడుదల చేసినట్లుగా ఇంజినీర్లు పేర్కొన్నారు. డిజైన్లు, డ్రాయింగ్‌లు ఎవరు తయారు చేశారని ఇంజినీర్లను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించగా వ్యాప్కోస్ అనే సంస్థ తయారు చేసినట్లు తెలిపారు. సీడీఓ సీఈ అనుమతితో అమలు చేసినట్లుగా స్పష్టం చేశారు. నిర్మాణానికి ముందు సైట్ల వద్ద ఏమైనా పరీక్షలు నిర్వహించారా అని కూడా కమిషన్ ప్రశ్నించగా ఎన్ఐటీ(నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)వరంగల్ ఆధ్వర్యంలో పలు పరీక్షలు నిర్వహించినట్లు ఇంజినీర్లు కమిషన్‌కు వివరించారు. ఆనకట్టల వద్ద డ్యామేజ్‌కు గల కారణాలను కమిషన్ ప్రశ్నించింది. అనుకున్న దానికంటే ఎక్కువ వరద రావడం వల్లే సీసీ బ్లాక్‌లు దెబ్బతిన్నట్లు ఇంజినీర్లు సమాధానం ఇచ్చారు. 2022లో అనుకున్న దాని కంటే ఎక్కువ వరద రావడం వల్లే సీసీ బ్లాక్‌లు దెబ్బతిన్నాయని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే ఏజెన్సీలకు లేఖలు రాసినట్లు కూడా కమిషన్‌ను ఇంజినీర్లు వివరించారు.

## శ్రీలంక నూతన ప్రధానిగా హరిణి అమరసూర్య

(మొదటి పేజీ తరువాయి)



చేశారు. సిరిమావో బండారు నాయకే (1994-2000) తర్వాత శ్రీలంకలో ప్రధాని పదవి చేపట్టిన మహిళా నేత హరిణి కావడం విశేషం. నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పీపీ)కి చెందిన 54 ఏళ్ల హరిణి అమరసూర్యతో ఆ దేశాధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే, మరో ఇద్దరు నేతలను క్యాబినెట్ మంత్రులుగా నియమించారు. దీంతో శ్రీలంకలో దిసనాయకేతో పాటు మొత్తం నలుగురితో కూడిన క్యాబినెట్ కొలువుదీరింది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన హరిణికి న్యాయ, విద్య, కార్మిక, పరిశ్రమలు, శాస్త్ర సాంకేతిక శాఖ, ఆరోగ్యం, పెట్టుబడులు వంటి కీలక శాఖలను కేటాయించారు. అధ్యక్ష ఎన్నికల అనంతరం అధికార మార్పిడిలో భాగంగా దినేష్ గుణవర్ధన తన ప్రధాని పదవికి నిన్న రాజీనామా చేసిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. శ్రీలంకలో హక్కుల కార్యకర్తగా, యూనివర్శిటీ అధ్యాపకురాలిగా గుర్తింపు పొందిన హరిణి ఆ దేశ మూడో మహిళా ప్రధానిగా చరిత్ర లిఖించారు. మరోవైపు, ఎన్పీపీకి చెందిన ఎంపీలు విజిత హెరాత్, లక్ష్మణ్ నిపుణరచిచి క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల జరిగిన శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో దిసనాయకే సంచలన విజయం సాధించి శ్రీలంక నూతన అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుత పార్లమెంట్ను రెండు రోజుల్లో రద్దు చేస్తామని ఆయన సోమవారం వెల్లడించడంతో శ్రీలంకలో ముందస్తు పార్లమెంటు ఎన్నికలు నవంబర్ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# గరీబోళ్లకు ఒక న్యాయం సీఎం అన్నకు ఒక న్యాయమా?

(మొదటి పేజీ తరువాయి)
ముఖ్యమంత్రి సోదరుడు తిరుపతి రెడ్డికి ఒక న్యాయం, పేదలకు మరొక న్యాయమా అని ప్రశ్నించిన కేటీఆర్, సినీ నటుడు నాగార్జున ఎన్ కన్వెన్షన్‌కు అనుమతి ఇచ్చింది కాంగ్రెస్ హయాంలో కాదా అని అడిగారు. ఎన్ కన్వెన్షన్ కు తమ హయాంలో నోటీసులిస్తే నాగార్జున హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ అయ్యప్ప సొసైటీలో తిరుపతి రెడ్డి టాక్స్ నడుస్తోందని, అది సెటిల్మెంట్‌ల అడ్డా అని అరికెపూడి గాంధీ తనకు చెప్పారని కేటీఆర్ తెలిపారు. హైడ్రాకు చట్టం లేదు, చుట్ట రికం మాత్రమే : రేవంత్ రెడ్డి చిట్టినాయుడు అయితే ఆయనకు ఏడుగురు సోదరులు అన్న కేటీఆర్, పొంగులేటి, పట్నం మహేందర్ రెడ్డి సహా కాంగ్రెస్ నేతల ఫాంహౌస్‌లు ఎందుకు కూల్చలేదని ప్రశ్నించారు. హైడ్రాతో గూడు కోల్పోయిన పేదలకు 40వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైడ్రాకు చట్టం లేదని, చుట్టరికం మాత్రమే ఉందని కేటీఆర్ అన్నారు. అక్రమాలన్నీ తవ్వితే బయటకు వచ్చేది కాంగ్రెస్ నేతల కుంభకోణాలు, లంబకోణాలే అని పేర్కొన్నారు. పేదల ఇండ్లు కూలుస్తున్నారు కానీ వారికి అనుమతులు ఇచ్చిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని కేటీఆర్ అడిగారు.

**శేరిలింగంపల్లిలో ఉపఎన్నిక రావడం ఖాయం**
రైతు భరోసా కాదు ముఖ్యమంత్రి కుర్చీకే భరోసా



లేదన్న ఆయన, నల్గొండ బాంబా, ఖమ్మం బాంబా అన్న భయంతో తొమ్మిది నెలలుగా రేవంత్ రెడ్డి ఉన్నారని ఎద్దేవా చేశారు. మంత్రి శ్రీధర్ బాబు అతి తెలివితో మాట్లాడుతున్నారని, అరికెపూడి గాంధీ బీఆర్ఎస్‌లోనే ఉంటే కాంగ్రెస్ కండువా కప్పిన సన్నాసి ఎవరని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన దౌర్భాగ్యులు ఎవరని ప్రశ్నించారు. శేరిలింగంపల్లిలో ఉపఎన్నిక రావడం ఖాయమని, పార్టీని మోసం చేసిన వారికి మనమంతా బుద్ధి చెప్పాల్సిందేనని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు తమ వాళ్లేనని సీఎం ధైర్యంగా ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌ను వీడిన ఎమ్మెల్యేల బతుకు జూబ్లీ బస్టాండ్ అయిందన్న కేటీఆర్, డైవర్షన్ పాలిటిక్స్‌తో ఎక్కువ కాలం రాజకీయాలు నడవవని అన్నారు. కేసీఆర్ విలువ ఏ మిటో ప్రజలకు ఇప్పుడిప్పుడే తెలుస్తోందని, ఎక్కడ పోయి ఎవరిని కదిలించినా అయ్యో తప్పు చేసి కేసీఆర్‌ను ఓడగొట్టుకున్నామన్న వేదన వినిపిస్తోందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కేసీఆర్ హయాంలో రోజూ ఎక్కడో ఒక శంకుస్థాపన, ప్రారంభోత్సవం ఉండేదని, ఇప్పుడు 9 నెలలు దాటినా ఎక్కడా అభివృద్ధి ఊసేలేదని అన్నారు.

**సీవీసీ స్వతంత్ర సంస్థ..**
**దానికి మీ సిఫార్సు దేనికి?**
మరోవైపు కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలపై స్పందించిన కేటీఆర్, దొంగలు పడ్డ ఆరు నెలలకి కుక్కలు మొరిగినట్లు ఉందని మండిపడ్డారు. అమృత్ టెండర్ల వ్యవహారంలో కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలపై ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అన్న విషయం మర్చిపోయినట్లు ఉన్నారన్న ఆయన, కేంద్ర పథకమైన అమృత్‌లో అవినీతి జరిగిందని మొదటగా బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. అయినా పాలు తాగుతున్న దొంగ పిల్లిలా కన్వీనియంట్‌గా కళ్లు మూసుకున్నారని కేటీఆర్ ఆక్షేపించారు. వ్యవహారం మొత్తాన్ని ఆధారాలతో బయట పెట్టాక ఈ చిల్లర మాటలు దేనికని ప్రశ్నించారు. స్వతంత్ర సంస్థ అయిన కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు బండి సంజయ్ సిఫార్సు ఎందుకని అన్నారు. అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీజేపీ మధ్య అజబ్ ప్రేమ్ కీ గజబ్ కహానీ అందరూ గమనిస్తూనే ఉన్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

## ముడా కేసులో సిద్ధరామయ్యకు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)
అథారిటీ-(ముడా) స్థలం కేటాయింపు వ్యవహారంపై గవర్నర్ విచారణకు ఆదేశించడాన్ని కర్ణాటక హైకోర్టు సమర్థించింది. స్వతంత్రంగా నిర్ణయం తీసుకునే అధికారం గవర్నర్‌కు ఉందని తెలిపింది. గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దాఖలు చేసిన పిటిషన్‌ను కర్ణాటక హైకోర్టు కొట్టేసింది. సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతమ్మ పేరిట మైసూరు ప్రాంతంలో ఉన్న భూములను గతంలో అభివృద్ధి పనుల కోసం ముడా సేకరించింది. పరిహారంగా ఆమెకు మైసూరు-విజయనగరంలో ఖరీదైన స్థలాలు కేటాయించింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మౌఖిక ఆదేశాలతోనే ముడా అధికారులు ఆమెకు ఖరీదైన ప్రాంతంలో విలువైన స్థలాలు కట్టబెట్టారని ప్రతిపక్ష భాజపా, జేడీఎస్ ఆరోపించాయి. ఇవే ఆరోపణలతో ముగ్గురు సామాజిక కార్యకర్తలు ఎస్పీ ప్రదీప్‌కుమార్, టీజే అబ్రహం, స్నేహమయి కృష్ణ గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంలో ఎందుకు విచారణకు ఆదేశించకూడదో తెలపాలని తొలుత సీఎంకు షోకాజ్ నోటీసులు ఇచ్చిన గవర్నర్, తర్వాత సిద్ధరామయ్యపై విచారణకు అనుమతి మంజూరుచేశారు. గవర్నర్ ఆదేశాలపై సిద్ధరామయ్య హైకోర్టులో పిటిషన్ వేయగా, విచారణ జరిపే వరకు ఆయనపై ఎలాంటి తక్షణ చర్యలు తీసుకోవద్దని ట్రయల్ కోర్టును హైకోర్టు ఆదేశించింది. విచారణ పూర్తిచేసిన కర్ణాటక హైకోర్టు గవర్నర్ చర్యను సమర్థించింది. సీఎంపై విచారణకు అనుమతించింది.



**సిద్ధరామయ్య భవిష్యత్తుకు కీలకం**
ఈ తీర్పు సిద్ధరామయ్య భవిష్యత్తుకు ఎంతో కీలకమని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఆయన ఇప్పుడు విచారణను ఎదుర్కోవాల్సి వస్తే తప్పకుండా రాజీనామా చేయాలన్న డిమాండ్ విపక్షాల నుంచే కాకుండా స్వపక్షం నుంచీ వ్యక్తమవుతోందని అంటున్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తోన్న ఎంతోమంది ఈ తీర్పు నేపథ్యంలో రానున్న రోజుల్లో స్పందించే అవకాశాలు కూడా కన్పిస్తున్నాయని చెప్తున్నారు. మరోవైపు, ఆయన వెంటనే రాజీనామా చేయాలంటూ భాజపా డిమాండ్ చేసింది.

## అక్టోబర్ 16న విచారణకు రావాలి

(మొదటి పేజీ తరువాయి)
నిందితుడు మత్తయ్య జెరూసలేం హాజరు కాగా రేవంత్ రెడ్డి, ఉదయ్ సింహా, వేం కృష్ణకీర్తన్, సండ్ర వెంకట వీరయ్య, సెబాస్టియన్ గైర్హాజరయ్యారు. నిందితులు ఎందుకు హాజరు కావడం లేదని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఈ దశలో ఇవాళ్టి విచారణకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ నిందితులు వేసిన పిటిషన్లను అనుమతించిన కోర్టు, అభియోగాల నమోదుపై విచారణ కోసం వచ్చే నెల 16 హాజరు కావాలని రేవంత్ రెడ్డితో పాటు నిందితులందరినీ ఆదేశించింది. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసును తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్ భోపాల్ కోర్టుకు బదిలీ చేయాలంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి వేసిన పిటీషన్‌ను ఇటీవలే సుప్రీంకోర్టు కొట్టివేసింది. కేసును భోపాల్‌కు బదిలీ చేయాల్సిన అవసరం లేదని, ఊహాజనితమైన అంశాలతో స్పష్టమైన ఆధారాలు లేకుండా పిటిషన్ వేశారని న్యాయస్థానం పేర్కొంది. ప్రస్తుత దశలో జోక్యం చేసుకోలేమని తేల్చి చెప్పింది. ఈ కేసు విచారణ కొనసాగిస్తున్న నాంపల్లి న్యాయస్థానం మాత్రం తదుపరి విచారణకు హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదేశించడం సంచలనంగా మారింది. 2015లో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్ సన్‌ను టీడీపీకి మద్దతుగా వ్యవహరించమని డబ్బు ఆశచూపిన ఆరోపణలపై అప్పటి టీడీపీ శాసనసభ్యుడు రేవంత్ రెడ్డిపై ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

## హిందువులకు మనోభావాలు ఉండవా?

- సనాతన ధర్మంతో పెట్టుకుంటే సహించేది లేదు
- పవన్ వ్యాఖ్యలకు మద్దతు ప్రకటించిన బండి సంజయ్
- ఎక్స్ వేదికగా పోస్ట్

**విశ్వంభర, హైదరాబాద్:** తిరుమల శ్రీవారి లడ్డు వ్యవహారంలో కొనసాగుతున్న రగడ నేపథ్యంలో పవన్ కల్యాణ్ హిందూ ధర్మానికి మద్దతుగా చేస్తున్న వ్యాఖ్యలపైన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన మద్దతు ప్రకటించారు. హిందువులకు మనోభావాలు ఉండవా అంటూ ఆయన ప్రశ్నించారు. ఆలయాలలో అపవిత్రమైన పనులు జరుగుతుంటే చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించారు. సనాతన ధర్మంపై అడ్డగోలుగా ఎవరు మాట్లాడిన చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఇంద్రకీలాద్రి వేదికగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా ఇదే తరహాలో వ్యాఖ్యలు చేయడంతో ఆయన చేసిన వ్యాఖ్యలకు బండి సంజయ్ తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఎక్స్ వేదికగా బండి సంజయ్ స్పందించి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సనాతన ధర్మంపైన హిందువులంతా ఒకటిగా ఉండాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

## తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంపై సిట్ ఏర్పాటు

- ఉత్తర్వులు జారీ చేసిన ఏపీ ప్రభుత్వం
- చీఫ్‌గా సర్వశ్రేష్ఠ త్రిపాఠి నియామకం
- చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో నిర్ణయం

**విశ్వంభర, అమరావతి:**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారాన్ని తేల్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విచారణకు సిట్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో హోంమంత్రి అనిత, డీజీపీ ద్వారకా తిరుమలరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విచారణకు సిట్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సిట్ చీఫ్‌గా గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠిని నియమించింది.సిట్‌లో విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, కడప ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో పాటు మరికొందరు డీఎస్పీలు. సీఐలు, ఎస్ఐలు సిట్‌లో సభ్యులుగా ఉన్నారు. తిరుమల లడ్డూలో ఉపయోగించే నెయ్యిని జంతువుల కొవ్వుతో తయారు చేశారని చంద్రబాబు వారం రోజుల క్రితం వెల్లడించడంతో ఆ అంశంపై దుమారం చెలరేగుతూనే ఉంది. తెలుగు





రాష్ట్రాలకు చెందిన రాజకీయ పార్టీలు, ధార్మిక సంఘాల ప్రతినిధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు కల్తీనూనే వ్యవహారాన్ని తీవ్రంగా ఖండించారు. ఏపీ ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. కల్తీకి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. ఇందులో భాగంగా సిట్ ఏర్పాటు చేసి నిజనిజాలు వెలికి తీసేందుకు ఐజీ స్థాయి అధికారిని చీఫ్‌గా నియమించింది.

## క్రీడారంగంలో సమూల మార్పులు తెస్తాం

- సీఎం రేవంత్ రెడ్డి
- పారా ఒలంపిక్ కాంస్య పతక విజేత దీప్తి జీవన్ జీకి కోటి అందజేత
- కోచ్ నాగపురి రమేష్ కు రూ. 10 లక్షలు

**విశ్వంభర, హైదరాబాద్ :** పారా ఒలంపిక్ కాంస్య పతక విజేత దీప్తి జీవన్ జీకి కోటి రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని , ఆమె కోచ్ నాగపురి రమేష్ కు పది లక్షల రూపాయల నగదు ప్రోత్సాహక చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను సడలించి ఈ ప్రోత్సాహకాలు అందచేస్తున్నామని తెలిపారు. రాష్ట్రానికి కీర్తి తెచ్చే క్రీడాకారులకు గతంలో ఎన్నడూ లేనటువంటి ప్రోత్సాహకాలు అందజేస్తామని చెప్పారు .రాష్ట్రం లో క్రీడారంత అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారురు . రాష్ట్రం లో క్రీడారంగంలో సమూల మార్పులు జరుగుతున్నాయని గ్రామీణ క్రీడా రంగానికి పెద్దపీట వేస్తూ, మట్టిలో మాణిక్యాల లాంటి క్రీడాకారులను గుర్తించి వారిలో నైపుణ్యాన్ని మెరుగు పరిచి వారికి సరైన ప్రోత్సాహకాలు అందజేస్తామని శివసేన రెడ్డి తెలిపారు.



# పేదలకు భరోసా

(మొదటి పేజీ తరువాయి)
దానకిశోర్, మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బాధ్యతగా కాపాడాలి**
ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటల పరిరక్షణను బాధ్యతగా చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని కాపాడుకోవాలన్నారు. ఇకపై చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగా సిటీలో ఉన్న అన్ని చెరువుల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేయాలని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న చెరువులు, కుంటలు, నాలాలు అన్నింటినీ గుర్తించి ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను గుర్తించాలని చెప్పారు. హైదరాబాద్ సిటీలో అవుటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ప్రతీ చెరువు, నాలాల ఆక్రమణల వివరాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. వీటికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే సమయంలో నిజమైన, అర్హులైన పేదలకు నష్టం జరగకుండా ప్రభుత్వం చేపట్టే చర్యలుండాలని అప్రమత్తం చేశారు.

**ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రోపై నివేదిక రూపొందించండి**
ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గానికి సంబంధించి పూర్తి స్థాయి నివేదికను రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఓల్డ్ సిటీ మెట్రో విస్తరణ పనులను వేగంగా చేపట్టాలని చెప్పారు. మెట్రో మార్గాలకు



సంబంధించిన భూసేకరణ, ఇతర అడ్డంకులుంటే అధికారులు వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించి, పరిష్కరించాలని సూచించారు. ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్, ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్టతో పాటు మెట్రో విస్తరణకు సంబంధించి పలు అంశాలను ఈ సందర్భంగా అధికారులు సీఎంకు వివరించారు. దసరాలోపు మెట్రో విస్తరణ రూట్ కు సంబంధించి పూర్తిస్థాయి డీపీఆర్ ను సిద్ధం చేసి కేంద్రానికి సమర్పించాలని సీఎం చెప్పారు.

# హెజ్‌బొల్లా కమాండర్ హతం



**హెజ్ బొల్లా:** లెబనాన్ మిలిటెంట్ సంస్థ హెజ్ బొల్లాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మంగళవారం లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో హెజ్ బొల్లా కమాండర్ ఇబ్రహీం క్వబైసీ హతమయ్యాడు. ఈ దాడిలో కమాండర్‌తోపాటు మరో ఆరుగురు ప్రాణాలు కోల్పోయినట్లు లెబనాన్ రక్షణ వర్గాలు వెల్లడించాయి. హెజ్బొల్లా క్షిపణి వ్యవస్థకు ఇబ్రహీం కమాండర్‌గా వ్యవహరిస్తున్నట్లు సమాచారం.

గత నాలుగు రోజులుగా హెజాబొల్లా స్థావరాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులను ఉద్ధృతం చేసింది. రాకెట్లు, క్షిపణులతో విరుచుకుపడుతోంది. కేవలం క్షిపణి కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని దాడి చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణశాఖ వెల్లడించింది. భవిష్యత్తులోనూ దాడులు కొనసాగుతాయని స్పష్టం చేసింది.

మంగళవారం దాడులు జరిగిన దహియే సుబుర్బ్ ప్రాంతం హెజ్బొల్లాకు కంచుకోట. అది నిర్వహించే క్షిపణి దాడులకు వ్యూహమంతా ఇక్కడే సిద్ధమవుతుంది. ఈ ప్రాంతానికి క్షిపణుల కర్మాగారంగా పేరుంది. " హెజ్బొల్లాను అంతం చేసేంత వరకు మా దాడులు ఆగవు. వారిని ఊపిరి సలపకుండా చేస్తాం. రానున్న రోజుల్లో అన్ని వైపుల నుంచి దాడులను మరింత ఉద్ధృతం చేస్తాం" అని ఇజ్రాయెల్ ఆర్మీ ఐడీఎఫ్ వెల్లడించింది.

పశ్చిమాసియాలో మరో భీకర యుద్ధం జరుగుతోంది. ఇన్నాళ్లూ హమాస్ ఇజ్రాయెల్ మధ్య జరిగిన పోరు.. ఇప్పుడు లెబనాన్‌ను పాకింది. లెబనాన్లోని హెజ్‌బల్లా లక్ష్యంగా ఇజ్రాయెల్ నిప్పుల వర్షం కురిపిస్తోంది. ఇప్పటి వరకు 400 వందల మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. వేల మంది క్షతగాత్రులయ్యారు. అయితే, ఈ రెండింటి మధ్య శత్రుత్వం ఇప్పటిది కాదని, దాదాపు 4 దశాబ్దాలకు పూర్వమే వీరి మధ్య వైరం పురుడుపోసుకుందని చరిత్ర చెబుతోంది.

గాజాలో హమాస్ ఇజ్రాయెల్ సైన్యానికి మధ్య యుద్ధం సమయంలో.. అటు లెబనాన్లోని హెజ్బల్లా కూడా ఇజ్రాయెల్ను తీవ్రంగా ప్రతిఘటించింది. సరిహద్దులోని ప్రాంతాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసింది. ఈ క్రమంలోనే మరోసారి వాటి మధ్య ఉద్రిక్తతలు తలెత్తాయి. ఇటీవల పేజర్ల పేలుళ్లు, వాకీటాకీల పేలుళ్లు, మరోవైపు హెజ్ బొల్లా అగ్రశ్రేణి కమాండర్ల మరణంతో ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరుకున్నాయి.

ఆ బీకర యుద్ధం వెనుక నలబై ఏళ్ల శత్రుత్వం

పాలస్తీనియన్ లిబరేషన్ ఆర్గనైజేషన్ (పీఎల్వో) నిర్మూలనే లక్ష్యంగా 1980లో లెబనాన్పై ఇజ్రాయెల్ దాడి చేసింది. రాజధాని బీరుట్ నుంచి పీఎల్వోను తరిమికొట్టి విజయం సాధించింది. అయితే, ఎలాగైనా కక్ష తీర్చుకోవాలని ప్రయత్నంచిన పీఎల్ఎలోని కొందరు 1982లో ఇజ్రాయెల్ ఇంటెలిజెన్స్ ప్రధాన కార్యాలయం పైన్ బెట్పై దాడి చేశారు. ఈ ఘటనలో దాదాపు 91 మంది

ఇజ్రాయెల్ అధికారులు ప్రాణాలు కోల్పోయారు. దీనికి తామే కారణమని షియా ఇస్లామిస్టులు ప్రకటించుకున్నారు. ఆ తర్వాత వారంతా కలిసి హెజ్ బొల్లాగా ఏర్పాటయ్యారు. అప్పటి నుంచి హెజ్బొల్లా, ఇజ్రాయెల్ మధ్య శత్రుత్వం కొనసాగుతూనే ఉంది. వీలు చిక్కినప్పుడల్లా ప్రత్యక్షదాడులు జరుగుతున్నప్పటికీ, గత 40 ఏళ్లుగా ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతూనే ఉంది.

ఇరాన్ అండదండలతో బలీయమైన శక్తిగా లెబనాన్..

1983లో హెజ్బల్లా ఏర్పాటైంది. తొలినాళ్లలోనే తన బలం పెంచుకునేందుకు ఇరాన్‌తో చేతులు కలిపింది. 'నా శత్రువుకి శత్రువు నాకు మిత్రుడు' అన్న చందంగా ఇరాన్‌కు మిత్రుడైంది. ఇరాన్ అండదండలతో అనతి కాలంలోనే ఇజ్రాయెల్‌కు ఓ బలీయమైన శత్రువుగా తయారైంది. గెరిల్లా, కోవర్ట్ ఆపరేషన్లు చేస్తూ కేవలం లెబనాన్లోనే కాకుండా సరిహద్దులు దాటి తన ప్రతాపాన్ని చూపించే స్థాయికి చేరింది. 1980, 1990 మధ్య కాలంలో బీరుట్లోని అమెరికా, ఫ్రాన్స్ మిలటరీ స్థావరాలపై లెక్కలేనన్ని సార్లు దాడులు చేసింది.

మద్ధతుగా నిలుస్తున్న పలు దేశాలు..

కేవలం ఇరాన్ మాత్రమే కాకుండా చాలా దేశాలు పరోక్షంగా హెజ్బల్లాకు ఇప్పటికీ మద్దతు పలుకుతున్నాయి. దక్షిణ అమెరికాలోని చాలా దేశాలు ఆర్థికంగా ఆదుకుంటున్నాయి. మాదక ద్రవ్యాల రవాణా, మనీలాండరింగ్ తదితర వ్యవహారాల్లో హెజ్ బొల్లా ప్రమేయం.. ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు వీలు కల్పించింది. ఓ ప్రాంతానికి మాత్రమే పరిమితమైన ఈ మిలిటెంట్ గ్రూప్.. 1990లో ప్రపంచ వ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. అదే ఏడాది హెజ్ బొల్లా నేత అబ్బాస్ అల్ ముసావిని ఇజ్రాయెల్ దళాలు హతమార్చాయి. దీనికి ప్రతీకారంగా అర్జెంటీనాలోని ఇజ్రాయెల్ దౌత్యకార్యాలయంతోపాటు, యూదుల కమ్యూనిటీ సెంటర్పై ఏకకాలంలో దాడులకు పాల్పడింది. ఈ ఘటనల్లో 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.

మొస్సాద్ మరణశాసనం

హెజ్బొల్లా నుంచి ఎన్నిసార్లు ప్రతిఘటనలు ఎదురవుతున్నా ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్ మాత్రం మౌనంగా తన పనిని చేసుకుంటూ వస్తోంది. ఇజ్రాయెల్పై దాడులకు పురిగొల్పిన ఇరాన్ నేతలు, హెజ్ బొల్లా అగ్రనాయకుల మరణశాసనాలను రాస్తూ వస్తోంది. కీలక నేతలను మట్టుపెడుతోంది. కానీ, హెజ్ బొల్లా మిలటరీ కమాండర్ ఇమాద్ ముగ్నియేను అంత మొందించడా మాత్రం సాధ్యపడటం లేదు. 1983 లెబనాన్లో జరిగిన బాంబు దాడులతో సహా అనేక కీలక దాడులకు ఇతడే ప్రధాన సూత్రధారి అని ఇజ్రాయెల్ చెబుతోంది. అతడిని అంతం చేసేందుకు మొస్సాద్ కొన్ని దశాబ్దాలుగా ప్రయత్నిస్తోంది. చివరిసారిగా 2008లో డమాస్కస్లో కారుబాంబులి ముగ్నియేను అంతం చేయాలన్న ఇజ్రాయెల్ బెడిసికొట్టాయి.

అగ్రనాయకుల మరణంతో ఇజ్రాయెల్, హెజ్ బొల్లా మధ్య ఉద్రిక్తతలు తీవ్ర రూపం...

ఆ తర్వాతి నుంచి ఇజ్రాయెల్పై హెజ్బల్లా దాడులు ఉదృతమయ్యాయి. వివిధ దేశాల్లోని ఇజ్రాయెల్ ఎంబసీలు, ఆ దేశ పౌరుల లక్ష్యంగా దాడులు చేస్తూనే ఉంది. 2012లో బల్గేరియాలో జరిగిన కారుబాంబు దాడిలో ఐదుగురు ఇజ్రాయెల్ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా హెజ్ బొల్లా అగ్రనాయకులు ఫాద్ షుకర్, ఇబ్రహీం అఖిల్ను ఇజ్రాయెల్ అంతం చేసింది. 1980లో లెబనాన్లోని ఇజ్రాయెల్ దళాలపై చేసిన దాడిలో వీరి హస్తం ఉంది.

ఈ ఘటన తర్వాత ఇజ్రాయెల్, హెజ్ బొల్లా మధ్య ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చాయి. ఓ పక్క ఇజ్రాయెల్ యుద్ధం చేస్తున్న హమాస్కు మద్దతు పలుకుతూనే, లెబనాన్ సరిహద్దులోని ఇజ్రాయెల్ ప్రాంతాలపై హెజ్బల్లా విరుచుకుపడింది. ఈ క్రమంలోనే వారం రోజుల కిందట.. లెబనాన్లో పేజర్ దాడులు, వాకీటాకీ పేలుళ్లు జరిగాయి. వీటికి కారణం ఇజ్రాయెల్ అని ఆరోపించిన హెజ్‌బల్లా కవ్వింపు చర్యలకు పాల్పడింది. ప్రతిగా ఇజ్రాయెల్ సేనలు దక్షిణ లెబనాన్పై విరుచుకుపడ్డాయి. సైదా, మరజుయాన్, టైర్, జహరానితో బెకా లోయలోని జిల్లాలపై యుద్ధ విమానాలు, డ్రోన్లతో బాంబుల వర్షం కురిపించాయి. అయితే, ఈ యుద్ధం తీవ్ర రూపం దాల్చి ఎటువైపు వెళ్తుందోనని ఐక్యరాజ్య సమితి ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# భారీగా పెరుగుతున్న ఉల్లి ధరలు

**విశ్వంభర, బిజినెస్ :** దేశంలో ఉల్లి ధరలను నియంత్రించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇది వరకే.. సేకరించి ముందస్తుగా నిల్వ చేసిన స్టాక్‌ను (బఫర్ స్టాక్) కేంద్రం ఇప్పుడు హోల్ సేల్ మార్కెట్లోకి విడుదల చేయాలని నిర్ణయించింది. ఉల్లి ఎగుమతులపై కేంద్రం ఇటీవల ఆంక్షలు తొలగించిన సంగతి తెలిసిందే. దీంతో దేశీయంగా ఒక్కసారిగా రిటైల్ మార్కెట్లో ఉల్లి ధరలు పెరుగుతున్నాయి. దీంతో కేంద్రం దిగొచ్చింది. ఢిల్లీ సహా మరికొన్ని ప్రధాన నగరాల హోల్ సేల్ మార్కెట్లోకి బఫర్ స్టాక్ విడుదల చేయాలని నిర్ణయించినట్లు వినియోగదారు వ్యవహారాల మంత్రిత్వ శాఖ సెక్రటరీ నిధి ఖరే సోమవారం రోజు తెలిపారు. భారత్ వ్యాప్తంగా రాయితీ ఉల్లిని రిటైల్‌లో విక్రయించే యోచన చేస్తున్నట్లు పేర్కొన్నారు. 'కొద్దిరోజుల కిందట ఎగుమతుల సుంకం ఎత్తివేసిన నేపథ్యంలో.. ఉల్లి ధరలు పెరుగుతాయని అంచనా వేస్తున్నాం. దీంతో.. 4.7 లక్షల టన్నుల వరకు బఫర్ స్టాక్ విడుదల చేయాలని నిర్ణయించాం. దీనితో పాటు ఖరీఫ్‌లో పెరిగిన ఉల్లి విస్తీర్ణంతో.. ధరలకు కళ్లెం పడుతుందని ఆశిస్తున్నాం.' అని ఖరే తెలిపారు. ఉల్లి ఎగుమతులపై ఆంక్షల్ని తొలగిస్తూ.. కేంద్రం 10 రోజుల కిందట నిర్ణయం తీసుకుంది. టన్నుకు 550 డాలర్లుగా ఉన్న.. కనీస ఎగుమతి ధర కూడా తొలగించింది. దేశీయంగా ఉల్లి రైతులకు .. మంచి ధర దక్కాలన్న ఉద్దేశంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఇదే సమయంలో క్రూడ్ పామాయిల్, శుద్ధి చేసిన సన్ ఫ్లవర్ ఆయిల్ దిగుమతులపై సుంకం పెంచింది.

# స్వయంపాకం అంటే ఏమిటి? అది ఎవరికి ఇవ్వాలి?



స్వంతంగా వండుకొని, తినడానికి కావలసిన సామగ్రిని ఇవ్వడమే స్వయంపాకం. అందులో బియ్యం, కూరగాయలు, పప్పులు, ఉప్పులు, చింతపండు, బెల్లం, నెయ్యి, నూనె మొదలైనవి ఇవ్వాలి. విశిష్ట మాసాలలో, పర్వదినాలలో, అమావాస్య నాడు, సంక్రమణ సమయంలో, ఏకాదశి తెల్లవారి ద్వాదశి నాడు, తల్లిదండ్రుల తిథినాడు, గ్రహణం రోజు ఈ వస్తువులను కనీసం ఒక్కపూట వంటకు సరిపడేలా సమకూర్చి ఒక అరటి ఆకు లేదా విస్తరిలో పెట్టి పురోహితునికి దానం చేయాలి. తిథి రోజు ఏ కారణం చేతనైనా తద్దినం పెట్టలేని వారు బ్రాహ్మణునికి ఈ స్వయంపాకం దానం, దక్షిణ తాంబూలాదులతో సమర్పించాలి. తోటకూర, గుమ్మడిపండు యథాశక్తి ఇవ్వవచ్చు. మన ఇంట్లో భోజనం చేయని సంప్రదాయ కుటుంబాలకు చెందిన వారికి ఈ విధమైన స్వయంపాక దానం ఇస్తారు. నిత్యాగ్ని హోత్రులైన కొందరు స్వయంగా వండుకొని, భగవంతునికి నైవేద్యం సమర్పించి, తదనంతరం భోజనం చేస్తారు.



- మాధవ శేషు స్వామి









వరద బాధితులకు సహాయార్థం విజయవాడలో శ్రీ గొల్ల ఆంజనేయస్వామి సేవా ట్రస్ట్ (సంగటిగుంట, గుంటూరు) అధ్యక్షుడు, సోలిస్ ఐ హాస్పిటల్స్ చైర్మన్ నందనంపాటి రామాంజనేయులు (ఎన్ రాము), ఆర్ఎస్ సిండికేట్(అజిత్‌సింగ్ నగర్, విజయవాడ) ప్రొప్రయిటర్ పోనూరి రోహిత్‌ల సహకారంతో పుల్లారావు, డాల్ మిల్లు బుజ్జి, రఘులు మహిళలకు కొత్త చీరలు, మగవారికి నూతన లుంగీ టవలు పంపిణీ చేశారు. ఆపదలో ఉన్న తమకు పెద్దమనసుతో సాయం చేసిన దాతలకు వరద బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

- విశ్వంభర, విజయవాడ










# సాహిత్యోద్యమాల పుట్టినిల్లు నల్లగొండ జిల్లా

## విరివిగా వచ్చిన విప్లవ కవిత్వం



విప్లవం అనే మాట ఇంగ్లీషులో 'revolution' అనే మాటకు సమంగా తెలుగులో వాడుతున్నాం. ఆధునిక యుగంలో అనేక దేశాల్లో విప్లవాలు సంభవించాయి. విప్లవమంటే ఏంటో ముందుగా తెలుసు కోవాలి. ఆధునిక ప్రపంచ చరిత్రలో విప్లవం అనగానే ఇంగ్లాండులో జరిగిన పారిశ్రామిక విప్లవం, ఫ్రాన్స్ లో జరిగిన ఫ్రెంచి విప్లవం స్ఫురిస్తాయి. ఈ రెండు విప్లవాలే ఆధునిక కాలంలో ప్రపంచంలోని దేశాలన్నింటి చరిత్రను బాగా ప్రభావితం చేశాయి. ఈ విప్లవాల వల్ల ఆయా సమాజాల అంతరంగిక సామాజిక, భౌతిక జీవితంలో గుణాత్మకమైన పరిణామాలు సంభవించి అప్పటి వరకు అధికారంలో ఉన్న భూస్వామ్య వర్గాలు తొలగిపోయి, కొత్తగా పెట్టుబడిదారీ వర్గాలు అధికారంలోకి వచ్చాయి. సామాజిక, భౌతిక జీవితంలో గుణాత్మకమైన పరిణామాలు సంభవించడం అంటే ఉత్పత్తి శక్తులు, సాధనాలు గతంలోకంటే గణనీయంగా పెరిగి, తదనుగుణంగా కొత్త ఉత్పత్తి సంబంధాలు చోటుచేసుకోవడం, చరిత్రలో అనేక దేశాల్లో విప్లవాలు సంభవించాయి. ప్రజలు విముక్తి సాధించారు. చైనా విప్లవం, రష్యాలో సోషలిస్టు విప్లవం ఆయా సమాజాల్లో మౌలిక మార్పును తెచ్చాయి.

ఒక ఆర్థిక పునాది మీద ఏర్పడ్డ రాజకీయ వ్యవస్థను బలప్రయోగంతో సమూలంగా పెకిలించడమే విప్లవం. విప్లవ వాదం అంటే ప్రస్తుతం ఉన్న వ్యవస్థను బలప్రయోగం ద్వారా మార్చాలని రాజకీయ సిద్ధాంతానికి అనుకూలమైన సాహిత్య సిద్ధాంతం ఆధారంగానే విప్లవ కవిత్వం రూపుదిద్దుకుంది. సర్వ విషయాలను స్పృశించే తత్వశాస్త్రం మార్క్సిజం. ప్రకృతి, సమాజం, చైతన్యం- వీటి పరిణామక్రమాన్ని ఈ తత్త్వ శాస్త్రమే పరిశీలిస్తుంది. మార్క్సిజం వెలుగులోనే విప్లవ కవిత్వం వచ్చింది. 1967లో నక్సల్బరీ, శ్రీకాకుళం ప్రాంతాల్లో సాయుధ పోరాటాలు జరిగినాయి. ఈ ఉద్యమాల ప్రేరణతోనే సుబ్బారావు పాణిగ్రాహి ఆ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొంటూ విప్లవ గీతాలు రాశాడు. 'ప్రజలను సాయుధం చేస్తున్న రివల్యూషనరియే నేడు కవి ' శివ సాగర్ ఇచ్చిన ఈ విప్లవ వాక్యాలు శ్రీకాకుళ పోరాట ప్రభావాన్ని చూపుతుంది. ఈ పోరాటాల ప్రభావంతోనే 1970 ఫిబ్రవరిలో విశాఖలో జరిగిన శ్రీశ్రీ షష్టిపూర్తి సమావేశంలో 'రచయితలకు సవాల్'అనే కరపత్రం అక్కడి రచయితలను ఆలోచింపజేసింది. ఇదే సంవత్సరం అక్టోబర్ లో ఖమ్మంలో విప్లవ రచయితల సంఘం ఏర్పడి, విప్లవ కవిత్వానికి బీజాలు పడ్డాయి. ఆ పోరాటాల ప్రభావం నల్లగొండ జిల్లా సాహిత్య రంగం పై పడింది.

నల్లగొండ జిల్లా అనేక సాహిత్యోద్యమాలకు పుట్టినిల్లు, అస్తిత్వ ఉద్యమ కవిత్వం, దళిత బహుజన కవిత్వం, మైనార్టీ, బీసీవాద కవిత్వాలు ఇక్కడే పుట్టాయి. ఈ క్రమంలోనే విప్లవ కవిత్వం కూడా ఈ నేలపై పుట్టింది. విప్లవ కవిత్వం యొక్క ప్రధాన లక్ష్యం విప్లవ చైతన్య ప్రబోధం. విప్లవ చైతన్యం మనిషిని పోరాటన్ముఖుడిని చేస్తుంది. అందుకు వర్తమాన సామాజిక విశ్లేషణ అవసరమవుతుంది. ఆ వర్తమాన సమాజాన్ని అర్థం చేసుకుంటే అన్యాయాలు, దోపిడీలు అవగాహన కలిగి విప్లవ కవిత్వం వస్తుంది.

ఆనాటి తెలంగాణ ప్రాంతంలో నైజాం రాజు దోపిడీ, దౌర్జన్యాలతో పరిపాలించడం తో సమస్త ప్రజలు సాయుధ తిరుగుబాటు చేశారు. ముఖ్యంగా ఆనాటి నల్లగొండ పోరాట కేంద్రమైంది. నల్లగొండ జిల్లాకు చెందిన బండి యాదగిరి తన పాట ద్వారా ప్రజా చైతన్యాన్ని రగిలించారు. రాజ్యం పునాదులు కదిలించే పాట సృష్టించాడు. బండెనుక బండి కట్టి/ పదహారు బండ్లు కట్టి/ ఏ బండ్లో పోతవ్ కొడకో నైజాము సర్కరోడా/ చుట్టుముట్టు సూర్యాపేట/ నట్టనడుమ నల్లగొండ/ నువ్వు ఉండేదైద్రబాదు / దానిపక్కన గోలుకొండ/ నీఘోరి కడతం కొడుకొ నైజాము సర్కరోడా అంటూ ఆనాటి సమాజాన్ని విప్లవోన్ముఖులను చేశాడు. యాదగిరి సూర్యాపేట దగ్గరలోని శిల్ప కుంట్ల అనే గ్రామంలో( మా ఊరు ఎర్రపాడు సమీపంలో) ఉండటంతో ఆనాటి మా ఊరి భూస్వామి జెన్నారెడ్డి ప్రతాప్ రెడ్డి పై ఈ పాటను రాశాడు. మొత్తానికి నల్లగొండ విప్లవ గీతాలు, విప్లవ భావం కూడా బండి యాదగిరి తోనే ప్రారంభమైంది. అలాగే హైదరాబాద్ రాజ్య విముక్తి పోరాటంలో భాగంగా నైజామును ఎదిరించి ఆనాటి ఉమ్మడి నల్లగొండ జిల్లా కవి సుద్దాల హనుమంతు స్వయంగా రాసి , పాడి ప్రజల్లోకి తన సాహిత్యాన్ని సులభంగానే తీసుకెళ్ళే వాడు. జనవరి ఇరువది యారు/ ప్రజాతంత్ర నినాదాలు/ కోటీశ్వరుల నాటక మంటావా ఓ పాలబుగ్గల జీతగాడా/ అంతా ఒట్టి బూటకం మంటావా అంటూ ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తాడు. సాంస్కృతిక రంగంలో ప్రజల్ని విప్లవోన్ముఖుల్ని చేశాడు.

కష్టజీవుల కడుపునిండా
కనికరించే ఎర్ర జెండా
ఎర్రకోటపై ఎగురాలంటావా
ఓ పాలబుగ్గల జీతగాడా

దోపిడీ దొరల రాజ్యం పోవాలంటావా. అంటూ ప్రజలను సాయుధ పోరాటం వైపు నడిపించాడు. దోపిడీ పీడనల అంతం కొరకు గొంతెత్తి పాడాడు. ఆ తర్వాత ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఎంతోమంది కవులు విప్లవ చైతన్యంతో రాశారు. చెరబండరాజు, నిఖిలేశ్వర్ లు మొదట్లో దిగంబర కవులు అయినప్పటికీ ఆ తర్వాత విప్లవ కవిత్వాన్ని రాశారు. దిగంబర కవుల్లో వీరిరువురు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన విప్లవ కవులు. చెరబండరాజు కవిత్వం, గేయాలు తెలుగు సాహిత్యంలో ఎందరినో చైతన్యవంతుల్ని చేశాయి.

కొండలు పగలేసినం
బండలను పిండినం
మా నెత్తురు కంకరగా
ప్రాజెక్టులు కట్టినం
శ్రమ ఎవడిదిరో
సిరి ఎవడిదిరో
బంజర్లను నరికినం
పొలాలను దున్నినం
మా చెమటలు ఏరులు గా
పంటలు పండించినం
గింజెవడిదిరో
గంజె వడిది రో (1983)

అంటూ సాగే పై కవిత స్పష్టమైన వర్గ చైతన్యాన్ని ప్రబోధిస్తుంది. వర్గపోరాట లక్ష్యసాధన కొరకు పోరాటం లో పాల్గొనాలంటే వర్గ చైతన్యం ఉండాలి. ఈ కవితలో సంపదను ఉత్పత్తి చేయడంలో పీడిత, పీడక వర్గాల స్థానాన్ని సూటిగా చూపుతుంది. చెరబండరాజు తన జీవితం మొత్తం పీడిత వర్గాలను చైతన్యం చేసే కవిత్వమే రాశాడు.అలాగే మరొక విప్లవ కవి నిఖిలేశ్వర్ ' నా దేశంలో నేను ఏకాకిని' అనే కవితలో ఎప్పటికప్పుడు ఎదురునిల్చి / కత్తి దూసి ప్రశ్నిస్తున్నాడు హామ్లెట్/నేను నా దేశానికి పరాయి వాడిని/ జ్వలిస్తున్న ఏకాకిని స్నేహం ఇవ్వని దేశంలో/ స్నేహం లేని ప్రతివాడు ఒక్కొక్క ద్వీపం" అంటాడు నిఖిలేశ్వర్. ఈ మధ్యకాలంలో సాగర్ల సత్తయ్య రచించిన 'కుందెన 'సాహిత్య వ్యాసాల సంపుటి వచ్చింది. అందులో మొదటి వ్యాసం' సామాజిక చైతన్య శీలి- రావిరాల బుచ్చయ్య అనే వ్యాసం ఉంది. ఈ తరానికి ఎవ్వరికి తెలియని, చరిత్ర అట్టడుగు పొరల్లో ఉండిపోయిన బుచ్చయ్యలోని ఆనాటి కార్యాచరణను, కవిత్వాన్ని పరిశోధించి, దాన్ని వెలికి తీసి వర్తమాన సమాజానికి అందించారు. నల్లగొండ జిల్లాలో ఇప్పుడు విరసం సభ్యులైన వారికి కూడా తెలియని వ్యక్తిని పరిచయం చేశారు. ఆది నుండి అభ్యుదయ భావాలకు పురిటిగడ్డ అయిన వట్టిమర్తి గ్రామానికి చెందిన వ్యక్తి రావిరాల. ఈ గ్రామానికి ఆ రోజుల్లో అభ్యుదయకవి కాంచనపల్లి చిన వెంకటరామారావు వచ్చి ఉపన్యాసాలు వినిపించడంతో చైతన్యం పొందిన బుచ్చయ్య 1970లో ఖమ్మంలో జరిగిన విరసం ప్రథమ మహాసభలో పాల్గొని ఆనాడే విరసం సభ్యుడయ్యాడు. 1974లో' విముక్తి పథంలో' కవితా సంపుటిని వెలువరించారు. అద్భుతమైన అభివ్యక్తితో ఈ సంపుటిలో కవితలు ఆలోచింపజేశాయి. 'బిగించిన పిడికిట్లో ' అనే కవితలో ఆకలితో అల్లాడే నన్ను/ సాయంత్రం నీరెండలు / పబ్లిక్ పార్క్ ల పచ్చ దనాలు/ అమ్మాయిల అందచందాలు/ మల్లె పూల సౌరభాలు చూసి/ ఆనందించ మంటారేం? " అంటూ ప్రజల బాధలు కవితా వస్తువులు కావాలని ఆకాంక్షించాడు., అరుణోదయం' అనే కవితలో

ఈ చీకటి వ్యవస్థ కూకటివేళ్లతో/ కుప్పలుగా కూలిపోతుంది/ తెప్పలుగా పడిపోతుంది/ అరుణోదయం ఆ స్థానాన్ని ఆక్రమిస్తుంది అంటాడు. రావిరాల కవిత్వమే గాక వివిధ సాహిత్య ప్రక్రియల్లో రచనలు చేసి 1983 నాటి కి నల్లగొండ జిల్లా విరసం అధ్యక్షుడయ్యాడు. 1970- 1980 దశకాల్లో విప్లవ సాహిత్యాన్ని అందించారు. ఈయన గురించి ఈతరం ముఖ్యంగా ప్రగతి కాముకులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మూడు దశాబ్దాల నుండి పౌరహక్కుల ఉద్యమంలో, విప్లవోద్యమంలో పాల్గొన్న డాక్టర్ చెరుకు సుధాకర్, నకిరేకల్ ప్రాంతానికి చెందిన ఈ కవి బహుజన దళిత కవిత్వం రాశాడు. విప్లవ కవిత్వం కూడా రాశాడు. 'చిక్కనవుతున్న పాట' దళిత కవిత్వ కవితా సంపుటిలో రెండు కవితలు ఉన్నాయి. అనగా... అనగా... మెరిట్ ఇది దీర్ఘ కవిత దళిత బహుజన తాత్విక దృక్పథం తో పాటు విప్లవ కవిత్వం కూడా ఇందులో మిళితమై ఉంది.' మా చెమట బిందువుల పరిపక్వత మీ ప్రతిభ గుబాళింపు అయింది. మా చేతుల్లో కాయలు మొలిపించుకొని / మీ పాదాలకు సుతి మెత్తదనం పొదిగితే/ గుట్టుచప్పుడు కాకుండా మమ్మల్ని ముట్టడించాలనుకుంటున్నారు. కనీస వేతనం కావాలంటే లాకౌట్లు, రిట్రెంచుమెంట్లు, లాఠీ చార్జీలు. నేల నేలంతా తానై కలెసి తిరిగిన వాడు. నాగలి మొన కింద ఒళ్ళంతా చీల్చుకు ఉన్నవాడు. చెమటై, విత్తన మై మొలకెత్తిన వాడు. రైతన్న తన శ్రమకు ఫలం కావాలంటే/ భూమిని చాపకింద మలుచుకున్న/ హిరణ్యాక్ష భూస్వామ్యం పై పిడికిల్లెత్తితే / ప్రతిభకు ప్రతిఫలం కావాలంటే/ కల్లోలిత చట్టాలు,ఎన్ కౌంటర్లు/ ఇదీ నా మెజారిటీ దేశ ప్రజల మెరిట్ కథ' ఇలా సాగుతుంది కవిత. అలాగే మూడు దశాబ్దాల క్రితం రాజ్యం చే కన్నెర్ర చేయబడ్డ, రక్తం చిందించిన ఆనాటి ఉదయం దినపత్రిక విలేఖరి గులాం రసూల్ కోసం 'దృశ్య కావ్యం' అనే దీర్ఘ కవిత పుస్తకాన్ని జనవరి 1992 లో అచ్చు వేయించాడు. అక్షరాలను ప్రేమించడం తప్పైపోయింది! అని తన మాటలతో ముందుమాటగా ప్రారంభించాడు. ఇందులోని దీర్ఘకవితను ఇలా ప్రారంభించాడు. 'నాకెందుకో వెలుతురు చూసే కళ్ళంటే ఇష్టం' అని ప్రారంభించాడు. నిజంగానే కళ్ళు వెలుతురును చూడాలి. వెలుతురులోనే సత్యం కనిపిస్తుంది. వాస్తవాలు చూడలేని కళ్ళు వృథానే కదా!

అలాగే మరో చోట 'భూగోళం ఎంత రక్తపు మడుగయింది' అంటాడు. మనిషి స్వార్థం తో ఎదుటి మనిషిని ప్రశ్నించే తత్వాన్ని జీర్ణించుకోలేక చరిత్ర పొడవునా ప్రశ్నలను
ఈ దోపిడీ వ్యవస్థ గొంతు నులిమింది.
దృశ్యానికి చూపులేదు/ దృశ్యం మోస్తున్న ఆకాంక్షలకు చూపు లేదు/కళ్ళు తెగ నరకబడ్డ చోట దృశ్యం స్వప్నమై మొలకెత్తుతుంది. ఆనాడు ఉవ్వెత్తున ఎగిసే విప్లవోద్యమానికి ఈ దీర్ఘకవితతో విప్లవ కవిత్వాన్ని చెరుకు సుధాకర్ అందించాడు.

అలాగే మిర్యాలగూడ కు చెందిన సహచరి అనే కవి రెండు దశాబ్దాల నుండి కవిత్వం రాస్తున్నాడు. ప్రపంచ బ్యాంకు పాలనపై, దోపిడీపై ఈ విధంగా అంటాడు. ప్రపంచ బ్యాంకు పాప పాలనకు ప్రపంచీకరణ విషగుళికలకు సామ్రాజ్యవాద ' స్వదేశీయతకు కాషాయీకరణ కుతంత్రాలకు జనం 'అలిపిరి' అలలై ఎగిసింది. ప్రపంచబ్యాంకు పాలకులకు జనం గుండెలన్నీ నల్లజెండాలై ఎగురుతున్నయ్ అంటూ ప్రజా నిరసనను, ప్రతిఘటనను పై పంక్తులు తెలియజేస్తున్నాయి. భువనగిరి ప్రాంతానికి చెందిన ' జనస్వప్న' తన పదునైన కవితల ద్వారా ప్రజాస్వామ్య విలువలు ఎలా పతనమవుతున్నాయో చెప్పారు.
దేశభక్తి జాతీయత మతతత్వ రూపమెత్తి లౌకిక ప్రజాస్వామ్య విలువలు మృగ్యమాయె సన్నాసులు, మిన్నాగులు రాజ్యమేలుతున్నారు. అంటూ రాజ్యాన్ని ఎవరు పాలిస్తున్నారో లౌకిక ప్రజాస్వామ్య విలువలు ఎలా పతనమవుతున్నాయో తన కవిత్వంలో చూపించారు. నల్లగొండకు చెందిన మరొక కవి

బోధనం నర్సిరెడ్డి' అరణ్యమే శరణ్యం' అనే కవితలో గొప్ప వస్తువును స్వీకరించి అద్భుత శిల్పాన్ని సాధించారు. మా నెత్తురు/ చెమటై కారి కారి/ భూస్వాముల గుండెల్లో/ బొట్లు బొట్లుగా ఇగిరి పోగా/ నా కండలు/ వేసవి వర్షాల్లో వేగి వేగి /విల్లై వంగిన / నా ఒళ్ళు చెప్పే పాఠం/ ఇక విల్లంబు లే మరి శరణ్యం/ స్ఫురణ కొస్తుంది నా కరణ్యం. ఆలేరు ప్రాంతానికి చెందిన మరొక కవి హరగోపాల్ 'రెండు దోసిళ్ళ కాలం' అనే కవితా సంపుటిలోని 'ఎందుకు' అనే కవితలో ఎంత ప్రేమించకపోతే ఈ లోకాన్ని/ అశోక రహితం చేయడానికి ఈ మనుషు లిట్ల/

పోరాట మార్గాల్లో అలిసిపోకుండా నడుస్తరు/ ప్రాణాలను పువ్వుల్లా ధార పోస్తరని అంటాడు ఈ కవి. అలాగే 'కొండ పొదుగు పాలు' అనే మరో కవితా సంపుటిలోని 'గదిలో సముద్రం' అనే కవితా ఖండికలో చేపలను పట్టడానికి/ చెరువు తోడిపోయ్యాలె / సముద్రానన్నే గదిలో కట్టేస్తే/ ఏం పట్టుకుందామని? అంటూ ఈ కవి ప్రశ్నిస్తున్నాడు. ఈనాటి వర్తమాన పరిస్థితులకు కూడా సరిగ్గా సరిపోయింది. నల్లగొండ జిల్లాకు చెందిన మరొక విప్లవ కవి' కెనరీ' విప్లవ పంథాలో కవిత్వాన్ని రాస్తున్నాడు. దండకారణ్యం :ఆకుపచ్చ కల' అనే దీర్ఘ కవితా సంపుటిని 2015 సంవత్సరములో వెలువరించాడు. కాలం కనురెప్పలపై/ నెత్తురు చిందుతున్న/ ఆకుపచ్చని స్వప్నం/ ఖంగు మంటున్న గొంతులోంచి/ పదునైన పాటను వెలికి తీసి ఉద్వేగంతో పాడుతోంది. ఈ కవితా ఖండిక దండకారణ్య కాలసూచిక. దండకారణ్యం మీద వచ్చిన తొలి కవిత బహుశా ఇదేనెమో. అలాగే నల్లగొండ సమీపంలోని కట్టంగూర్ మండలానికి చెందిన గొప్ప కళాకారుడు పైయిలం సంతోష్ అనేక పాటలు ప్రజాబాణి లో రచించిన గొప్ప గాయకుడు. తన స్వరం తో ఆకట్టుకుని, శ్రోతలు ఆర్ద్రత చెందేటట్లు గానం చేస్తాడు. 'కళా సైనికులు 'అనే గేయంలో కుళ్లిపోయిన వ్యవస్థను- కూకటివేళ్లతో కూల్చాలని/ కలం బట్టి కవితలల్లి- కదనరంగంలో దూకినట్టి / కష్టజీవుల పక్షం నిలిచిన కవి యోధుడవయ్యా

విప్లవ కవి చెరబండరాజు ఇవే మా వందనాలు. అంటూ సుబ్బారావు పాణిగ్రాహి ని కూడా స్మరించుకుంటూ ఆయన కలల కోసం, పీడిత ప్రజల కోసంతన ప్రాణాలను అర్పించినందుకు విప్లవ జేజేలు చెప్తూ పాటను రచించి గానం చేస్తాడు. మేఘరాజ్ అనే మరో కవి' చామంతి మందారాల అమరులు' అనే కవితలో ఆదివాసీల బంధం / అమరుల త్యాగాల కు అండదండల ని/ సల్వాజుడుం ఫాసిస్ట్ చర్యల అంతం వరకు/ సింగారం మారణకాండ మరువం గాక మరువం అంటూ విప్లవ గొంతుకై నినాదిస్తాడు. బాల నర్సయ్య అనే మరో కవి అనేక ప్రజా ఉద్యమాలపై కవిత్వం రాస్తున్నాడు. రెండు దశాబ్దాల క్రితం ఆజం అలీ పౌర హక్కులు, ప్రజా ఉద్యమాలతో మమేకమై విప్లవ కవిత్వంరాశాడు. ఇంకా అనేక మంది అజ్ఞాత కవులు రాస్తూనే ఉన్నారు. చరిత్రలో కనుమరుగైన విప్లవ కవుల కవిత్వాన్ని పరిశోధించి, వెలికి తీసి భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉంది.



-పెరుమాళ్ళ ఆనంద్
కవి, రచయిత
9985389506

# తెలంగాణ సాహితీ వైభవం

తెలుగు భాషా సాహిత్యాలను సుసంపన్నం చేసి, ఆ వినీలాకాశంలో చెరగని ధ్రువతారలై వెలుగులీనిన సాహితీవతంసులెందరో మన తెలంగాణకు సంబంధించిన వారు కావడం మనమంతా గర్వంగా చెప్పుకోదగిన అంశం. వీళ్ళ గురించి, వీళ్ళ సాహిత్యం గురించీ శ్రద్ధ వహించి, ముందుతరాలకు అందిచడం మన విధి.

అనేక ప్రక్రియలకు ఆద్యుడై, స్వతంత్ర పురాణ నిర్మాత యై, ఆదికవి అనే మాటకు ప్రత్యక్ష నిదర్శనమైన కవి మన తెలంగాణలోనే జన్మించినాడు. మొట్టమొదటి సంస్కృతాంధ్ర కవితా పితామహ అన్న బిరుదు వహించిన అమాత్యశేఖరుడు ఈ గడ్డ మీదనే ప్రభవించినాడు. మొదటి వచనాలను తెలుగులో వెలువరించిన కవీంద్రుడు ఇక్కడనే పుట్టినాడు. పురాణాలను ఆంధ్రీకరించడం ప్రారంభమైందీ ఇక్కడనే. తొట్ట తొలి రామాయణం ఊపిరిపోసుకున్నది తెలంగాణలోనే. మొదటి సంకలన గ్రంథం తెలంగాణలోనే వన్నెలద్దుకున్నది. నాటక సాహిత్యానికి ప్రేరణనిచ్చిన గ్రంథ రచన ఈ నేలలోనే ఆవిర్భవించింది. ప్రబంధ సాహిత్యం ప్రభవించిందీ ఈ సీమలోనే. తొలి సం యుక్త రచనకు భూమికగా నిలిచినదీ ఈ తెలంగాణే. కావ్యాన్ని విజ్ఞాన సర్వస్వంగా మలిచిన తొలి ప్రయత్నం చేసిన సహృదయ కవీంద్రులూ ఇక్కడివారే. తొలి అచ్చ తెలుగు కావ్యానికి ఆయువుపట్టు ఈ భూమి. మొదటి చారిత్రక రచనను జగతికందించిన తెలుగు రచయిత మనవాడే. భర్తృహరి సుభాషితాలను మొదటిసారి తెలుగులోకి అనువాదం చేసిన కవీంద్రుడూ తెలంగాణలో జన్మించిన వాడే. రేడియోలో తొలి ప్రసంగం చేసిన గౌరవం తెలంగాణ వక్తదే. తెలుగు సినిమాకు మొదటి పాట రాసిన ప్రతిభ మనవాళ్ళదే. ఉర్దూ గజల్‌ను, రుబాయీలనూ తెలుగు వాళ్ళకు పరిచ యం చేసిన కవి వతంసులూ ఇక్కడివారే. అంతెందుకు? సంస్కృతానికి అమ్మ, తెలుగుకు అమ్మమ్మా అయిన ప్రాకృత భాషలో తొలి కవితా సంకలనం విడుదలచేసిన శాలివాహన హాల చక్రవర్తి కూడా ఇక్కడి వాడే! పై అంశాలన్నీ పరిశీలించినప్పుడు ఆశ్చర్యం, ఆనందం, గర్వం కలుగుతాయి. తొలి శిలాశాసనం మొదలు ఇప్పటివరకు అత్యధిక సాహిత్య ప్రక్రియలకు తెలుగులో ఆద్యులైన మహనీయ కవులెందరో మనకు సాక్షాత్కరించి మనసులను పులకరింపజేస్తారు. వేల సంవత్సరాల సాహిత్య చరిత్రను ఒక్కసారి మననం చేసుకున్నప్పుడు ఈ విషయం తేటతెల్లమై ప్రతి తెలంగాణ బిడ్డ గుండె పొంగిపోతుంది.

తరతరాలుగా సాగిన వలస పాలన పుణ్యమాని తెలంగాణ భాష, సంస్కృతి, సాహిత్యం, ప్రతిభ, చరిత్ర... సమస్తమూ నిర్లక్ష్యానికి, ఉపేక్షకూ గురై, ఉనికినే విస్మరించే ప్రమాదంలో పడ్డాయి. తెలంగాణ ఆవిర్భావంతో అన్నిరంగాల్లో దిద్దుబాటు చర్యలు మొదలైనై. ఆకాశమంత ఆవేశం-సముద్రమంత ప్రతిభావ్యుత్పత్తులతో తెలుగులో అనేక ప్రక్రియలను ప్రారంభించి నిజమైన ఆది కవిగా శాశ్వత కీర్తినార్జించిన పాల్కురికి సోమనాథ కవీంద్రుడు మొదలు నిన్నమొన్నటి కాళోజీ, దాశరథి, సినారె... నేటి ఆచార్య ఎన్.గోపి, నందిని సిధారెడ్డి, వనపట్ల సుబ్బయ్య దాకా ఈ స్వభావం మనకు కనిపిస్తుంది. సంస్కృతం దేవ భాష అని, సంస్కృత సమాస భూయిష్టమైనదే శిష్టభాష అని, అనువాద రచనే అసలు రచనని, వైదిక సంప్రదాయమే విశిష్టమైనదని, గిరిగీసుకొని, రాజాస్థానాల పంజరాల్లో బంగారు చిలుకగా బంధించిన మెరుగు తెలుగును-జాను తెనుగ ని నిరూపించి, స్వతంత్ర పురాణాన్ని (బసవ పురాణం)-ప్రజలు పాడుకోగలిగే ద్విపదలో నిర్మించి, పండిత పామరుల నీరాజనాలందుకున్న అసలైన మహాకవి, ఆదికవి పాల్కురికి సోమనాథు డు. అంతమాత్రం చేత తన ప్రతిభ సామాన్యమైందిగా భావించనవసరం లేదని నిరూపిస్తూ-సంస్కృతం, కన్నడం, మరాఠీ, తమి ళ, హిందీ భాషల్లో పద్యరచన చేసిన అసమాన ప్రతిభా సంపన్ను డు సోమనాథుడు. సంస్కృతం నుంచి అనువాదం చేయడం కాదు. తన రచనలను సంస్కృత భాషలోకి అనువదించేటట్లు చేసిన (ఉదాహరణ కావ్యం) ఘనుడాయన. సంస్కృతాంధ్ర కవితా పితామహుడుగా బిరుదు వహించిన శివదేవయ్య విశిష్ట రచనలు పురుషార్థసారము, శివదేవధీమణి శతకము. స్తుతి వచనాలు అనే గద్య ప్రక్రియకు తెలుగులో శ్రీకారం చుట్టిన సత్కవీంద్రుడు కృష్ణమాచార్యులనే భక్త శిఖామణి. ఈయన మహబూబ్‌నగర్ జిల్లాలో జన్మించి, సింహగిరికి చేరి, అక్కడ స్వామివారి అనుగ్రహంతో నాలుగు లక్షల వచనాలు రాసినాడనేది ఐతిహ్యం- (ప్రస్తుతం 62 మాత్రమే లభ్యం) తర్వాత ఈ కవిని ప్రతాపరుద్ర చక్రవర్తి అభిమానించి ఆదరించి అగ్రహారాన్ని (కనకగిరి) ప్రదానం చేసినాడు. కృష్ణమాచార్యుల సింహగిరి వచనాలు తెలుగులో తొలి వచనాలు. అల్లసాని పెద్దన తొలి ప్రబంధకర్త అని, ఆంధ్ర కవితా పితామహుడని బిరుదుగాంచినాడన్న ప్రచారంలోనే తెలుగు వాళ్ళంతా మునిగిపోయి ఉన్నారు. కానీ, అంతకుముందే అంటే 15వ శతా బ్ది ప్రారంభంలోనే ఎనుముల పల్లి పెద్దనామాత్యుడు చిత్రభార తం అనే ప్రబంధాన్ని రచించి, చిత్తాబుఖానుకు అంకితం గావించినాడు. మార్కండేయ పురాణాన్ని అనువాదం చేసి, పురాణాంధ్రీకరణకు శ్రీకారం చుట్టిన మారన మన తెలంగాణలో జన్మించినవాడే. గన్నయ మహాసేనానికి ఆప్తమిత్రుడై అతనికే ఈ కావ్యాన్ని అంకితం చేసిన మారన తిక్కన మహాకవి శిష్యుడుగా ప్రసిద్ధుడు. ఓరుగల్లులో జీవించినవాడు. వాల్మీకి రామాయణాన్ని తెలుగులోకి తర్జుమా చేసిన కీర్తి కూడా మన తెలంగాణ కవులదే. గోన వంశస్థుడైన బుద్ధారెడ్డి రాయచూరు సీమను పరిపాలించిన ప్రముఖుడు. అది ఒకప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో భాగం. బుద్ధారెడ్డి కాలంలో కాకతీయ సామ్రాజ్యంలో అంతర్భాగం. ఆ సత్కవీంద్రుడు ద్విపదలో తన తండ్రి విఠల రంగనాథుని పేర రంగనాథ రామాయణం రాసి నుతికెక్కినాడు. తెలుగులో ఇదే తొలి రామాయణం కావడం గమనార్హం. తెలుగు ఛందశ్శాస్త్రాన్ని సంస్కృతంలో వివరించిన విశేష శేము షీ సంపన్నుడు గౌరన. దేవరకొండ ప్రాంతానికి చెందిన ఈ కవీంద్రుని లక్షణ శాస్త్రానికి 50 ప్రామాణిక గ్రంథాలున్నాయి. ఈయన ఋగ్వేదం ఆధారంగా రచించిన హరిశ్చంద్రోపాఖ్యానం సుప్రసిద్ధమై నాటక శైలికి అత్యంత సమీపంగా ఉండటం వల్ల అది తదనంతరకాలంలో నాటకాలుగా రూపుదిద్దుకున్నది. అందులో హరిశ్చంద్రుని భార్య పేరు చంద్రమతిగా నామకరణం చేసిందీ గౌరనే.

సంస్కృత సమాస భూయిష్ట రచనే విశిష్టమనుకునే కాలంలో అచ్చంగా తెలుగులో కావ్యాన్ని రచించి మచ్చలేని కీర్తితెచ్చుకున్న పొన్నగంటి తెలగన తెలంగాణ కవి. ఇప్పటి పటాన్‌చెరువు (సంగారెడ్డి జిల్లా) ఆయన జన్మస్థలం. 16వ శతాబ్దికి చెందిన ఈ కవి తన యయాతి చరిత్రము కావ్యాన్ని ఇబ్రహీం కులీకుతుబ్ షా వద్ద మంత్రిగానున్న అమీనుఖానుకు అంకితమొనర్చినాడు. 13 శతాబ్ది చివర జీవించి ఉన్న కుమార రుద్రుడు, మల్లికార్జునభట్టు, అయ్యలభట్టు, హుళక్కి భాస్కరునితో కలిసి భాస్కర రామాయణ నిర్మాణం ఒక చారిత్రక విశేషం. ఆ కాలంలోనే సం యుక్త రచనకు శ్రీకారం చుట్టిన ఈ కవులు ప్రశంసనీయులే కదా. ఈ కవి చతుష్టయం కాకతీయ సామ్రాజ్యవాసులు. అదేవిధంగా భర్తృహరి సుభాషితాలను తెలుగువాళ్ళకందించిన మొదటి కవి ఎలకూచి బాలసరస్వతి మహబూబ్‌నగర ప్రాంతం వాడు. మొట్టమొదటి చారిత్రక రచన అందించిన ఏకామ్రనాథుడు (ప్రతాప చరిత్ర) ఓరుగల్లు నివాసి. అంతేకాదు తొలి సినీ గీతం భక్తప్రహ్లాద కోసం రాసిన చందాల కేశవదాసు తెలంగాణ ప్రముఖ కవి, వాగ్గేయకారుడు. తమ్మెర (నల్గొండ) లో జీవించిన ఈ భక్త శిఖామణి 19వ శతాబ్దికి చెందినవాడు. రేడియోలో తొలి ప్రసం గం చేసిన ఆదిరాజు వీరభద్రరావు పరిశోధన భీష్ముడుగా పేరు గాంచినవాడు. ఆయన పుట్టింది ఖమ్మం జిల్లాలో- జీవితమంతా గడిపింది హైదరాబాద్‌లో. ఈ విధంగా తెలుగు భాషా సాహిత్యాలను సుసంపన్నం చేసి, ఆ వినీలాకాశంలో చెరగని ధ్రువతారలై వెలుగులీనిన సాహితీవతంసులెందరో మన తెలంగాణకు సంబంధించిన వారు కావడం మనమంతా గర్వంగా చెప్పుకోదగిన అంశం. వీళ్ళ గురించి, వీళ్ళ సాహిత్యం గురించీ శ్రద్ధ వహించి, ముందు తరాలకు అందించ డం మన విధి. రాష్ట్ర ప్రభుత్వం, సాహిత్య అకాడమీ ఈ విషయం మీద దృష్టిపెట్టడం అభినందనీయం.



- దోరవేటి,
9866251679



## భరతజాతి చేసుకున్న పుణ్యం! శ్రీ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం!

సమస్త విశ్వధాత్రి..
గాన గంధర్వుని కోల్పోయి
అయ్యింది గాంధారి
విశ్వ సాంస్కృతిక భండాగారంలోని ప్రతి మతి
శ్రీపతి గురించి గుండె పగిలి
సెలయేరులై రోదిస్తున్నాయి..
బా సు గీతాల కోసం
బా సు ఊసుల కోసం
బా సు మధుర జ్ఞాపకాలను
నెమరేసుకుంటూ.....

ఇంజనీరింగ్ కోర్సు మధ్యలోనే
వదిలిన నీవు
ఇంతింతై.. వటువింతై..!అన్నట్లు
ఎంతో ఎత్తుకు ఎదిగినావు!

యాభై ఏళ్ళ నీ కఠోర పరిశ్రమ
పాటకే ఓ చక్కని చిరునామా!
నిన్నటి వరకు నీవు
కీర్తి శిఖరుడవు!
ఇక నుంచి నీవు
కీర్తి శేషుడవు!
నిన్నటి దాకా మాకు
నీవు ఒక సుస్వర మధురం!
ఇకపై నీవు ఒక మధుర జ్ఞాపకం!
మది మదిలో....
నీవంటేనే ఎంతో ఆప్యాయత!
జనులందరిలో....
నీ పలుకంటేనే ఓ ప్రత్యేకత!
ఆసేతుహిమాచలం..
నీవంటేనే అన్యోన్యత!
ఏనాడు ఎవరిని నొప్పించని నీవు
అజాతశత్రువుగా ఎదిగినావు
ఎంత ఎత్తుకు ఎదిగినా నీవు
వినయశీలిగా నిలిచినావు

నీవు...
శాస్త్రీయ సంగీతాన్ని నేర్వని
స్వర మాంత్రికుడివి!
స..రి..గ..మ..లు నేర్పిన
అభినవ గాన ఋషివి!
గానామృతంలో ఓలలాడించిన
గాయక శిరోమణివి!
పాడుతా తీయగా...! అంటూ,
పాటగా సాగిపోయిన
మధుర పాటసారివి!
విస్పష్ట మాటకారివి!
నిరంతర గాన బృందావనంలో
జీవన ఆనంద మాధుర్యాన్ని
ఆస్వాదించిన
అనుభవైక మూర్తివి!
పదహారు భాషల్లో నలభై వేలకు
పైగా పాటలు పాడి...
ఎన్నెన్నో అద్భుతాలను
ప్రదర్శించిన సుస్వర సమ్రాట్టువి!
నీ గాన కళా కౌశలంతో..
ఉన్నతమైన వ్యక్తిత్వంతో...
ఆబాలగోపాలానికి..
ఆప్తునిగా, ఆత్మ బంధువుగా
జీవితాన్ని ఆనంద నిలయంగా
తీర్చిదిద్దుకున్న
పరిపూర్ణ మానవుడివి!
చిదానంద స్వరూపుడివి!

నీ జీవితం...!
అపూర్వ అనుభవాల
పాఠాలు నేర్పే విలువైన పుస్తకం!
గాన సుగంధాలను గుబాళించిన
సుస్వర మందార వనం!
అందమైన పాటకు
నిలువెత్తు నిదర్శనం!
మానవత్వ పరిమళాలను
అందించే నవ పారిజాతం!
సినీ కళామతల్లికి సమర్పితం!
భరతజాతి చేసుకున్న పుణ్యం!
శ్రీపతిపండితారాధ్యుల
బాలసుబ్రహ్మణ్యం!
(నేడు ఎస్పీ బాలసుబ్రహ్మణం 4వ వర్ధంతి సందర్భంగా)



-చౌదూరి నరసింహారావు
కవి, రచయిత, విశ్లేషకులు

# మిర్యాలగూడ మున్సిపాలిటీని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుదాం



**విశ్వంభర, మిర్యాలగూడ:** మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ సిబ్బందితో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ మున్సిపాలిటీని తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుదామని దానికి మీ అందరి సహకారం చాలా అవసరమని అన్నారు. కావున మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రతీ సిబ్బంది విభాగాల వారీగా తమ సమస్యలను తెలియజేయండి,మీ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు సబ్ కలెక్టర్ వచ్చారని అన్నారు. అలాగే మున్సిపాలిటీలో గతంలో జరిగిన తప్పిదాలను మరల పునరావృతం కాకుండా చాలా పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. మున్సిపల్ సిబ్బంది నాయకులకోసం కాకుండా ప్రజల కోసం పని చేయాలని ఎమ్మెల్యే అన్నారు. అలాగే అక్టోబర్ 02 న గాంధీ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మీ అందరి సహకారం అందించాలని అలాగే రానున్న తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ ఉత్సవాలలో కూడా ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మున్సిపల్ సిబ్బంది పనిచేయాలని అన్నారు. అనంతరం మున్సిపల్ సిబ్బంది విభాగాల వారీగా తమ సమస్యలను తెలియజేయండి జరిగింది. సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాట్లాడుతూ ఇప్పటి వరకు మున్సిపల్ సిబ్బంది తెలియజేసిన ప్రతిఒక్క సమస్యను మేము పరిగణనలోకి తీసుకున్నామని, అతి త్వరలోనే మున్సిపల్ కమిషనర్‌ని సంప్రదించి మీ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. మనం అందరం కలిసి మిర్యాలగూడ మున్సిపాలిటీనీ స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది కాంగ్రెస్ నాయకులు బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా



**విశ్వంభర, తంగళ్ళపల్లి:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బందిని కేసీఆర్ నగర్‌కు కేటాయించడాన్ని నిరసిస్తూ విధులకు వెళుతున్న గ్రామపంచాయతీ సిబ్బందిని అడ్డుకొని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. మండెపల్లి గ్రామ నిధులను డబుల్ బెడ్ రూమ్ లకు మళ్ళించకూడదని కేసీఆర్ నగర్‌ని మండెపల్లిలో విలీనం చేయవద్దని డిమాండ్ చేస్తూ ఒకవేళ విలీనం చేసినట్లయితే పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకలు చేపడతామన్నారు. అనంతరం పోలీసులు ధర్నా ప్రాంతానికి చేరుకొని గ్రామస్తులకు నచ్చజెప్పి నిరసనను విరమింపజేశారు.

# వినాయక విగ్రహాలకు ఘన స్వాగతం



**విశ్వంభర, హైదరాబాద్:** సీతాఫల్మండి నామాల గుండు శ్రీ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ సత్యం ప్రెసిడెంట్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం సందర్భంగా స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. భారీగా తరలి వచ్చే వినాయక విగ్రహాలకు ఘన స్వాగతం పలుకుతూ భక్తులకు ప్రసాద వితరణ పంపిణీ చేశారు. రామారావు జనరల్ సెక్రటరీ సురేష్ చారి, జాయింట్ సెక్రెటరీ కామేశ్వరరావు, ఆర్గనైజర్ వెంకటేశ్వరరావు, మరియు శ్రావణ్ కుమార్, ప్రముఖు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు ఆహ్వానం



**విశ్వంభర, హైదరాబాద్:** ఈ నెల 25 నుండి కాచిగూడ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్‌లో నిర్వహిస్తున్న హిమాయత్ నగర్ జోనల్ లెవెల్ స్కూల్ ఆటల పోటీలకు రావాలని కోరుతూ అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌కు హైదరాబాద్ డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ సభ్యులు మంగళవారం ఎమ్మెల్యే క్వాటర్స్‌లో కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ విజయలక్ష్మి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ సుమన్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్ కాజా నిజాముద్దీన్, కాచిగూడ గవర్నమెంట్ స్కూల్ ప్రిన్సిపల్ కె విజయలక్ష్మి పాల్గొన్నారు.

## విట్యాల ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు సన్మానం



**విశ్వంభర, షాద్‌నగర్:** ఫరూక్ నగర్ మండలం విట్యాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను బురుగుల గ్రామ ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఘనంగా సన్మానించింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆకుల రవి తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం ఎస్ఎస్సి ఫలితాలలో తెలుగు, హిందీ, ఇంగ్లీష్ సబ్జెక్టులలో నూరుశాతం రిజల్ట్స్ సాధించిన సందర్భంగా బూర్గులలోని ప్రగతి వెల్ఫేర్ సొసైటీ తెలుగు ఉపాధ్యాయుడు మల్లేష్, హిందూ ఉపాధ్యాయుడు రవికాంత్, ఆంగ్ల ఉపాధ్యాయుడు ఆవుల రవిని మెమెంటో, సర్టిఫికెట్లతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవుల రవి మాట్లాడుతూ 2023లో సాధించిన విధంగానే 2024లో కూడా నూటికి నూరు శాతం విద్యార్థులు పాసయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అందులో భాగంగా 10వ తరగతి టీచర్లు అందరూ ఒక నియమావళిని దత్తత చేసుకోవడం తెల్లవారుజామున ఐదు గంటలకే పిల్లలకు వేకప్ కాల్ చేయడం, పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం, విద్యార్థుల పైన ప్రత్యేక శ్రద్ధ వహించమని చెపుతున్నమని తెలిపారు. 2024లో పదికి పది జీపీఏ సాధించిన విద్యార్థులకు 5,000 రూపాయల ప్రత్యేక బహుమతి అందిస్తామని ప్రధానోపాధ్యాయులు ఆవుల రవి తెలిపారు. మాజీ సర్పంచ్ సుమన పాల్గొన్నారు.

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కు వినతి పత్రం



**విశ్వంభర, షాద్‌నగర్:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ దస్తావేజు సంఘం ఆధ్వర్యంలో దస్తావేజు లేఖరులకు లైసెన్స్ జారీ విషయం గురించి ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ కు షాద్ నగర్ దస్తావేజు లేఖరులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దస్తావేజు లేఖరులు ఉపాధ్యక్షుడు వెంకటయ్య, రాజు, రహమత్, కరీం, మల్లేష్ యాదవ్, అనిల్ కుమార్ బసవరాజ్ మోహన్ శివ మార్గం రాజేష్ ఇమ్రాన్ ఆదం సతీష్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా


## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**విశ్వంభర, షాద్‌నగర్:** ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొంది కోలుకుంటున్న నందిగామ మండల కేంద్రానికి చెందిన సీనియర్ నేత, మాజీ పీఏసీఎస్ చైర్మన్ జిల్లెల రామ్ రెడ్డి ని ఇంటికి వెళ్లి పరామర్శించి, యోగ క్షేమాలను తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు నందిగామ మండల అధ్యక్షులు జంగా నర్సింహులు, మాజీ ఎంపీటీసీలు కుమార స్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి, కొమ్ము కృష్ణ, నాయకులు బాల్ రెడ్డి, కృష్ణ, జంగయ్యరామ్ రెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# సమతుల ఆహారాన్ని ప్రతిరోజూ తీసుకోవాలి

## ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి



**విశ్వంభర, త్రిపురారం:** నేడు ఉన్న బాలికలే రాబోవు తరానికి ఆరోగ్యవంతమైన బిడ్డలను అందించాలని నల్గొండ జిల్లా త్రిపురారం మండలం దుగ్గపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ దశరథ రామ్ ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మిలు అన్నారు. మంగళవారం త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి సెక్టర్ నందు గల దుగ్గేపల్లి గ్రామంలో గల పాఠశాలలో కిశోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ మాట్లాడుతూ నేటి కిషోర బాలికలే రాబోయే తరానికి ఆరోగ్యవంతమైన బిడ్డలను ఇవ్వాలి, అంటే కిశోర బాలిక రక్తహీనతకు గురికాకుండా ఉండాలి, అంటే సమతుల ఆహారాన్ని ప్రతిరోజు తీసుకోవాలని తెలిపారు. సహజ సిద్ధంగా దొరికే చిరుధాన్యాలను, తృణ ధాన్యాలను మొలకలుగా కట్టి ప్రతిరోజు తీసుకోవాలని వివరించారు. సూపర్వైజర్ విజయలక్ష్మి ఆకుకూరలు, కూరగాయలు, ఐరన్ పుష్కలంగా లభించే బెల్లము, పల్లి పట్టీలు, నువ్వుల ఉండలు, ఐరన్ మాత్రలు కిషోర్ బాలికలు ఎక్కువగా తీసుకోవాలని వివరించారు. పల్లె దవాఖాన డాక్టర్ లిల్లి, దుగ్గెపల్లి ఇంచార్జ్ హెడమాస్టర్ దశరథ రామ్, హెచ్.ఈ.ఓ వెంకటయ్య, ల్యాబ్ టెక్నీషియన్ నళిని కాంత్, ఎల్.సీ.డీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ రమ, కరుణ, సువర్ణ పాల్గొన్నారు.

## పౌల్ట్రీ మదర్ యూనిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**విశ్వంభర, పర్వతగిరి:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రములో ఇందిరా మహిళ శక్తి సహకారంతో నవజ్యోతి గ్రామైక్య సంఘం లబ్ధిపొందిన పౌల్ట్రీ మదర్ యూనిట్లను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మంగళవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, అభినందనలు తెలియజేశారు. అనంతరం ఇందిరా మహిళాశక్తి సహకారంతో లబ్ధిపొందిన వెంకటేశ్వర ఐస్ క్రీమ్ ఎంటర్ప్రైజెస్ యూనిట్లను ప్రారంభించారు. తదనంతరం ఇందిరా మహిళాశక్తి, ఐవోబి బ్యాంక్ సహకారంతో ఏర్పాటు చేసిన మనోవి ఫార్మసీ ని ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నూతన ఆటోను ప్రారంభించి ఎంపీడీవో కార్యాలయం వరకు ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపిడి రమాదేవి, డీపీఎం సరిత, భవాని, దయాకర్ అధికారులు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ మంచినీటి సహాయకులకు శిక్షణ



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అదేశాల ప్రకారం రామన్నపేట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పనిచేయుచున్న సహాయకులకు "మంచి నీటి సహాయకుడు"గా మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం రామన్నపేటలో సమావేశ మందిరంలో శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని రామన్నపేట ఎంపీడీవో ప్రారంభిస్తూ గ్రామ మంచినీటి సహాయకుడుగా నియమించబడినవారు ఈ శిక్షణ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని, వారి గ్రామంలో మంచినీటి కొరత లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఏపిఓ, మిషన్ భగీరథ ఎంపీ ఓ, అన్ని గ్రామ పంచాయతీల గ్రామ మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి మంజూరుకు ఎమ్మెల్యేకి వినతిపత్రం



**విశ్వంభర, తలకొండపల్లి:** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి లేక 15 గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రానికి అర్హతలు ఉన్న వెల్జాల్ గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి లేక చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రోగాలు వస్తే దూర ప్రాంతాలైన కల్వకుర్తి, ఆమనగల్లు, తలకొండపల్లి వంటి ప్రాంతాలకు వెళ్తున్నారని ఆసుపత్రి లేక నానా అవస్థలు పడుతున్నారని తప్పనిసరిగా ఆసుపత్రి ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. మాజీ ఎంపీటీసీ జి శ్రీనివాస్ మూర్తి, మాజీ ఉప సర్పం చ్లు, బినర్సింలు, ఎంఏ అజీజ్, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి అరిఫ్, సీనియర్ నాయకులు సి. వెంకటరెడ్డి, పి. అశోక్ బాబు, మాజీ సింగల్ విండో డైరెక్టర్, తిరుమణి కృష్ణయ్య గౌడ్, యువ నాయకులు లకుమల్ల మల్లేష్, చింతకాయల లక్ష్మణ్, పుల్జాల విష్ణు, మెకానిక్ బాబా పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## ప్రభుత్వాన్ని కోరిన తెలంగాణ ఉద్యోగుల జేఏసీ



**విశ్వంభర, హైదరాబాద్:** ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 205 భాగస్వామ్య సంఘాలతో కూడిన సమావేశం చైర్మన్ మారం జగదీశ్వర్ అధ్యక్షతన, ఏలూరి శ్రీనివాసరావు సెక్రెటరీ జనరల్ నేతృత్వంలో జరిపి ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిశీలించి, ఉద్యోగుల ప్రయోజనాల దృష్ట్యా త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నామని, అలాగే జిల్లా స్థాయిలో ఉద్యోగులను చైతన్యవంతం చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో రాబోయే 15 రోజుల్లో సమావేశాలు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలియ జేశారు. మొదటగా మంగళవారం ఉద్యోగుల జేఏసీ పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసి ఇప్పుడు ఏమ్.ఎల్.సిగా ఎన్నికైన ఆచార్య కోదండరాంకి ఆత్మీయ సన్మానం నిర్భంవహించి ఉద్యోగులకు ప్రభుత్వానికి మధ్య వారధిగా కోదండ రామ్ పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో 42 తీర్మాణాలను ఏకగ్రీవంగా ఆమోదించి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది.

## మానవత్వం చాటుకున్న సామజిక కార్యకర్త భాస్కర్ గౌడ్



**విశ్వంభర,దోమ:** మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో చాకలి రామమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. అయినాపూర్ మాజీ సర్పంచ్ ఈడిగి యాదమ్మ జ్ఞాపకార్థం అయినాపూర్ గ్రామ సామజిక సేవా కార్యకర్త భాస్కర్ గౌడ్ అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈడిగి రవికుమార్ గౌడ్, రాములు, అంజిలయ్య, శ్రీనివా స్, వేణు, వెంకటయ్య, సాయిలు, బాబు, రామచంద్రయ్య , బిచ్చన్న, నరిసిములు, మొగులయ్య, పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన వారికి అందని సాయం

## మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్



**విశ్వంభర, మహబూబాబాద్:** మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మంగళవారం జిల్లా అభివృద్ధి కోసం కలెక్టర్‌కి మెమోరండం ఇచ్చారు. ఇటీవల మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాలకు ప్రజలు సర్వం కోల్పోయి నిరాశ్రయులయ్యారని. ఆకేరు వాగు వరదలతో అనుకోని విపత్తు జిల్లా ప్రజలను అల్లకల్లోలం చేసిందని. కనీసం వరద బాధితులకు ప్రభుత్వ సాయం అయిన అందుతుందనుకున్నారు. కానీ పరిస్థితి చూస్తే అలా లేదని తెలిపారు. క్షేత్రస్థాయిలో సాయం అందక వందలాది మంది బాధితులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ మాకు సాయం ఇంకా అందలేదని కన్నీరుమున్నీరు అవుతున్నారని తెలిపారు. ఇంకొందరు పాడిపంటలు కోల్పోగా మరికొందరు ఉపాధి కోల్పోయి కన్నీరు పెడుతున్నారు. ఒక్కొక్కరిది ఒక్కో బాధ విపత్తు కలిగించిన విషాద గాథ, మెలికలు షరతులు లేకుండా నష్టపోయిన ప్రతి కుటుంబానికి పరిహారం ఇవ్వాల్సిందేనని ఆమె స్పష్టం చేశారు. రాజకీయాలకతీతంగా నష్టపరిహారం అందాలి వరద బాధితులకు చేసే సహాయం దగ్గర కూడా ప్రభుత్వం మాట మార్చడమేనా ఇది మీ మోసపూరిత కాదా నామమాత్రంగా సహాయం చేసి చేతులు దులుపుకుందామనుకుంటున్న మీ బాధ్యతారాహిత్యాన్ని చూసి వరద బాధితులు లబోదిబోమంటున్నారని సత్యవతి రాథోడ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. పంట నష్టపోయిన రైతులకు ఎలాంటి సాయం అందలేదని జిల్లాలో చెరువు కట్టలు తెగిపోతే ఇప్పటి వరకు మరమ్మత్తులు చేయలేదని, రోడ్లు బ్రిడ్జిలు వరద తాకిడికి దెబ్బతినగా రవాణా సౌకర్యానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన యాసంగి పంటలకు రైతులకు నీళ్లు అందే విధంగా మరమ్మతులు మొదలుపెట్టాలని నష్టపోయిన ప్రతి బాధితుడి నష్ట పరిహారం అందేవిధంగా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులు పూర్తి చేసిన వారి పెండింగ్ బిల్లులు సకాలంలో మంజూరు చేయాలని సత్యవతి రాథోడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకోవాలి



**విశ్వంభర,హైద్రాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో మాదిగల మేలుకొలుపు యాత్ర రెండవ విడత కార్యక్రమాన్ని సెప్టెంబర్ 27వ తేదీ నుండి ప్రారంభం అవుతున్నాయని డాక్టర్ పిడమర్తి రవి తెలిపారు. మాదిగల అభ్యున్నతి కోసం రాష్ట్రంలోని మదిగలందరు ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకోవాలని అన్నారు. మాదిగ మేల్కొలుపు యాత్ర సెప్టెంబర్ 27 న మేడ్చల్, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్‌లో28వ తేదీన అదిలాబాద్, మంచిర్యాల, కరీంనగర్, 30వ తేదిన సూర్యాపేట, ఖమ్మం,నర్సంపేట, ములుగు, వరంగల్ ప్రాంతాలలో మాదిగల మేల్కొలుపు యాత్ర కొనసాగుతుందని ప్రతి ఒక్కరు పాల్గొని విజయంతం చేయాలని కోరారు.

# అభివృద్ధికి నోచుకోని కాళేశ్వరం



విశ్వంభర, భూపాలపల్లి: రాష్ట్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం, త్రిలింగ క్షేత్రాలలో ఒకటైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం ప్రపంచ ప్రసిద్ధి గాంచింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఏర్పాటు జరిగినప్పటి నుండి ఏదో ఒక విషయంలో జాతీయంగా కాళేశ్వరం పేరు వార్తల్లో మారు మ్రోగుతుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కాళేశ్వరం ను దర్శించుకొని కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకం చేసి శుభానంద అమ్మవారికి స్వర్ణ కిరీటం బహుకరించారు. ఆ సమయంలో ఆయన సమర్పించిన పట్టుచీర మిస్సింగ్ వ్యవహారంలో ఆలయ అధికారులకు షోకాజు నోటీసులు కూడా జారీ అయ్యాయి. ఆ తర్వాత ఆలయ అభివృద్ధి కోసం 2019లో 100 కోట్లు నిధులు కేటాయిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో గోదావరి పుష్కరాల సమయంలో కాళేశ్వర అభివృద్ధి కోసం రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని భావించారు. కానీ ఇప్పటి వరకు అది అమలులోనికి నోచుకోలేదు. చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా 100 కోట్ల నిధులు ప్రకటించినప్పటికీ, ఇప్పటి వరకు ఆ నిధులు విడుదల కాలేదు. యాత్రికుల సముదాయము, వసతి గృహాలు, ప్రసాదశాలలు, అన్నదాన సత్రముని ర్మితమైనప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్ బాబు కాళేశ్వరం అభివృద్ధికి పాటుపడతామని వెల్లడించారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య నేతృత్వంలో దేవాదాయ శాఖ కమిషనర్, స్థానిక జిల్లా కలెక్టర్ రెండు మూడుసార్లు సమావేశాలు నిర్వహించినప్పటికీ ఎటువంటి పురోగతి లేదు. ఆలయానికి విచ్చేసే యాత్రికులు, భక్తులు సరైన సదుపాయాలు లేక చెట్ల కింద నిద్రిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. దానికి తోడు కోతులు, కుక్కల బెడదతో భక్తులు బెంబేలెత్తిపోతున్నారు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాథుడే లేడు. తాజాగా సెప్టెంబర్ 24న దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్య అధ్యక్షతన కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్రణాళిక, సరస్వతి నది పుష్కరాల నిర్వహణపై అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. కాళేశ్వరం ఆలయం ఆదాయం సంవత్సరానికి 10 కోట్ల పైన ఉన్న, అసిస్టెంట్ కమిషనర్ హోదా ఉన్న అధికారి కార్య నిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపట్టాల్సి ఉండగా గ్రేడ్ 2 అధికారితో పాలన కొనసాగిస్తున్నారు. గతంలో గ్రూప్ వన్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కార్య నిర్వహణ అధికారిని తమకు సహకరించడం లేదని అక్కస్సుతో స్థానిక నాయకులు బదిలీ చేయించినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం అభివృద్ధిపై దృష్టి సారించి నిధులు విడుదల చేసి, రహదారులు వెడల్పు చేసి, భక్తులకు తగిన సదుపాయాలు కల్పించాలని ప్రజలు, భక్తులు కోరుతున్నారు

## మార్కెట్ చైర్మన్‌కు ఘన సన్మానం



విశ్వంభర, ఎల్బీనగర్: మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ వాసవి కాలనీలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి నివాసంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా నియమితులైన యువ నాయకులు చిలుక మధుసూదన్ రెడ్డిని, డైరెక్టర్స్‌గా నియమితులైన బండి మధుసూదన్ రావు, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, గణేష్ నాయక్‌లకు శుభాకాంక్షలు తెలియజేసి, జ్ఞాపికను అందించి శాలువాతో ఘనంగా సత్కరించిన రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చిలుక నరసింహా రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెద్దవూర సైదులు, లింగ స్వామి గౌడ్, పగడాల ఎల్లన్న, వంగాల శ్రీకాంత్ రెడ్డి, గోవిందు భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్య పరిష్కారానికి చొరవ: అరవింద్ శర్మ



విశ్వంభర, ఎల్బీనగర్: ఆర్కే పురం డివిజన్ ఈస్ట్ యాదవ్ నగర్ కాలనీలోని సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటానని మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవిందశర్మ అన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఈస్ట్ యాదవ్ నగర్ కాలనీలో ఇండ్లలోకి వరద నీరు వస్తుందన్న సమాచారం తెలవడంతో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు కాలనీలను పరిశీలించిమన్సూన్ టీం, కాలనీ వాసుల సహకారంతో వరద నీటిని క్లియర్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా అరవింద శర్మ మాట్లాడుతూ చిన్నపాటి వర్షానికి ఈస్ట్ యాదవ్ నగర్ కాలనీ ఇళ్లలో ఒక నీరు వస్తుందని, ఈ సమస్యను వెంటనే తీర్చేందుకు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## డిండిలో ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం



విశ్వంభర న్యూస్, డిండి మండల కేంద్రంలో స్థానిక గ్రామ ప్రజల మేరకు తెలిసిన విషయము ఈరోజు డిండి బస్ స్టాండ్‌లో ప్రమాదం బస్సుప్రయాణంలో తోటి బస్సు నెంబర్ ఏపీ బస్సు నెంబర్ ఏపీ 29/జడ్0357 గల ఆర్టీసీ అచ్చంపేట డిపో చెందిన బస్సు డ్రైవర్ యొక్క నిర్వాకంతో ఆర్టీసీ బస్సులో నుండి ప్రయా ణికులు దిగుతున్న సమయంలోనే డ్రైవరు ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా దిగుతున్న ప్రయాణి కులను కూడా చూడకుండా ప్రయాణికులలో సింగ జోగి సత్యనారాయణ వ్యక్తి దిగుతున్న సందర్భంలోని బస్సు కదిలించడంతో ఆ బస్సు యొక్క టైర్ల కింద ఆ వ్యక్తి యొక్క కాళ్లు నుజ్జునుజు కావడం జరిగి నదిత ప్రాణాపాయ స్థితిలో ఆ వ్యక్తి ప్రాణాలతో కొట్టుమిట్టాడు కల్వకుర్తి హాస్పిటల్‌కి తరలించగా ఇక్కడ ప్రథమ చికిత్స అందించిన వెంటనే ఆ వ్యక్తి యొక్క పరిస్థితి నిమిత్తము హైదరాబాద్‌కు తరలించడం అక్కడ డాక్టర్లు పరిశీలించిన పిమ్మట ఆ వ్యక్తి యొక్క కాలును తొలగించాల్సిందిగా వాళ్ళు సూచించడం జరిగింది అతని యొక్క పరిస్థితి ప్రాణే పరిస్థితిలో విషమంగా ఉన్నది అని చెప్పేసి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రజాభవన్ ప్రజావాణికి 360 దరఖాస్తులు



విశ్వంభర, హైదరాబాద్ : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 360 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 138, విద్యుత్ శాఖ కు సంబంధించి 38, పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 36, ఎస్సీ సంక్షేమ శాఖ కు సంబంధించి 26, మున్సిపల్ శాఖకు సంబంధించి 17, ఇతర శాఖలకు సంబంధించి 105 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## అనుమతులు ఒకచోట మైనింగ్ మరోచోట
## గ్రామస్తులు నివేదికకు స్పందించిన మైనింగ్ అధికారులు



విశ్వంభర, సంగారెడ్డి: పటాన్ చేరు మండలం పెద్దకంజర్ల గ్రామ పరిధిలో సర్వే నంబర్ 121లో అనుమతులను పొంది రైతుల సంబంధించిన పట్టా భూమి సర్వే నంబర్ 108, 109, 110, 111, 112లలో కంకర క్రషర్ యజమాని లావణ్య ప్రసాద్ రావు అక్రమ మైనింగ్ పనులు కొనసాగి స్తున్నరని, స్టోన్ క్రషర్ల కోసం బండ రాళ్లను తీసే క్వారీలో భారీ పేలుళ్లు భూకంపాన్ని తలపిస్తున్నా యనిపేలుళ్ల దాటికి తట్టుకోలేక చిన్న పిల్లలే కాదు పెద్దలు సైతం బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీ స్తున్నరని క్రషర్ దుమ్ముతో పంట దిగుబడి, బోర్లలో నీటి వనరులు దెబ్బతింటున్నాయని స్టోన్ క్రషర్‌లలో నిర్వహించే బోర్ బ్లాస్టింగ్ పొల్యూషన్ మూలంగా ఏర్పడే దుర్గంధాన్ని భరించలేక పోతున్నామని, పిండిలా కురుస్తున్న దుమ్ముతో ఇంట్లో సైతం మాస్కు ధరించాల్సి వస్తుందని గాలి కలుషితంగా మారడం వల్ల అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని, స్థానిక రైతులు అడ్డు కుంటుంటే క్వారీ క్రషరూ యజమానులతో కుమ్మక్కై పోలీసుల బెదిరింపులతో గ్రామ స్తులను భయ భ్రాంతులకు గురి అవ్వుతున్న క్రమంలో కంకర క్రషర్ల బ్లాస్టింగ్ల వల్ల జరిగే నష్టాన్ని పలుమార్లు స్థానిక తాసిల్దార్, మరియు సంబంధిత అధికారులైన మైనింగ్, ఆర్డీవో, కాలుష్య మండలి, జిల్లా కలెక్టర్‌కి పలుమార్లు వినతి పత్రం అందించారు. గ్రామస్తుల నివేదికను పరిశీ లించిన మైనింగ్ అధికా రులు స్పందించి మంగళవారం రోజు పెద్ద కంజర్ల గ్రామ శివారు కంకర్ క్రషర్ల బ్లాస్టింగ్ల వల్ల జరిగే నష్టాలను గురించిగ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కంకర క్రషర్ యజమాని లావణ్య ప్రసాద్ రావు సర్వే నంబర్121 లో అనుమతి పొంది పట్టా పొలాలలో కంకర క్రషర్లు నడిపించడం పట్ల మైనింగ్ అధికారి రఘుబాబు మండిపడ్డారు. కంకర్ క్రషర్ల క్వారీ యజమాని ఇకపై బ్లాస్టింగ్లు కొనసాగిస్తే వెంటనే మైనింగ్ విభాగానికి సమాచారం అందించాలని వారిపై తగిన చర్యలకై స్థానిక తాసిల్దార్, పోలీసులకు ఆదేశాలు జారీ చేస్తామని మైనింగ్ అధికారీ రఘుబాబు అన్నారు. బాధిత రైతులు కావాలి రాజు, రమణ, బత్తుల మహేష్, బత్తుల అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఆలయాన్ని సందర్శించిన ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్



విశ్వంభర, భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయాన్ని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు దర్శించుకున్నారు. కాళేశ్వర అభివృద్ధికి మాస్టర్ ప్రణాళిక ఏర్పాటు చేయాలని, సరస్వతి నది పుష్కరాల ఏర్పాటు విషయంలో అభివృద్ధి పనులు ప్రారంభించాలని రాష్ట్రప్రభుత్వం సూచించిన నేపథ్యంలో ఆమె కాళేశ్వరాన్ని దర్శించారు. తొలుత అధికారులు ఆమెకు, కమిషనర్ కు పూర్ణకుంభ స్వాగతం పలికి గర్భగుడిలో అభిషేకాలు జరిపించారు. ఆ తర్వాత అమ్మవారి ఆలయంలో విశేష పూజలు చేయించి ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఈవో మారుతి, సూపర్ ఇండెంట్ బుర్రి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, అర్చకులు, స్థానిక నాయకులు కామిడీ శ్రీనివాస్ రెడ్డి, పవన్ శర్మ, అశోక్, మాజీ జడ్పీటీసీ మమతా నాగరాజు, మండల నాయకులు పాల్గొన్నారు.

## జీఎస్ రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



విశ్వంభర, భూపాలపల్లి: భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలో జీఎస్ రావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ప్రతీ ఒక్కరూ తప్పని సరిగా ఆరోగ్య స్థితిగతులపై టెస్ట్‌లు చేయించుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అలాంటి వాతావరణం కల్పించేందుకే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ కు డాక్టర్లు కంటి, బీపీ పరీక్షలు చేశారు. గ్రామంలోని సుమారు 250 మందికి డాక్టర్లు, సిబ్బంది కంటి పరీక్షలు, బీపీ, షుగర్, ఈసీజీ, బ్లడ్ శాంపిల్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్ఐలే కీలకం



విశ్వంభర, భూపాలపల్లి: సమాజంలో పోలీసు విధులు అత్యంత బాధ్యతయుతమయినవని, ఎస్ఐలు అంకితభావంతో పనిచేసినప్పుడే విధులకు సార్ధకత లభిస్తుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్ఐ లకు శిక్షణలో భాగంగా 11 పోలీస్ స్టేషన్‌లలో పని చేసేందుకు ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. శిక్షణలో ఉన్న ఎస్ఐలు విధి నిర్వహణలో ప్రత్యేకత చాటుతూ శాంతి భద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషించాలని ఎస్పీ కిరణ్ ఖరే దిశా నిర్దేశం చేశారు. ఎస్ఐలుగా బాధ్యతలు నిర్వహించడం కత్తి మీద సాములాంటిదని అన్నారు. శిక్షణలో చివరి ఘట్టంలో మండల స్థాయి ప్రజల మదిలో తమదైన ముద్ర వేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, మహిళా భద్రత, నేరాలు, దొంగతనాలు అరికట్టడం, సైబర్ నేరాల నియంత్రణ పోలీసుల లక్ష్యమని, జిల్లాలో డ్రగ్స్ నిర్మూలన పైన దృష్టి పెట్టాలని ఎస్పీ సూచించారు. ప్రజలు బాధితులు ఇచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఎస్ఐ లకు ఎస్పీ సూచించారు. ఉద్యోగంలో ఎన్నో కఠిన పరిస్థితులు, సవాళ్లు ఉంటాయని సమర్థంగా ఎదుర్కోవాలని, నిజాయతీగా, సేవలు అందించాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన బాయిల్డ్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



విశ్వంభర, భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాయిల్డ్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంగల వినయ్ కుమార్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు హన్మకొండ నక్కలగుట్టలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయనని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చారు. సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ముఖ్యంగా ఈ వానాకాలం ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ప్రభుత్వం వారు రైతుల దగ్గరి నుండి కొనుగోలు చేసే సన్న ధాన్యంలో తేమ శాతం 14 మరియు ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాల మేరకు సేకరించాలని కోరారు. మిల్లర్లకు రావలసిన పెండింగ్ బకాయిలను త్వరితగతిన ఇప్పించాలని కోరారు. వారి సమస్యలు విన్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జనరల్ సెక్రెటరీ నడిపెల్లి ప్రశాంత్ రావు, ట్రెజరర్ కల్లూరి కృష్ణమూర్తి, వైస్ ప్రెసిడెంట్ పెండెం రేపాల్, కార్యవర్గ సభ్యులు నర్సింగరావు, శ్రీనివాస్ రావు, రవీందర్, కార్తీక్, రాజు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



విశ్వంభ, కుల్కచర్ల: ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మురళీధర్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ తెలిపారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలో తహసిల్దార్ మురళీధర్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ గౌడ్ ప్రకటించిన సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పత్రాలను ప్రజలకు అందజేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ ఆనంద్, కాంగ్రెస్ నాయకులు గోపాల్ నాయక్, వెంకటేష్, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు బొడిగే లక్ష్మయ్యకు ఘననివాళి



విశ్వంభర, రామన్నపేట: తెలంగాణ ఉద్యమకారుడు, న్యాయవాది బొడిగె లక్ష్మయ్య అకాల మరణం చాలా బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుడు, డాక్టర్ చెరుకు సుధాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన ఇంటిపైన టిఆర్ఎస్ జెండా ఎగరవేసి, తన బండికి టిఆర్ఎస్ జెండా కట్టుకొని, తన బైక్ సౌండును జై తెలంగాణ అనే నినాదంగా పెట్టుకున్న గొప్ప తెలంగాణ ఉద్యమ నాయకుడు, సకలజనుల సమ్మెలో 42 రోజులు నల్ల కోటు ధరించి ఉద్యమానికి ఊపు తెచ్చిన గొప్ప ఉద్యమకారుడని, ఇలాంటి వ్యక్తి చనిపోవడం చాలాబాధాకరమని అన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, బొడిగె లక్ష్మయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల), రామన్నపేట ఉద్యమ ఫౌండర్, ఉద్యమ నాయకులు ఎస్.కె చాంద్ పాషా, కూనూరు శ్రీనివాస్ గౌడ్ (అడ్వకేట్), ఆంజనేయులు గౌడ్, ప్రవీణ్ కుమార్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## 10 లక్షలు కేటాయించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



విశ్వంభర, ఆమనగల్లు: ఆమనగల్ మున్సిపాలిటీ కేంద్రంలోని నవచైతన్య కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణంకై కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు 10 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ప్రస్తుతం నిర్మాణ దశలో మొదటి విడతలో ఐదు లక్షల రూపాయల చెక్కు ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్యకు అందజేశారు. ఆయన మంగళవారం కాలనీవాసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జంతుక జానయ్య, పులికంటి మైసయ్య, జంతుక బాలరాం, జంతుకు శంకర్, జంతుక కిరణ్, బాలకృష్ణ వగ్గు మహేష్, జంతుక సురేష్, ఒగ్గు వినయ్, శ్రీను, రాజు, శివ, సురేష్ పాల్గొన్నారు.

## కాళేశ్వర దేవాలయ అభివృద్ధికి

# మాస్టర్ ప్లాన్ తయారు చేయాలి



**విశ్వంభర, భూపాలపల్లి:** కాళేశ్వరం దేవాలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని రాష్ట్ర దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అన్నారు. మంగళవారం కాళేశ్వరం కార్యనిర్వహణాధి కార్యాలయంలో దేవాలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేయుట, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుట, సరస్వతి పుష్కరాలు నిర్వహణకు ఏర్పాట్లు తదితర అంశాలపై దేవాదాయ, పర్యాటక శాఖ అధికారులతో సమీక్షా సమవేశం నిర్వహించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ కాళేశ్వరం దేవాలయం తెలంగాణలోని ప్రముఖ శైవ క్షేత్రమని, ఈ దేవా లయం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించన్నట్లు తెలిపారు. ఈ ప్రణాళికలో దేవాలయం అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలను పొందుపరిచాలని సూచించారు. ప్రధానంగా దేవాలయ విస్తరణ, ఆలయ ప్రాంగణాన్ని విస్తరించడం, పునర్నిర్మాణం మరియు ఆధునీకరణ చేయడం, యాత్రికులకు సదుపాయాలు కల్పన, యాత్రికుల కోసం ఆవాస సదుపాయాలు, భోజనశాలలు, పార్కింగ్ స్థలాలు, సురక్షితమైన నీటి సదుపాయాలను ఏర్పాటు చేయడం లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా ఆలయ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయడం, ప్రత్యేక ప్యాకేజీలు అందుబాటులో ఉంచడం, పరిసరాల అభివృద్ధి, ఆలయ పరిసరాల్లో పచ్చదనం పెంపొందించడం, పారిశుద్ధ్య, ప్రకృతి సంరక్షణ చర్యలను చేపట్టాలని తెలిపారు. అభివృద్ధి చర్యలు చేపట్టి ప్రవేశ ద్వారం, దేవాలయ ప్రధాన ద్వారాన్ని శిల్ప కళతో అందంగా నిర్మించడం, యాత్రికుల సౌకర్యార్థం విస్తారమైన మండపాల నిర్మాణం, గోదావరి ఘాట్ అభివృద్ధి, గోదావరి నది తీరాన్ని శుభ్రతతో, అందంగా అభివృద్ధి చేయడం, స్నాన ఘాట్లను ఏర్పాటు చేయడం వంటివి చేపట్టనున్నట్లు తెలిపారు. భక్తుల సౌక ర్యార్థం ప్రత్యేక ఆవాసాల ఏర్పాటు, స్నాన సదుపాయాలు, దేవా లయానికి సులభంగా చేరుకునే రహదారులను అభివృద్ధి చేయ డం, వాహనాల పార్కింగ్ సౌకర్యం కల్పించాలన్నారు. దేవాల యం చుట్టూ పర్యాటక మార్గాలను అభివృద్ధి చేయడం, స్థానిక సాంస్కృతిక ప్రదర్శనలు, మ్యూజియంలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. భద్రతను పెంచేందుకు ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుతో రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, దేవాదాయ, పర్యాటక శాఖల అధికారులతో టాస్క్ ఫోర్స్ టీము ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దేవాలయ అభివృద్ధికి ప్రత్యే కంగా మంజూరైన నిధులతో చేపట్టిన పనులు పూర్తి చేయుటకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. కాళేశ్వరం దేవాలయాన్ని అభివృద్ధి చేయడం ద్వారా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని తద్వారా ప్రసిద్ధి చెందిన పుణ్య క్షేత్రం ఎంతో అభివృద్ధి చెంది భక్తులతో విరాజిల్లు తుందని అన్నారు. భక్తులకు ఉత్తమ సేవలను అందించడం, పర్యాటకుల సంఖ్యను పెంచడం ఈ మాస్టర్ ప్లాన్ యొక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గోదావరి వద్ద నిర్మించిన సులబ్ కాంప్లెక్స్ నుండి వ్యర్థాలు గోదావరిలో కలుపుతున్నారని ప్రజలు తెలుపగా తక్షణం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అస్థికలు గోదావరిలో కలిపేందుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు దేవాలయ అధీనంలో ఉన్న రూములు ఇవ్వాలని, ఎందుకు ఇవ్వడం లేదని దేవస్థానం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్ళీ ఇలాంటి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తుల ఆలోచన మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని భక్తులు మన అతిధులని స్పష్టం చేశారు. భక్తులు పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు. స్నానాల ఘాట్ వద్ద సురక్షిత మంచినీరు ఏర్పాట్లు చేయాలన్నారు. సమాచార పౌర సంబంధాలు, దేవాదాయశాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ భక్తులకు సౌకర్యాలు కల్పనలో రాజీ పడొద్దు అని తెలిపారు. కాళేశ్వరం వచ్చే భక్తులు, మహిళలు, పురుషులు బట్టలు మార్చుకునేందుకు స్నానాల గదులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎంతో ప్రాశస్త్యం ఉన్న దేవాలయాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భక్తులపైన, ఇటు అధికారులు పైన ఉందని తెలిపారు. నిర్మాణంలో ఉన్న 100 గదుల సత్రాన్ని త్వరగా పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సూచించారు. మోడల్ గా ఉండే విధంగా మరుగు దొడ్ల నిర్మాణాలు చేపట్టాలని పేర్కొన్నారు. దేవాలయాలకు ఒకే విధమైన రంగులు వేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం త్రిలింగ దేవాలయాలలో ఒకటని ఎంతో ప్రసిద్ధి చెందిన దేవాలయం అని ఆయన పేర్కొన్నారు. 2025లో జరుగనున్న సరస్వతి పుష్కరాలు నిర్వహణకు ఘాట్ సిద్ధం చేయాలని అన్నారు. గోదావరి హారతి కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం

### రేషన్ డీలర్ల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



విశ్వంభర, సంగారెడ్డి: పటాన్ చేరు నియోజకవర్గం పల్లె నుండి పట్నం వరకు నిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి ఉండే రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రేషన్ డీలర్లకుఇచ్చిన హామీలు అమలు చేస్తామని పటాన్ చేరు ఎమ్మెల్యే రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్ చేరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన రేషన్ డీలర్ల సంఘానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా తనను ఎన్నుకోవడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. ప్రకృతి విపత్తుల సంభవించిన, కరోనా లాంటి మహమ్మారి మూలంగా లక్షలాదిమంది చనిపోయిన సమయంలోనూ ప్రాణాలకు తెగించి ప్రజలకు నిత్యవసర వస్తువులు అందించడంలో రేషన్ డీలర్ల పాత్ర శ్లాఘనీయమన్నారు. దశాబ్ద కాలంగా రేషన్ డీలర్లు వివిధ సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రేషన్ డీలర్లకు ఇచ్చిన ప్రధాన హామీల అమలుకు కృషిచేస్తానని తెలిపారు. ముఖ్యంగా ఐదు వేల రూపాయల గౌరవ వేతనం, క్వింటాలకు 300 రూపాయల కమిషన్ అందించాలని కోరుతూ త్వరలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల డీలర్ల సంఘం అధ్యక్షులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని తెలిపారు. హామీల అమలు అనంతరం రాష్ట్ర రాజధాని హైదరాబాదులో రెండు లక్షల మందితో విజయోత్సవ ర్యాలీ ఏర్పాటు చేస్తానని తెలిపారు. రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు మాట్లాడుతూ రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలతో పాటు,ప్రతి రేషన్ డీలర్ కు 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్, ఎంఎల్ఎస్ పాయింట్లలో ఎలక్ట్రానిక్ వే బ్రిడ్జిలు, కరణం సమయంలో మరణించిన రేషన్ డీలర్ల కుటుంబ సభ్యులకు తిరిగి రేషన్ దుకాణాలు కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జాతీయ అధ్యక్షులు కృష్ణమూర్తి, జాతీయ ప్రధాన కార్యదర్శి విశ్వంభర్, వివిధ జిల్లాల నుండి సుమారు పదివేల మంది రేషన్ డీలర్లు హాజరయ్యారు.

## అధికార దాహం తీరని కేటీఆర్



**విశ్వంభర భూపాలపల్లి:** అధికార దాహం తీరని కల్వకుంట్ల తారక రామారావుకు సీఎం కుర్చీపై ఉన్న సోయి సిరిసిల్ల ప్రజానీకంపై లేకపోవడం దురదృష్టకరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గాజుల మల్లయ్య గౌడ్ అన్నా రు. మంగళవారం ఆయన జయశంకర్ భూపా లపల్లి జిల్లా మొగుళ్ల పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు కనబడడంలేదంటూ స్థానిక నియోజకవర్గ ప్రజలే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన విషయాన్ని కేటీఆర్ గమనించాలన్నారు. కేటీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం పైన విమర్శలు చేసే నైతిక హక్కు లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి కుటుంబ పాలన, ఫామ్‌హౌస్ రాజకీయాలురావని తెలిపారు. ప్రజాపాలనను అందిస్తున్న రేవంత్ రెడ్డిపై విమర్శలు మానుకుని నిన్ను నమ్మి ఓట్లు వేసిన సిరిసిల్ల ప్రజలకు సేవ చేసుకోవాలని గాజుల మల్లయ్య గౌడ్ హితువు పలికారు.

## గోల్కొండ, కృష్ణా, రైలు రద్దు

(విశ్వంభర, మహబూబాబాద్): సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 7 వరకు శాతవాహన, గోల్కొండ, కృష్ణా, పాసింజర్ రైలు రద్దు చేయబడినది. ఇంటర్ సిటీ ఎక్స ప్రెస్ సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2 వరకు రద్దు చేయబడినది. ప్రయాణికులు తెలుసు కొని బస్సుల ద్వారా దసరా సెలవులకు మీ మీ గమ్యాలకు చేరుకోవలసిందిగా తెలియజే స్తున్నాం.

### రైల్వే వర్క్ షాప్ ఏర్పాటు చేయండి

**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో లోకో మోటివ్ పీఓహెచ్ వర్క్ షాపు ఏర్పాటు చేయాలని రైల్వే సహాయ మంత్రి సోమన్నను బీజేపీ జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్ కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో లోకో మోటివ్ పీఓహెచ్ వర్క్ షాపు ఏర్పాటు చేయాలని రైల్వే సహాయ మంత్రి సోమన్నను కలిసి వినపత్రం అందజేసినట్లు బీజేపీ జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్ తెలిపారు. గిరిజన ప్రాంతం అయినా మహబూబాబాద్ జిల్లాలో పీఓహెచ్ వర్క్ షాపు ఏర్పాటు చేసినట్లుయితే నిరుద్యోగులకు ఉపాధి అవకాశం లభిస్తుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా రైల్వే మంత్రి సానుకూలంగా స్పదించినట్లు తెలిపారు.

## ఓటర్ నమోదు కట్టుదిట్టంగా చేయాలి



**విశ్వంభర, మహబూబాబాద్:** రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం హైద్రాబాద్ నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లుతో స్పెషల్ సమ్మరి రివిజన్ (ఎస్ఎస్ఆర్) పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ.ఆర్.ఓ.నెట్ 2.0 పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ రాష్ట్రంలో ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, స్పెషల్ సమ్మరీ రివిజన్ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, గత వారం రోజులుగా నూతన ఓటర్ నమోదు పై చేపట్టిన ఇంటింటి సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటి వరకు 90 శాతం పైగా ఇంటింటి సర్వే పూర్తయిందని, సెప్టెంబర్ 28 నాటికి 100% ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని అన్నారు. పెండింగ్ ఉన్న ఓటర్ నమోదు సంబంధించి ఫారం 6, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సీ.ఈ.ఓ ఆదేశించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు నోటీసు జారీ చేసి నిర్దేశిత ప్రొసీజర్ ఫాలో అయిన తరువాత తొలగించాలని అన్నారు. ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని, ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, నూతన ఓటర్ల నమోదు సంబంధించిన అంశాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు. నూతన ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సమర్పించాలని, పోలింగ్ కేంద్రం లోకేషన్, ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లను అప్ లోడ్ చేయాలని అన్నారు.బి.ఎల్.ఓ యాప్ వినియోగం పై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29 ముందు పూర్తి చేయాలని సీఈఓ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అండ్ ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, తహసిల్దార్స్ భగవాన్ రెడ్డి, సైదులు, డిసిఓ వెంకటేశ్వర్లు, కలెక్టర్ ఏఓ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులకు 74 లక్షలు మంజూరు



**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ లోని అంబెడ్కర్ నగర్, చంద్రగిరి నగర్ బస్తీల్లో వాటర్ వర్క్స్ సిబ్బంది అండర్ డ్రైనేజి లైన్ వేయడంతో అక్కడి మెయిన్ రోడ్ ను తవ్వి వదిలేశారు. దీనితో స్థానికులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్తీల వాసులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. కూన శ్రీశైలం గౌడ్ ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి ప్రభుత్వం సిసి రోడ్ నిర్మాణానికి 74 లక్షలు మంజూరు చేసింది. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని, బస్తీలలో మౌలిక సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ చొరవతో 74 లక్షలు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, కాలనీ వాసులు కాలనీలో సమావేశం ఏర్పాటు చేసి, ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. బస్తీల్లో మంజీరా నీరు సరిగా రావడం లేదని, ఫాగింగ్ సరిగా చేయడం లేదని, స్ట్రీట్ లైట్స్ వెలగడం లేదని కాలనీ ప్రజలు మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులకి ఫోన్ చేసి ఆయా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. బస్తీ వాసులు సతీష్, నవీన్, సంతోష్ యాదవ్, సంతోష్ గుప్తా, అమర్ నాథ్, శివరాజ్, శివ, వెంకటేష్, నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి, బుచ్చిరెడ్డి, రషీద్ బేగ్, లాల్ మహ్మద్, సుఖఃదేవ్,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## బాలింతలు గర్భిణీలు కూరగాయలను ఎక్కువగా తీసుకోండి



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్ మండల ప్రాజెక్ట్ పరిధిలోని సెక్టార్‌లో గల అంగన్వాడి కేంద్రంలో పోషకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సిడిపిఒ శాంతిరేఖ, మెడికల్ ఆఫీసర్ మంజుల దేవి, ఐసిడిఎస్ అధికారులు అనిత, ఉమా పాల్గొని పలు సూచనలు చేశారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం అందించడంతో పాటు చదువు చెబుతామని చెప్పారు. పౌష్టికాహారంలో లభించే కూరగాయలు ఆకుకూరలు ప్రదర్శించారు. అనంతరం పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని చెప్పారు. గర్భిణీలు బాలింతలు ఎక్కువ పోషకాలని ఇచ్చే కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలని చిన్న పిల్లలు కిషోర్ బాలికలు సమతుల్య ఆహారం తీసుకోవాలని సిడిపిఓ సూచించారు. కార్యక్రమంలో ఎంపిఓ, హెచ్ ఈ ఓ తిరుపతి రెడ్డి, సెక్రెటరీ, అంగన్వాడీ టీచర్లు ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

## బీసీల కులగణన సభ పోస్టర్ ఆవిష్కరణ

### ప్రస్తుత జనాభాకు అనుగుణంగా బిసి రిజర్వేషన్లు కేటాయించాలి

### బీసీల అభివృద్ధికి సిఫారస్ కమిటీలను నియమించాలి

### సీల కొరకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ కేటాయించాలి




**విశ్వంభర, హైదరాబాద్:** హైద్రాబాద్ సోమజిగూడా ప్రెస్ క్లబ్‌లో బీ.సి కులగణన సభ పోస్టర్ ఆవిష్కరణ సన్నాక సభ కొమ్ము శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీ.సి సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, మాజీ ఐపీఎస్ బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ కార్పొరేషన్ ఛైర్మెన్ దుద్దిమెట్ల బాలరాజు యాదవ్, మాజీ జడ్పీ ఛైర్మెన్ తుల ఉమతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో, తెలంగాణ రాష్ట్ర మొత్తం జనాభాలో బీసీల జనాభా సగం ఉంది. కానీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగంప్రకారం పొందవలసిన అవకాశాలు, హక్కుల వాటా మాత్రం కేవలం 27 శాతానికి మాత్రమే పరిమితంచేయబడిందన్నారు. భారతదేశ వ్యాప్తంగా తమ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లుపెంచాలని డిమాండ్ చేస్తూ ఎన్నో పోరాటాలు జరుగుతున్నా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. దేశాన్ని ఇప్పటి వరకు పాలించిన బీజేపీ, కాంగ్రెస్, జనతా పార్టీలు బీసీలకు సంపూర్ణ అధికారం, అవకాశం, న్యాయం అందించడంలో పూర్తిగా విఫలం చెందాయని విమర్శించారు. బీసీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేయబడిన కమిటీల సిఫార్సులను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ, కేవలం ఓట్లు దండుకోవడం కోసం మాత్రమే బీసీలను వాడుకుంటున్నారు. ఇప్పటి వరకు కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ లేదంటే ఆధిపత్య పార్టీలకు బీసీల పట్ల ఎలాంటి వివక్ష, నిర్లక్ష్యం ఉందో అర్థమవుతుంది అని అన్నారు. కుల గణన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. వివిధ బీ.సి సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో త్వరలోనే మరో కొత్త రాజకీయ పార్టీ




**విశ్వంభర,మహబూబాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకోనున్నాయి. ఇప్పటికే రాజకీయ పార్టీల మధ్య పచ్చి గడ్డి వేస్తే భగ్గుమనేలా తయారయ్యాయి. సంచలన ఆరోపణలు, సవాళ్లతో రాజకీయ పార్టీల నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ నేపథ్యంలోనే మరో కొత్త రాజకీయ పార్టీ పురుడుబోసుకోనున్నట్టు తెలుస్తోంది. అది కూడా బీసీ నినాదంతో రానుంది. ఈ మేరకు రాజ్యసభ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య చేసిన ప్రకటన ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## 25న కలెక్టర్‌కి మెమోరాండంఇవ్వనున్న ఆర్యవైశ్య మహాసభ

**విశ్వంభర, సిద్దిపేట:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పిలుపు మేరకు సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును తొలగించి సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయం పేరు పెట్టుటకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం పట్ల నిరసన తెలియజేశారు. ఈ నెల 25 బుధవారం ఉదయం 11:30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కి జిల్లా ఆర్యవైశ్య మహాసభ పక్షాన మెమోరాండం ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి తడక లింగమూర్తి, కోశాధికారి అత్తెల్లి లక్ష్మయ్య లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు గంప శ్రీనివాస్, అయిత రత్నాకర్ కూడ పాల్గొంటున్నారని తెలిపారు. రాష్ట్ర, జిల్లా, మండల, స్థాయిలో వివిధ పదవులు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య నాయకులు, వైశ్య సోదరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనీ విజయవంతం చేయగలరని వారు కోరారు.

## సాయి శ్రీ తల్లిదండ్రులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**విశ్వంభర, భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన ఏడేళ్ల సాయి శ్రీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా మంగళవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆ అమ్మాయి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. చిట్యాల వ్యవసాయ కమిటీ మాజీ ఛైర్మన్ కోడారి రమేష్ యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పిన్నింటి వెంకట్ రావు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మయ్య, సీనియర్ నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ శిబిరం




**విశ్వంభర, మహేశ్వరం:** మహేశ్వరం మండలం దుబ్బచెర్ల గ్రామ పంచాయితీ కార్యాలయం డ్వాక్రా గ్రూప్ స్వయం సహాక సంఘాల మహిళలకు నాబార్డ్ సంస్థ వారి సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ శిబిరాన్ని రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత శిక్షణ శిబిరాలను డ్వాక్రా గ్రూప్ స్వయం సహాక సంఘాల మహిళల చేత 20 రోజుల పాటు ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 3:30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పట్టుదలతో నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ట్రైనింగ్ మాస్టర్ ప్రేమలత, దుబ్బచర్ల గ్రామ సంఘం అధ్యక్షురాలు రమాదేవి, గ్రామ స్వయం సహాక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్దే నా ప్రథమ కర్తవ్యం



**విశ్వంభర, కుత్బుల్లాపూర్:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో 93 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడంతో పాటు 46 కోట్లతో చేపట్టనున్న పనులపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని అధికారులు ఆదేశించారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడంలో భాగంగా నియోజకవర్గంలో చేపడుతున్న లింక్ రోడ్ల నిర్మాణ పనులలో భాగంగా భూదేవి హిల్స్ నుంచి లెనిన్ నగర్, సూరారం జంక్షన్ నుంచి మెట్కానీగూడ మీదుగా ఉషా ముల్లపూడి చౌరస్తా వరకు, స్కందానగర్ నుంచి రాజీవ్ గాంధీ నగర్ వరకు, ఫాక్స్ సాగర్ రోడ్డు, హెచ్ఆర్డిసిఎల్ తో సమన్వయం చేసుకుంటూ లింకు రోడ్డుపనులను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. చెరువుల సుందరీకరణలో భాగంగా పెద్ద చెరువు, పరికిచెరువు, ఫాక్స్ సాగర్, వెన్నెలగడ్డ చెరువులను అభివృద్ధి పరిచి హైదరాబాద్ నగరంలోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గన్ని పిక్నిక్ స్పాట్ లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. వైకుంఠ ధామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా, ఉద్యానవనంలా మాదిరి తీర్చిదిద్దాలన్నారు. వైకుంఠ ధామాల అభివృద్ధిలో భాగంగా కళావతి నగర్, భగత్ సింగ్‌నగర్, పద్మా నగర్ ఫేజ్ -2, అంబేద్కర్ నగర్, దేవేందర్ నగర్, చంద్రగిరి నగర్ ముస్లిం గ్రేవ్ యార్డ్, అయోధ్య నగర్ వైకుంఠ దామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ లుగా తీర్చిదిద్దడంతో పాటు నియోజకవర్గంలోని ప్రతిస్మశాన వాటికను అభివృద్ధి కై వ్యయ ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పనులు చేపట్టాలని, వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలలో నీరు నిలవకుండా, నాలాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువలనిర్మాణం చేపట్టాలని, యువత విద్యకే పరిమితం కాకుండా శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పార్కుల సుందరీకరణతో ఆహ్లాదకర వాతావరణాన్ని రూపొందించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలని. ఇందులో భాగంగా పార్కులలో వాకింగ్ ట్రాకులు, ఓపెన్ జిమ్ముల నిర్మాణంతోపాటు పాత పార్కుల నిర్వహణకు చర్యలు చేపట్టాలని, బాలానగర్ - నర్సాపూర్ ప్రధాన రహదారిలోని షాపూర్ నగర్ చౌరస్తా, సూరారం చౌరస్తా, కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద గల చౌరస్తాలతో పాటు గాజుల రామారం చౌరస్తా, జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ చౌరస్తాలను అభివృద్ధి పరచాలన్నారు. మహిళలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించే బతుకమ్మ పండుగలో భాగంగా బతుకమ్మ బండలో నిర్మించిన బతుకమ్మ ఘాట్ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇలాంటి బతుకమ్మ ఘాట్లను నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో వీలైనన్ని చోట్ల నిర్మించి మహిళా సోదరీమణులకు అందుబాటులో తీసుకురావాలన్నారు. రోడ్ల అభివృద్ధికై ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జలమండలి శాఖ వారు పూర్తిచేసిన డ్రైనేజీ, తాగునీటి సరఫరా పైప్లైన్ రోడ్, రోడ్లను గమనించి వాటిని గుర్తించి తక్షణమే అక్కడ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆ శాఖతో సమన్వయ పరుచుకుంటూ ముందుకు వెళ్లాలని, రోడ్ల అభివృద్ధితోనే నియోజకవర్గ అభివృద్ధి సూచిస్తుందని నియోజకవర్గంలోని ముఖ్య దారులైన జగద్గిరిగుట్ట - షాపూర్ నగర్ పైప్ లైన్ రోడ్డు విస్తరణను 80 ఫీట్లకు విస్తరించదాంతో పాటు రోడ్డులో 30 ఫీట్ల కల్వర్టు నిర్మాణానికై ప్రణాళికలు రూపొందించాలని, సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్డు, కుత్బుల్లాపూర్ గ్రామం రోడ్డు త్వరగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు, ఈఈలు లక్ష్మీ గణేష్, కిష్టప్ప, డిఈ రూపాదేవి, పాపమ్మ, శిరీష, ఏఈలు మల్లారెడ్డి, కల్యాణ్, తిరుపతి, స్వాతి, రవీందర్ పాల్గొన్నారు.

## శస్త్ర చికిత్స ల్యాబ్‌లోకి అధునాతన పరికరాలు మహేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రికి కేఎల్ఆర్ కృషి



**విశ్వంభర మహేశ్వరం:** విద్య, వైద్యం పేదలకు అందుబాటులోకి తెచ్చేందుకు ఎంతో కృషి చేస్తున్న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మరోసారి దాతృత్వం చాటుకున్నారు. మహేశ్వరం ప్రభుత్వాసుపత్రి ల్యాబ్‌కి అవసరమైన సెల్ కౌంటర్ సెమీ ఆటోమేటిక్ బయోకెమిస్ట్రీ ఎనలైజర్ ను అందించేందుకు ముందుకు వచ్చారు. కే ఎల్ ఆర్ ట్రస్టు ద్వారా ఆధునిక యంత్రా పరికరాలకు ఆర్డర్ ఇచ్చామని త్వరలోనే ఆస్పత్రికి వస్తాయని డాక్టర్ సిద్దిక్ తెలిపారు. మంచినీటి వసతితో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కేఎల్ఆర్ హామీ ఇచ్చారని విడతల వారీగా రోగులకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తామని వైద్య బృందం తెలిపిందిఏళ్లుగా బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించేందుకు పాలకులు పట్టించుకోలేదని కేఎల్ఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్య, వైద్యానికి ఎక్కువ ప్రాధాన్యత పెరిగిందన్నారు. తన మహేశ్వరం నియోజకవర్గంలో వైద్య విద్యా సదుపాయాలను పెంచేందుకు కృషి చేస్తానని కే. లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు. ఇప్పటికే లీడ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా ఏపీజే అబ్దుల్ కలాం ఆదర్శంగా విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంచేందుకు కేఎల్ఆర్ అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. అమెరికా నుంచి మహేశ్వరం ఆస్పత్రికి ఇచ్చే ఆధునిక యంత్రా పరికరాలపై ఆరా తీశారు.

## వైద్య శిబిరాన్నిసందర్శించిన డాక్టర్ విజయలక్ష్మి



**విశ్వంభర, ఫరూక్ నగర్:** మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చించోడు ఏరియాలోని సబ్ సెంటర్ మొగలిగిద్దలో స్వచ్ఛత ఈ సేవ పక్షోత్సవాలలో భాగంగా మొగలిగిద్ద గ్రామపంచాయతీలో వైద్య ఆరోగ్య శాఖ వారు, వైద్య శిబిరాన్ని ఎమ్.ఎల్.హెచ్.పి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బి విజయలక్ష్మి, ఫరూక్నగర్ మండల్ ఇన్చార్జి ఎంపీడీవో జయంత్ రెడ్డి సందర్శించారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన పేషంట్ల కు డాక్టర్ విజయలక్ష్మి బి.పి చెకప్ చేశారు. గ్రామంలో 30 సంవత్సరములు దాటిన ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరంలో బీపీ మరియు షుగర్ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఎవరైతే పరీక్షలు చేయించుకొని ప్రాథమిక దశలోని బీపీ మరియు షుగర్ ను గుర్తించుకొని వారు సరియైన మందులు వాడినట్లయితే ఎలాంటి ఇబ్బందులకు (హార్ట్ అటక్ లకు) గురికాకుండా ఉంటారని తెలియచేశారు. బి పి, షుగర్ పేషెంట్లకు తెలంగాణ ప్రభుత్వము అందరికీ ఫ్రీగా మందులు అందజేస్తుందని తెలియజేశారు. అక్కడికి వచ్చిన పేషంట్లను డాక్టర్ విజయలక్ష్మి పరిశీలించి వారికి మందులు అందజేశారు. ప్రస్తుతము వర్షాకాలంలో ఈగల వలన మరియు దోమల వలన వచ్చే వ్యాధుల బారిన పడకుండా ఇండ్లలో, ఇంటి పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలను పుట్టకుండా మరియు కుట్టకుండా, పెరగకుండా చూసుకోవాలని తెలియజేశారు. దోమల వలన మలేరియా, డెంగు మరియు చికెన్ గునియా వంటి ప్రమాదకైన వ్యాధులు సంభవిస్తాయని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో గ్రామ పంచాయితీ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందిని మరియు గ్రామంలోని బీపీ మరియు షుగర్ పేషంట్ల ను మొత్తం 42 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫరూక్నగర్ మండల్ ఇంచార్జ్ ఎంపీడీవో జయంత్ రెడ్డి, ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్ చంద్రకళ, విలేజ్ సెక్రటరీ సయ్యద్ బాషిద్, ఏఎన్ఎంలు అనురాధ, పుష్ప, ఆశాలు పాల్గొన్నారు.

## ప్రశస్తా అప్ పై ఒక రోజు శిక్షణ



**విశ్వంభర,ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో పని చేయుచున్న ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి మండల నోడల్ అధికారి (ఎంఎన్ఓ) కే.మహాదేవరెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల వివరములను "ప్రశస్తా ఆప్" ద్వారా విద్యార్థుల వివరములను నమోదుచేయాలని ఉపాధ్యాయులను కోరారు. రిసోర్స్ పర్సన్లు సిహెచ్ చిత్తరంజన్, ఐఆర్ఇ పి సిహెచ్ బాలరాజు, అన్నిపాఠశాలలను నుండి ఉపాధ్యాయులు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు



**విశ్వంభర, భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహాదేవపూర్ సిఐ రామచందర్ రావు, కాలేశ్వరం ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో కాలేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోని పుస్కుపల్లి గ్రామంలో నాలుగు సీసీ కెమెరాలను డిఎస్పి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఓపెన్ చేసారు. ఈ సందర్భంగా సిఐ, డిఎస్పి మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు వలన నేరాలు నియంత్రించవచ్చు అని, నేరస్తులను పట్టుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందని ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియచేశారు.

## పొట్టి శ్రీరాములు పేరును మార్చవద్దంటూ కలెక్టర్ కు వినతి పత్రం



**విశ్వంభర, జగిత్యాల:** జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభా ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్చవద్దని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మహిళాపూర్ లింబాద్రి మాట్లాడుతూ, 2ఆగస్టు 2024 రోజు జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని కమ్యూనిస్టు పార్టీ కోరికను పురస్కరించుకొని నిన్న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమా వేశంలో పేరు మార్పుకు ఆమోదం తెలపడం పట్ల మన రాష్ట్రంలోనే గాక ఇతర రాష్ట్రాలలో ఉన్న యావత్ ఆర్యవైశ్యులతో పాటు తెలుగు భాషాభిమానులు తీవ్రంగా ఖండిస్తున్నా రని అన్నారు. సూరవరం ప్రతాపరెడ్డి తెలంగాణకు అందించిన సేవలో చిరస్మరణీయం అందులో ఎంత మాత్రం సందేహం లేదు కానీ ప్రతాప్ రెడ్డి గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరు ను తొలగించడం భావ్యం కాదని అన్నారు. సురవరం ప్రతాపరెడ్డి జ్ఞాపకార్థం ఏదైనా కొత్త ప్రాజెక్టుకు వారి పేరు పెట్టి సముచిత రీతులు గౌరవించాలని అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని భావితరాలకు తెలియ చెప్పే విధంగా తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును యథార్థంగా ఉంచుటకు పునరాలోచన చేయాలని జగిత్యాల జిల్లా అన్ని మండలాల, పట్టణ ఆర్య వైశ్య సంఘాల తరపున జిల్లా ఆర్యవైశ్య మహాసభ తరపున విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం సమర్పించారు. ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఆర్యవైశ్య యూత్ వర్తక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే షూస్ పంపిణీ




**విశ్వంభర, కల్వకుర్తి:** ఉరుకొండ మండలంలోని పలు గ్రామాల్లో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తన సొంత ఖర్చులతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ బూట్లు సాక్స్ లను సొంత ఖర్చులతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం పంపిణీ ఆలస్యం అయినా మళ్లీ వచ్చే విద్య సంవత్సరం ప్రారంభంలోనే షూస్ లతో పాటు బ్యాగులను, వాటర్ బాటిలను అందజేస్తానని తెలిపారు. ఎన్నికలల సందర్భంగా మండలానికి ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తానని మండలంలోని అన్ని రోడ్లను బాగుపరస్తానని అన్నారు. జకినాలపల్లి తుర్కకుంటకు ఐదు కోట్లు మంజూరు అయ్యాయని త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామకోటి, సీఐ నాగార్జున, మాజీ సర్పంచులు నిఖిల్ రెడ్డి, అనిల్ రెడ్డి, ప్రభుత్వ స్కూలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాలి ఫోనిక్స్ శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్



**విశ్వంభర, చివ్వెంల:** శ్రీ చైతన్య పాఠశాల బీబీ గూడెం నందు ఐదు మండలాల డివిజన్ స్థాయి ఉపాధ్యాయులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని ఆంగ్ల భాషలు నేర్చుకోవడంలో విద్యార్థులకు ఉన్న భయాలను తొలగించాలని శిక్షణలో నేర్చుకున్న మెలకువలను తరగతి గదిలో అమలుపరచడం ద్వారా ఆంగ్ల పదజాలము, మాతృభాషలో దాని అర్థము, ఉచ్చారణ,ఫోనిక్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ విద్యార్థులకు పెంపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ విజ్ఞానంతో పాటు వినోద దాయకంగా ఉంది అనే అభిప్రాయాన్ని అందరూ వ్యక్తం చేశారు. ఇది విద్యార్థుల అభ్యసనను మెరుగుపరుస్తుందని భావి విద్యార్థులు భవిష్యత్తు అవసరాలను స్థానికంగా, దేశీయంగా అంతర్జాతీయంగా అందించగల సమర్థులు కావాలని ఆంగ్ల భాషలో ఉన్న విషయాన్ని తెలుగులో తెలుగులో ఉన్న విషయాన్ని ఆంగ్లంలోకి అనువాదం చేయగల సమర్థత రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తరగతి గది బోధనలు విప్లవాత్మకమైన మార్పులు జాలి ఫోనిక్ శిక్షణ ద్వారా వస్తుందని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి కే అశోక్, క్వాలిటీ కోఆర్డినేటర్ దేవరశెట్టి జనార్ధన్, కోర్సు కోఆర్డినేటర్ కే గోపాలరావు, జాలి ఫోనిక్స్ రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ ఎస్ వి గోమతి, హర్ష బాన్సలి అధికారులు, సిబ్బంది పాల్నొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్





**విశ్వంభర : భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా: రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన అల్లే స్వప్న ఇల్లు రెండు రోజుల క్రితం విద్యుత్ షాక్‌తో ఇల్లు మొత్తం కాలిపోయి ఇంటిలోని సామాను కూడా కాలిపోవడంతో తినడానికి తిండి కట్టుకోవడానికి బట్టలు ఉండడానికి ఇల్లు లేని పరిస్థితి నెలకొనడంతో వారి పరిస్థితి గురించి జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆదేశాల మేరకు రేగొండ మండల్ ఇంచార్జ్ ఆకుల ప్రతాప్ తిరుమలగిరి గ్రామంలోని అల్లే స్వప్న ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి నిత్యవసర సరుకులు, బట్టలు, 25 కేజీల బియ్యం మరియు 3000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమానికి వెన్నెపు రెడ్డి అర్జున్, చింత కింది రాజు, అఫ్రోజ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం చేసుకోవాలి

విశ్వంభర, భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని కోర్టు ప్రాంగణాల్లో సెప్టెంబర్ 28న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు సూచనలు చేశారు. జడ్జి మాట్లాడుతూ ప్రజలు ద్వేష భావాలను తగ్గించుకొని రాజీ మార్గాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని మనసులో నాటుకోవాలని తెలిపారు. దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పొలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. వివిధ కేసుల్లోని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్జి పేర్కొన్నారు.

## పిడుగుపాటుకు ఇద్దరు యువతులు మృతి





**విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జగ్గారం గ్రామంలో పిడుగుపాటుకు ఇద్దరు యువతులు మృతి చెందారు. సున్నం అనూష (23), కట్టం నాగశ్రీ (23) మృతి చెందగా, మడకం సీతమ్మ పరిస్థితి విషమంగా ఉంది. స్దానికులు తెలిపిన వివరాల ప్రకారం జగ్గారంలో కౌలు వ్యవసాయం చేస్తున్న రవిరాజు చేలో పనులకు వెళ్ళిన కూలీల సమీపంలో పిడుగు పడటంతో ,హుటాహుటిన సత్తుపల్లి లోని విజేత వైద్యశాల కు తరలించారు. అనూష ,నాగశ్రీ లు మృతి చెందగా , సీతమ్మని మెరుగైన వైద్యంకోసం ఖమ్మం వైద్యశాలకు తరలించారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం




**విశ్వంభర, ఆత్మకూరు(ఎం):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామంలో ఇంటింటి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా మహా యజ్ఞం జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి, బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు నాగ సత్తిరెడ్డి, బండ సోమయ్య, భూతు అధ్యక్షులు గాదానికి కృష్ణమూర్తి, వినోద్, పట్టూరు సోమయ్య, పక్కిరయ్య తదితరులు పాల్గొన్నారు.

# డెకాయిటీ కేసులో 5 గురు దొంగల అరెస్ట్

## కేసులో కీలక సమాచారం ఇచ్చిన ఆటో డ్రైవర్‌కు సన్మానం చేసిన ఎస్పీ




**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా పోలీసు కార్యలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్. ఇలాంటి కేసులు గత కొన్ని సంవత్సరాలుగా నమోదు కావడం లేదు, ఈ కేసుకు సంభందిని సైంటిఫిక్ ఆధారాలతో ముందుకు వెళ్ళి వేగంగా నింధితులను గుర్తించి కేసు ఛేదించడం జరిగినది అని భాగా పని చేసిన సిబ్బంది అందరికి ఎస్పీ ప్రశంషా పత్రాలు అందించి అభినందించడం జరిగినది. ఈ కేసు చెదనలో కోదాడ సబ్ డివిజన్ పోలీసులతో 7 బృందాలు ఏర్పాటు చేయడం జరిగినది అని ఎస్పి తెలిపారు. మేళ్లచెరువు శివారు వెల్లటూరు కాలనీ గ్రామం నందు ఈనెల 19న ఐదుగురు దొంగలు తమ్మిశెట్టి వెంకయ్య అనే బ్రిక్స్ వ్యాపారి ఇంట్లో తల్లుపు ఇనుప ప్లేట్ కట్ చేసి బలంగా పగలగొట్టి అక్రమంగా ప్రవేశించి వారి వద్ద ఉన్న ఆయుధాలతో వెంకయ్యను, ఇద్దరు కూతుర్లను బెదిరించి వారిపై ఉన్న 6.5 తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి ఆభరణాలు, రూ.50వే ల రూపాయల డబ్బు దొంగతనం చేశారు. దీనిపై ఇంటి యజమాని తమ్మిషెట్టి వెంకయ్య ఫిర్యాదు మేరకు మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ నందు నేరం సంఖ్య 165/2024, సెక్షన్ 310(2), 333, 127(2) భారతీయ న్యాయ సంహిత చట్టం ప్రకారం దేకాయిటి దొంగతనం కేసు నమోదు చేసి విచారణ చేయడం జరిగినది. జిల్లా ఎస్పీ, అధనపు ఎస్పీ, కోదాడ డిఎస్‌పి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. దొంగల కోసం అధనపు ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, ఆద్వర్యంలో 7 పోలీసు బృందాలు ఏర్పాటు చేయడం జరిగినది. కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, తన సిబ్బందితో అనంతగిరి పోలీసు స్టేషన్ పరిధిలో ఖమ్మం వెళ్ళే జాతీయ రహదారి 365 పై శాంతినగర్ వద్ద మంగళవారం ఉదయం వాహనాలు తనిఖీ చేయుచుండగా అనుమానంగా వస్తున్న ఇన్నోవా కారును గుర్తించి తనిఖీ చేసి కారులో కూర్చున్న 5 గురు వ్యక్తుల ను గుర్తిచారు. వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఏ1 వేమవరపు నాగరాజు, ఏ3 వేమవరపు పుల్లారావు, ఏ4 బిక్షాలు, నల్గొండ జిల్లాకు చెందిన ఏ2 రమావత్ మాత్రు, నాగూర్ కర్నూల్ జిల్లాకు చెందిన ఏ5 చిక్కల అంజనేయులు లను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగినది. విచారణ లో భాగంగా వీరు మేళ్లచెరువు శివారు వెల్లటూరు గ్రామంలో బ్రిక్స్ వ్యాపారి ఇంట్లో కత్తులతో బెదిరించి దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించడం జరిగినది. వీరి నుండి రూ.1,62,250/- రూపాయల విలువగల 6.5 తులాల బంగారం అభరణాలు,రూ.12000/- వేయిల విలువగల 30 తులాల వెండి, రూ.38250/- రూపాయల డబ్బు, నేరానికి ఉపయోగించిన రూ.3,50,000/- విలువగల ఇన్నోవా కారు,రూ.75,000/- విలువ 5 మొబైల్స్, దొంగతనానికి ఉపయోగించిన 5 కత్తులు, 2 జతల చేతి గ్లౌజులు, మాస్క్ లు సీజ్ చేయడం జరిగినది. కేసులో భాగా పని చేసిన అధనపు ఎస్పీ నాగేశ్వర రావు, కోదాడ డిఎస్‌పి శ్రీధర్ రెడ్డి, సీఐ రజిత రెడ్డి, మేళ్లచెరువు ఎస్ పరమేష్, అనంతగిరి ఎస్ నవీన్, కోదాడ రూరల్ ఎస్ అనిల్ రెడ్డి, చింతలపాలెం ఎస్ సైది రెడ్డి, సిసిఎస్ సిబ్బందిని, ఐటీ సెల్ సిబ్బందిని, సబ్ డివిజన్ టెక్నికల్ టీం సిబ్బందిని సమాచారం గారు అభినందినచి రివార్డ్స్ అందించారు. ఈ ప్రెస్ మీట్ నందు ఎస్పీ తోపాటుగా జిల్లా అధనపు నాగేశ్వరరావు, కోదాడ డిఎస్‌పి శ్రీధర్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, మేళ్ళచెరువు ఎస్ పరమేష్, అనంతగిరి ఎస్ నవీన్, కోదాడ రూరల్ ఎస్ అనిల్ రెడ్డి, టెక్నికల్ టీం సిబ్బంది ఉన్నారు.

# మనోభావాలు దెబ్బతీశారు

**తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యత జగన్‌కు లేదా..?**

**మతం వారైనా ఇతరులను చులకన చేయొద్దు**

**ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు**



**విశ్వంభర, అమరావతి:** గత ఐదేళ్లలో దేవాలయాల్లో జరిగిన ఘటనల పట్ల జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా ప్రవర్తించి భక్తుల మనోభావాలను దెబ్బతీసిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సుదీర్ఘ పోస్టు పెట్టారు. జగన్ దేవుడిని దర్శిం చుకోవచ్చని.. అయితే, ఆయనకు వెంకటేశ్వర స్వామిపై నమ్మకం ఉందా.. లేదా.. అనేది ముఖ్యం అన్నారు. నమ్మకం ఉంటే అన్యమత స్థులు సాంప్రదాయం ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాలి కదా..అని ప్రశ్నిం చారు. డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యత జగన్‌కు లేదా.. అని నిలదీశారు. 'వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి దేవుడిని దర్శించుకోవచ్చు. అయితే ఆయ నకు వేంకటేశ్వర స్వామిపై నమ్మకం ఉందా.. లేదా.. అనేది ముఖ్యం. నమ్మకం ఉంటే అన్యమతస్థులు సాంప్రదాయం ప్రకారం డిక్లరేషన్ ఇవ్వాలి. డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యత ఆయనకు లేదా.. ఆ సాంప్ర దాయాన్ని గౌరవించకపోతే తిరుమల ఎందుకు వెళ్లాలి.. అధికారం ఇచ్చింది ముఖ్యమంత్రిగా కానీ సాంప్రదాయాలకు విరుద్ధంగా పని చేయ మని కాదు. అది అడిగితే బూతులు తిట్టారు. వైసీపీ హయాంలో దేవాలయాల్లో జరిగిన ఘటనల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఆంజనేయ స్వామికి చెయ్యి నరికేస్తే ఏమైంది బొమ్మే కదా.. అన్నారు. హనుమం తుడు బొమ్మా.. వెంకటేశ్వరస్వామి బొమ్మా రాములవారి తల తీసేస్తే ఏముంది ఇంకో విగ్రహం పెట్టుకోవచ్చు కదా? అన్నారు. రథం కాలిపోతే.. ఏముందీ తేనెటీగలు వచ్చాయి అన్నారు. తిరుమల పోటులో అగ్ని ప్రమాదం జరిగితే ఏమౌతుంది అని అడిగారు. ఇలా నిర్లక్ష్యంగా ప్రవర్తించి భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. భగవంతుడికి అందరం క్షమాపణ చెప్పాలి. ఇక భగవంతుడే చూసు కుంటాడు. ఏ మతమైె నా సరే కానీ, వేరే వారి ని చులకనగా చూడటం కరెక్టు కాదు. అపచారం చేసి అబద్ధాలను నిజా లుగా చేయాలని చూడటం స్వామి ద్రోహం' అని చంద్రబాబు అన్నారు.

**అనంతపురం జిల్లాలో రథం తగులబెట్టిన ఘటనపై సీఎం చంద్రబాబు ఆగ్రహం**

మంగళవారం వేకువజామున అనంతపురం జిల్లా కనేకల్ మండలం హనకనహాళ్ వద్ద రామాలయంలో రథాన్ని దుండగులు దగ్ధం చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రథం దగ్ధం ఘటనను ఖండించిన ఆయన, ఇది మన సంస్కృతి, విలువలపై జరిగిన దాడిగా పేర్కొన్నారు. ఇలాంటి అపవిత్రమైన చర్యలను సహిం చేది లేదని స్పష్టం చేశారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని వదిలి పెట్టేది లేదని, వారిని చట్టం ముందు నిలబెడతామని అన్నారు. రథం దగ్ధం ఘటనపై విచారణను స్వయంగా తానే పర్యవేక్షిస్తానని సీఎం చంద్రబాబు వెల్లడించారు. వీలైనంత త్వరగా నిందితులపై చర్యలు ఉండే లా చూస్తానని పేర్కొన్నారు.వెంటనే స్థలానికి వెళ్లాలని చంద్ర బాబు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులను ఆదేశించారు. వెంటనే దర్యాప్తు ఆరంభించి, రథం తగులబెట్టిన వారిని పట్టుకోవాలని నిర్దేశించారు.

## అక్టోబరు 15 నుంచి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**విశ్వంభర, ఇల్లెందు:** ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అక్టోబరు 15 నుంచి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపడతామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఇందుకు వారం రోజుల్లో విధివిధానాలను రూపొందిస్తామని పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మహబూబాబాద్? ఎంపీ బలరాంనాయక్?తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష జరిగింది. ఈ సమీక్షలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడారు. పూర్తయిన రెండు పడక గదుల ఇళ్లను అర్హులకు అందించే అంశంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్టోబరు 2 నుంచి అర్హులకు రేషన్? కార్డులు, హెల్త్?కార్డులు పంపిణీ ప్రక్రియ చేయనున్నట్లు తెలిపారు. ఇల్లెందు నియోజకవర్గంలో వర్షాలకు దెబ్బతిన్న రహదారుల వివరాలను అధికారులు ఇంకా ఇవ్వలేదని ఆగ్రహించారు. వెంటనే వర్షాలకు దెబ్బతిన్న రహదారుల వివరాలను, వాటి ప్రతిపాదనలు వెంటనే పంపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. అటవీశాఖ అభ్యంతరాలతో అసంపూర్తిగా ఉన్న రహదారులను గుర్తించి ఆయా జిల్లాల కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లాలని అటవీశాఖ అధికారులు మంత్రి సూచనలు చేశారు. ఏజెన్సీ వాసులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టీజీఐడీసీ ఛైర్మన్? మువ్వా విజయబాబు, భద్రాద్రి, మహబూబాబాద్? జిల్లా కలెక్టర్లు జితేశ్? వి పాటిల్?, అద్వైత్?కుమార్? సింగ్? తదితరులు పాల్గొన్నారు. **లబ్ధిదారుల ఎంపికే సవాల్ :** ఒక్కో ఏడాదికి 4.50 లక్షల ఇళ్లు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ లెక్కన ఐదేళ్లలో 22.50 లక్షల ఇళ్లు నిర్మించేందుకు అవకాశం ఉంది. కానీ వచ్చిన అర్జీలే 82.82 లక్షలుగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో వడపోత సవాల్?గా మారింది. ఈ క్రమంలో అధికారులు జాగ్రత్త పడ్డారు. ప్రభుత్వం సూచనల మేరకు ముందడుగు వేయాలని భావించారు. అధ్యయనానికి బృందాలు : రాష్ట్రం ప్రభుత్వం పేదల సొంత ఇంటి కలను నెరవేర్చాలని ఇందిరమ్మ హౌసింగ్? స్కీమ్?ను ప్రారంభించింది. ఈ పథకం అమలు చేసేందుకు వివిధ రాష్ట్రాలకు గృహ నిర్మాణ పథకాల విధివిధానాలను అధ్యయనం చేసేందుకు ఓ బృందాన్ని పంపిన విషయం తెలిసిందే. ఇందుకు తెలంగాణ సర్కార్? ఇచ్చిన ఆమోదం మేరకే ఆంధ్రప్రదేశ్? వంటి రాష్ట్రాలకు ఆ బృందం వెళ్లింది. వారు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఇందిరమ్మ ఇళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఎంతో పకడ్బందీగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని అమలు చేయనున్నారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ మాతో టచ్‌లో ఉన్నారు

### రెండు మంత్రి పదవులిస్తే అంతా కాంగ్రెస్‌లోకి వస్తామన్నారు

### మైనంపల్లి హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు

**విశ్వంభర, హైదరాబాద్:** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారనీ, రెండు మంత్రి పదవులు ఇస్తే ఆ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలందరూ కాంగ్రెస్?లోకి వస్తానన్నారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అధినేతపై ఆ పార్టీ ఎమ్మెల్యేల్లో నమ్మకం లేదన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ పరిధిలోని గోమారంలో జరిగిన చిన్న ఘటనను హరీశ్ రావు రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ఒక్కసారి గేట్లు తెరిస్తేనే మీరు తట్టుకోలేకపోయారని ఇక పూర్తిగా తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని పేర్కొన్నారు. కేటీఆర్, హరీశ్ రావు కావాలనే కాంగ్రెస్?పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇక నుంచి వాళ్లే తమ టార్గెట్ అన్నారు. తమ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ వాళ్లవి క్రిమినల్ మైండ్లు అని, విద్యుత్ అధికారులు కొందరు వాళ్లకి సహకరిస్తూ రైతులకు కరెంటు కోతలు విధిస్తున్నారని అన్నారు. అధికారులు సస్పెండ్ కాక తప్పదని హెచ్చరించారు.

## కూలీలపై పిడుగుపడి ఇద్దరు మృతి మరో ఆరుగురి పరిస్థితి విషమం

**విశ్వంభర, కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పిడుగుపడి ఇద్దరు కూలీలు మృతి చెందగా, మరో ఆరుగురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జగ్గారంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కూలీలు వ్యవసాయ పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా ఇంతలోనే పిడుగు రూపంలో మృత్యువు ముంచుకొచ్చింది. పిడుగుపాటుకు గురై ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఆరుగురు కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఒకేసారి ఇద్దరు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## గిరిజన రీజనల్ కో ఆర్డినేటర్ ఆర్.సీ.సీ కార్యాలయం మహబూబాబాద్‌లోనే



**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా లోని గిరిజన రీజనల్ కో ఆర్డినేటర్ (ఆర్.సీ.ఓ) కార్యాలయం ములుగుకు తరలిస్తున్నారు అని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు తప్పుడు ప్రచారాలు నమ్మద్దు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ములుగులో సబ్ RCO కార్యాలయం ఏర్పాటు చేస్తున్నాం సబ్ ఆర్.సీ.ఓ కార్యాలయం ఏర్పాటు తో ఇటు భూపాలపల్లిజిల్లా తో పాటు, ములుగు ప్రాంతాల ప్రజలకు ఉపయోగ పడుతుంది. కొంత మంది వ్యక్తులు పని కట్టుకొని మహబూబాబాద్ నుండి ఆర్.సీ.ఓ కార్యాలయంను ములుగుతీసుకుపోతున్నారని తప్పుడు ప్రచా రాలు చేస్తున్నారు. ప్రజలెవ్వరు ఇది నమ్మవద్దు అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులనుఅందుబాటులోకి తీసుకురావడం కోసం నా ప్రయత్నం ఉంటుంది. అంతే తప్ప వేరే కాదని అభివృద్ధి విషయములో ములుగు జిల్లా నే కాకుండా మహబూబాబాద్ మరియు రాష్ట్ర అభివృద్ధిలో నేను పాలుపంచుకుంటానని మంత్రి వర్యులు సీతక్క అన్నారు.

## ఈజీఎస్ రికార్డులు సక్రమంగా నమోదు చేయాలి

### ఏజీ ఆడిటర్ మాలకొండయ్య




**విశ్వంభర, పెద్దశంకరంపేట:** ఉపాధిహామీ పథకంలో రికార్డులను సక్రమంగా నమోదు చేయాలని ఉపాధి హామీ కేంద్ర ఆడిటింగ్ జనరల్ మాలకొండయ్య అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, టిఎలు, ఫీల్డ్‌సిస్టెంట్లు, ఈజిఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పనుల నిర్వా హణ, ఏడు రకాల రిజిస్టర్స్ నిర్వాహణ, ఈజిఎస్ క్యాష్ బుక్ నిర్వాహణ సక్రమంగా చేపట్టాలని, పనుల నిర్వాహణలో నిర్లక్ష్యం వహించవద్దని ఆయన సూచించారు. ఆడిటర్లు శ్రీనివాస్, వంశీక్రిష్ణ. ముజీద్. మన్సార్ అలీ, ఎంపీడీఓ రఫీఖ్‌ఉన్నీసా, ఎంపీఓ విఠల్రెడ్డి, ఈజిఎస్ ఏపిఓ నవాజుద్దిన్ తదితరులున్నారు.

## ఎస్సై చొరవతో రహదారి మరమ్మత్తు



**విశ్వంభర, పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట అంబేద్కర్ చౌక్ నుంచి నారాయణఖేడ్ వెళ్లే రహదారిలో గుంతలు ఏర్పడి వాహన చోదకులు తీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్ అండ్ బి అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడంతో ప్రజల ఇబ్బందులను గుర్తించిన పేట ఎస్ఐ శంకర్ చోరువ తీసుకొని కుంతలు పడిన రహదారిని మరమతు చేయించారు. రహదారి నిమరమ్మతుచేయించడంతో పట్టణప్రజలు వాహనచోటుకులుఎస్సైని అభినందించారు.

## మూసీ అభివృద్ధి ప్రాజెక్టులో నిర్వాసితులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు



**విశ్వంభర, హైదరాబాద్:** మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు నిర్వాసితులకు డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో 16,002 ఇళ్లను కేటాయిస్తూ జీవో ఇచ్చింది. మూసీ రివర్ బెడ్, బఫర్ జోన్‌లో ఉన్న నిర్మాణాలను తొలగించి, నిర్వాసితులకు పునరావాసం కింద వీటిని ఇవ్వనున్నారు. ఇప్పటికే నిర్వహించిన సర్వే ప్రకారం 10,200 మంది నిర్వాసితులు కానున్నట్లు అధికారులు గుర్తించారు. ముందుగా మూసీ రివర్ బెడ్‌లో ఉన్న 1600 నిర్మాణాలను తొలగించి అక్కడ ఉన్న వారిని తరలిస్తారు. మూసీ బఫర్ జోన్‌లో నివసిస్తున్న వారికి భూసేకరణ, పునరావాస చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్మాణ ఖర్చులతో పాటు పట్టా ఉంటే భూమి విలువను చెల్లించడంతో పాటు డబుల్ బెడ్ రూం ఇంటిని ఇవ్వనున్నారు. నిర్వాసితులను సంప్రదించి పునరావాసం కల్పించే ప్రక్రియను కలెక్టర్లు బుధవారం ప్రారంభించనున్నారు. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో అధికారుల బృందాలు బుధవారం ఇంటింటికి వెళ్లి అక్కడున్న ప్రజలకు, ఎక్కడెక్కడ డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించారో వివరిస్తారు.

## మండల మహిళా సమాఖ్య సమావేశం



**విశ్వంభర, షాద్ నగర్:** మండల సమాఖ్య అధ్యక్షురాలు అనురాధ ఆద్వర్యంలో మంగళవారం షాద్ నగర్ నియోజక వర్గ స్థాయి సిబ్బంది మీటింగ్ ఫరూక్ నగర్ మండల మహిళా సమాఖ్య నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి పథక సంచాలకులు శ్రీలత ఎస్ఈఆర్పి కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రామ్ లో బాగముగా గ్రామ స్థాయి లో స్వయం సహాయక సంఘాలలో ఉన్న ప్రతి మహిళాకు అదనపు ఆదాయం పొందే విదంగా వారికి నూతన జీవనోపాధులను కల్పించి బ్యాంక్ లు, స్త్రీనిధి, (సిఐఎఫ్) ద్వారా ఋణాలు ఇప్పించి వారి జీవనోపాధులను మెరుగుపరచలని చూచించినారు. మరియు స్వచ్ఛత హి సేవ కార్యక్రమములో బాగముగా ఫరూఖ్ నగర్ మండల మహిళా సమాఖ్య కార్యాలయం ఆవరణలో అందరు సిబ్బందితో కలిసి మొక్కలు నాటినారు. స్వయం సహాయక సంఘాల బయట ఉన్న మహిళాలను సంఘాలుగా ఏర్పాటు చేయుటకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అదనపు పథక సంచాలకులు శ్రీ సూర్య రావు మరియు జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు స్వర్ణ లత సంస్థాగత నిర్మాణాలు , శ్రీ బాల్ రాజ్ ఆర్థిక చేకూర్పు ,విశాల్ రావు నాన్ ఫార్మ్ మరియు షాద్ నగర్ (ఏపిఎం) నగేష్, సిబ్బంది షాద్ నగర్ నియోజక వర్గంలోని ఫరూఖ్ నగర్, కేశంపేట, కొత్తూర్, కొందుర్గ్ , చౌదరిగూడ, నందిగామ మండలాల (ఏపిఎం) లు, సిసిలు హాజరయ్యారు.

## యువత కోసం మేము సైతం

### విద్యార్థుల చైతన్యం కోసం నైపుణ్య శిక్షణ కార్యక్రమం

**విశ్వంభర, షాద్ నగర్:** షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్‌లో విద్యార్థుల కోసం నిర్వహించిన యువత కోసం మేము సైతం అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పిల్లల కోసం వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం శుభ పరిణామం అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకై శిక్షణ నైపుణ్య కార్యక్రమాలను విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన శిక్షకుడు సేవక్ కుమార్ మరియు నిర్వాహకులు పెంటన్న, కె కె కృష్ణ, దర్శన్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, అక్రమ్, అందెమోహన్ మరియు యువకులు శ్రీను, రాజు, అశోక్, ఆకాష్, బుగ్గారెడ్డి హాస్పిటల్ ఉద్యోగస్తులు, అన్ని పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో భారీ వర్షం

*** జలమయమైన రహదారులు**

*** మరో నాలుగు రోజుల పాటు వానలు**

**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది . సుచిత్ర, గుండ్లపోచంపల్లి, బహదూర్‌పల్లి, సూరారం, కొంపల్లి, చింతల్, కండ్లకోయ, కృష్ణాపూర్, దుండిగల్, గాగిల్లాపూర్, గౌడవల్లి, మునీరాబాద్, డబిల్‌పూర్‌లలో ఒక్కసారిగా కురిసిన వర్షంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షానికి ఈదురుగాలులు కూడా తోడయ్యాయి. ఫలితంగా పలుచోట్ల చెట్లు కూలిపోయాయి. ముందే సమాచారం ఉన్న జీహెచ్ఎంసీ సిబ్బంది, డీఆర్ ఎఫ్ సిబ్బంది రహదారులకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించే పనిలో ఉన్నారు. పలుచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా, పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితులను చక్కదిద్దుతున్నారు.

అకస్మాత్తుగా కురిసిన భారీవర్షం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, బోరబండ, ఈఎస్ఐ, మియాపూర్, చందానగర్, లింగంపల్లిలో ఇంటికి వెళ్లే వారికి ఇబ్బందులకు గురిచేసింది. అటు కొండాపూర్, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గంతో పాటు రామంతపూర్, ఉప్పల్, పెద్దఅంబర్‌పేట, హయత్‌నగర్ ప్రాంతాల్లో వర్షం పడింది. ఫలితంగా ఈ ప్రాంతాల్లో రహదారులపై వర్షపు నీరు భారీగా నిలిచిపోయింది. ట్రాఫిక్‌లో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. స్కూళ్లు, కాలేజీలు, ఆఫీసులు వదిలే సమయంలో కావడంతో రోడ్లపై రద్దీ పెరిగిపోయింది.

ఇదిలా ఉండగా రాష్ట్రంలో రానున్న 4 రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం గంటకు 40 నుంచి 50 కి.మీ, గురువారం 30 నుంచి 40 కి.మీ వేగంతో అక్కడక్కడ గాలులు వీచే అవకాశం ఉందని ప్రకటించింది. మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఉత్తరాంధ్ర దక్షిణ ఒడిశా తీరం వద్ద పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దాని పరిసర వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని పేర్కొంది. ఉక్కపోత నుంచి ఉపశమనం : యాదాద్రి ఆలయ పరిసర ప్రాంతాలతో పాటు యాదగిరిగుట్టలో సుమారు 2 గంటల పాటు ఓ మోస్తరు వర్షం కురిసింది. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా పలు మండలాల్లోనూ వాన పడగా, లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. వాగులు, కుంటలు జలకళ సంతరించుకున్నాయి. మరోవైపు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరైన ప్రజలు ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో ఊపిరి పీల్చుకున్నారు.

కరీంనగర్‌లో కురిసిన భారీ వర్షానికి నగర ప్రజలకు ఉపశమనం లభించింది. గత వారం రోజులుగా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పట్టణ ప్రజలకు, ఈరోజు కురిసిన భారీ వర్షంతో ఉపశమనం లభించింది. గత రెండు రోజులుగా వాతావరణంలో మార్పులు రావడంతో పట్టణంలో చల్లదనం నెలకొంది. గంటసేపు కురిసిన భారీ వర్షానికి మురుగు కాలువలు పొంగిపొర్లాయి.

**హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్తున్న**

# విమానంలో సాంకేతిక లోపం..

**శంషాబాద్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్**



**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్తున్న విమానానికి పెను ముప్పు తప్పింది. శంషాబాద్ నుంచి తిరుపతి బయల్దేరిన విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. ఆంధ్రప్రదేశ్‌లోని వైఎస్సార్ జిల్లా ఒంటిమిట్ట సమీపంలో ఉండగా సాంకేతిక సమస్యను గుర్తించిన పైలట్.. వెంటనే విషయాన్ని ఏటీసీ సెంటర్‌కు తెలియజేశారు. అత్యవసర ల్యాండింగ్‌కు అనుమతి కోరారు. ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అధికారులు అనుమతి ఇవ్వడంతో ఒంటిమిట్ట నుంచి తిరిగివచ్చింది. విమానంలో ప్రయాణికులంతా క్షేమంగా ఉన్నారని సిబ్బంది వెల్లడించారు. విమానంలో మొత్తం 66 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిపారు.

**ఏపీ మహిళా కమిషన్ చైర్మన్**

# గజ్జెల లక్ష్మికి ఉద్వాసన

**పదవీ కాలం ముగియడంతో తొలగించాలని ప్రభుత్వం ఆదేశాలు**

**నోటీసులివ్వడంతో పదవికి రాజీనామా**

**విశ్వంభర, అమరావతి :** ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ గజ్జెల లక్ష్మికి కూటమి ప్రభుత్వం ఉద్వాసన పలికింది. ఆమె పదవి కాలం ఆగస్టులోనే ముగియడంతో వెంటనే తొలగించాలని ఏపీ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం సంబంధిత శాఖకు ఆదేశాలు ఇస్తూ సోమవారం ప్రభుత్వం నోటీసులు ఇవ్వడంతో చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్టు మంగళవారం గజ్జెల లక్ష్మి ప్రకటించారు. 2026 మార్చి 15 వరరకు ఆమె పదవీకాలం ఉన్నా అర్ధాంతరంగా తొలగించడాన్ని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పదవి నుంచి తొలగించడంపై న్యాయ పోరాటం చేస్తానని ఆమె వెల్లడించారు. వాసిరెడ్డి పద్మ రాజీనామాతో ఖాళీ అయిన స్థానంలో ఈ ఏడాది మార్చిలో గజ్జెల వెంకట లక్ష్మిని అప్పటి వైసీపీ ప్రభుత్వం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆమెను ఎన్నికలకు రెండు నెలల ముందు ఏపీ మహిళా కమిషన్ చైర్మన్‌గా నియమించారు. మరోవైపు ముంబై నటి కాదంబరి జత్వాని వ్యవహారంలో గజ్జెల లక్ష్మి ఇటీవల చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. ఆమె ముంబైకి చెందిన వ్యక్తి కావటంతో మహారాష్ట్ర మహిళా కమిషన్‌ను ఆశ్రయించాలంటూ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి. టీడీపీ నేతలు కూడా ఈ వ్యాఖ్యలపై మండిపడ్డారు.



# సనాతన ధర్మం జోలికి రావొద్దు

**విశ్వంభర, విజయవాడ:** సనాతన ధర్మం జోలికి రావద్దంటూ వైసీపీ నేతలను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో అపవిత్రం జరిగిందంటే చాలా ఆవేదన కలుగుతోందని చెప్పారు. వైసీపీ నేతలు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి నిన్న తిరుమలలో హైడ్రామా చేశారని దుయ్యబట్టారు. విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గగుడిలో ఆలయ మెట్లను ఈరోజు పవన్ శుభ్రం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో గతంలో టీటీడీ ఛైర్మన్ గా పని చేసిన వైవీ సుబ్బారెడ్డి విచారణ ఎదుర్కోవాల్సిందేనని పవన్ చెప్పారు. గతంలో టీటీడీ ఈవోగా పని చేసిన ధర్మారెడ్డి ఎక్కడున్నారో కూడా తెలియడం లేదని విమర్శించారు. లడ్డూ అంశంపై వైసీపీ నేత పొన్నవోలు సుధాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పొగరుగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తప్పు జరిగితే ఒప్పుకోవాలని... లేకపోతే సంబంధం లేదని చెప్పాలని అన్నారు. ధర్మాన్ని కాపాడే బాధ్యత మీమీద లేదా? అని ప్రశ్నించారు. సినీ నటుడు ప్రకాశ్ రాజ్ తన గురించి మాట్లాడారని... ఏం జరిగిందో తెలుసుకుని ఆయన మాట్లాడాలని పవన్ అన్నారు. తాను అన్ని మతాలను గౌరవిస్తానని, ఏ మతాన్ని విమర్శించనని చెప్పారు. సనాతన ధర్మంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తప్పు జరిగితే మాట్లాడొద్దా? అని ప్రశ్నించారు. సెక్యులరిజం అంటే టూ వే అని... వన్ వే కాదని చెప్పారు. ఇష్టం వచ్చినట్టు మాట్లాడొద్దని ప్రకాశ్ రాజ్ ను హెచ్చరించారు.తమిళ హీరో



కార్తీ కొత్త సినిమా 'సత్యం సుందరం' ప్రీ రిలీజ్ ఈవెంట్ లో లడ్డూలపై జోకులు పేలడం పట్ల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూను ఉద్దేశించి కార్తీ చేసిన వ్యాఖ్యలను ఖండించారు.

వివరాల్లోకి వెళితే... హీరో కార్తీ తాజా చిత్రం 'సత్యం సుందరం' ప్రీరిలీజ్ ఈవెంట్ నిన్న హైదరాబాద్ లో జరిగింది. ఈ ఈవెంట్ లో... 'లడ్డూ కావాలా నాయనా' అని కార్తీని యాంకర్ ప్రశ్నించింది. దీనికి సమాధానంగా ఇప్పుడు లడ్డూ గురించి వద్దు... అది చాలా సెన్సిటివ్ మ్యాటర్ అని కార్తీ చెప్పారు. 'మీకోసం మోతిచూర్ లడ్డూ తెప్పిస్తాం' అని యాంకర్ అడగడంతో... ఇప్పుడు లడ్డూ గురించి వద్దు అని కార్తీ నవ్వుతూ అన్నారు. ఈ సందర్భంగా అక్కడ నవ్వులు విరబూశాయి. ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా వాళ్లు మాట్లాడేటప్పుడు సనాతన ధర్మానికి మద్దతుగా మాట్లాడాలని... లేకపోతే నోరు మూసుకుని కూర్చోవాలని అన్నారు. లడ్డూ మీద నిన్న ఒక సినిమా ఫంక్షన్ లో జోకులేశారని... అలాంటి మాటలు మాట్లాడే ప్రయత్నం చేయొద్దని హెచ్చరించారు. మీమీద తనకు గౌరవం ఉందని... మీ నటన తనకు నచ్చుతుందని చెప్పిన పవన్... ఒక మాట మాట్లాడే ముందు వెయ్యిసార్లు ఆలోచించుకోవాలని అన్నారు. సినీ ప్రేక్షకులు కూడా సనాతనధర్మాన్ని గౌరవించాలని... మీరు అభిమానించే హీరోలకంటే ధర్మం గొప్పదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు.

**పవన్ ప్రాయశ్చిత్త దీక్ష**

తిరుమల లడ్డూ కల్తీపై క్షమించమంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్నారు. ఇందులో భాగంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గ ఆలయంలో ఆయన శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ అధికారులు పవన్‌కు స్వాగతం పలికారు. తర్వాత ఆలయం వద్ద మెట్లను ఆయన శుభ్రం చేశారు.

తిరుమల లడ్డూ అపవిత్రమైందన్న వార్తల మధ్య.. మొదట్లోనే తప్పును గుర్తించలేకపోయాను క్షమించు స్వామీ అంటూ పవన్ కల్యాణ్ దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. 11 రోజుల దీక్ష తర్వాత తిరుమల శ్రీవారిని దర్శించుకుని దీక్షను విరమించనున్నారు. ఇందులో భాగంగా వచ్చే నెల 1న అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమలకు చేరుకుంటారు. 2వ తేదీన శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రాయశ్చిత దీక్ష విరమిస్తారు. అక్టోబర్ 3న తిరుపతిలో వారాహి సభ నిర్వహించనున్నారు.

# అంతరిక్ష పరిశోధనల్లో పోటీ వద్దు: రాకేశ్ శర్మ

**బెంగుళూరు:** అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారతీయుడిగా రాకేశ్ శర్మ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. రష్యాకు చెందిన సోయేజ్ టీ11 వ్యోమనౌక ద్వారా ఆయన సాల్‌యుట్ 7 స్పేస్ స్టేషన్‌కు వెళ్లారు. 1982 ఏప్రిల్‌లో ఆయన ఆ ట్రిప్ చేశారు. 8 రోజులు అంతరిక్షంలో ఉన్న రాకేశ్ శర్మ.. ఆ స్పేస్ నుంచి భారత్‌ను ఫోటో తీశాడు. భారరహిత స్థితిలో శరీరంపై ఎటువంటి ప్రభావం పడుతుందన్న కోణంలో యోగా ఎక్స్‌సైజుల ద్వారా స్టడీ కూడా చేశాడు.

భారత వైమానిక దళానికి చెందిన రాకేశ్ శర్మతో పాటు మరో పైలెట్ రావిష్ మల్హోత్రా కూడా రష్యాలో శిక్షణకు ఎంపికయ్యారు. కానీ రాకేశ్ శర్మ మాత్రమే నింగిలోకి వెళ్లారు. ప్రస్తుతం తమిళనాడులోని కూనూరులో ఆయన నివాసం ఉంటున్నారు. ఇటీవల ఓ మీడియా సంస్థకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. దాంట్లో అనేక అంశాలపై ఆయన అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

శిక్షణ కోసం రష్యా వెళ్లిన సమయంలో.. ఆ దేశ భాష అర్థం కాలేదన్నారు. కానీ శిక్షణ కొనసాగుతున్నా కొద్దీ.. రష్యన్ భాషపై పట్టు వచ్చిందన్నారు. ఇక రష్యాలో ఉన్న అతిశీతల వాతావరణాన్ని తట్టుకోవడం కూడా కష్టమైందేనన్నారు. వింటర్ సీజన్‌లో మైనస్ 30 ఉష్ణోగ్రతలో గడపాల్సి వచ్చినట్లు చెప్పారు. సాల్‌యుట్ 7 స్పేస్ స్టేషన్ 1971లో తొలిసారి లాంచ్ చేశారు. 1991 వరకు ఆ స్పేస్ స్టేషన్ ఉన్నది. 1982లో రాకేశ్ శర్మ ఆ స్టేషన్‌లో భూమి చుట్టూ రౌండేశారు.

అంతరిక్షంలోకి వెళ్లి.. కిందకు చూస్తూ.. భూమి మీద హద్దులు ఏమీ కనిపించవని రాకేశ్ శర్మ తన ఇంటర్వ్యూలో ఓ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాలు అంతరిక్ష పరిశోధనల్లో కలిసికట్టుగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. అన్ని దేశాలు కలిసి రోదసి పరిశోధనలు చేస్తే, భూమి మీద సమస్యలు ఉండవన్నారు. సంపద అందరికీ సమానంగా అందకపోవడం వల్లే భూమి మీద సమస్యలు వస్తున్నాయని, ఒకవేళ స్పేస్ ప్రోగ్రాముల్లో దేశాలు పోటీపడితే, ఇలాంటి సమస్యలు అంతరిక్షంలో కూడా వస్తాయన్నారు.

హీలియంతో పాటు అరుదైన కొన్ని ఖనిజాలు భూమి మీద అంతరిస్తున్నాయని, వాటి కోసం అంతరిక్షంలోని ఆస్టరాయిడ్స్‌పై భవిష్యత్తులో మైనింగ్ జరిగే అవకాశాలు ఉన్నట్లు శర్మ అంచనా వేశారు. జాతీయ జెండాలను ధరించి అంతరిక్షానికి



వెళ్తే, అప్పుడు సమస్యలు అక్కడ కూడా వస్తాయన్నారు. అందుకే స్పేస్ పరిశోధనల్లో కలిసికట్టుగా ఉండాలన్నారు. ఒకవేళ ప్రపంచ దేశాలన్నీ కలిసి అంతరిక్ష పరిశోధనలు చేపడితే, అక్కడ ఉన్న వనరుల్ని భూమికి తీసుకువస్తే, అప్పుడు భూమిపై సమస్యలు తొలిగిపోతాయన్నారు. లేదంటే భూమి మీద ఉన్న పరిస్థితులే అక్కడ కూడా తయారవుతాయన్నారు.

శాటిలైట్ టెక్నాలజీలో ఇండియా మంచి స్థితిలో ఉన్నదని, అంతరిక్షంలో ఎక్కువ కాలం మనుషులు జీవించవచ్చు అన్న సమాచారం రష్యా వద్ద ఉన్నదని, అమెరికా వద్ద అత్యాధునిక టెక్నాలజీ ఉన్నదని రాకేశ్ శర్మ తెలిపారు. భారతీయుడిగానో, రష్యన్‌గానో, చైనీస్, అమెరికా పౌరుడిగానో స్పేస్‌లోకి వెళ్లవద్దు అని, భూమి నుంచి వెళ్లిన మనుషులుగా అంతరిక్షానికి వెళ్లాలని, అలాంటి మార్పు రావాలని, ఎందుకంటే భూమి నుంచి వేల కిలోమీటర్ల దూరం వెళ్లి అక్కడ నేను భారతీయుడిని, రష్యన్‌ను, చైనా, అమెరికా దేశస్థుడని చెప్పుకోలేమన్నారు.

రాకేశ్ శర్మకు హీరో ఆఫ్ ద సోవియేట్ యూనియన్ అవార్డు దక్కింది. రష్యాకు చెందిన మిగ్21, మిగ్23, మిగ్27 యుద్ధ విమానాలను నడిపినట్లు చెప్పారు. 1971 బంగ్లాదేశ్ యుద్ధంలో 21 సార్లు మిగ్21 యుద్ధ విమానాన్ని నడిపినట్లు వెల్లడించారు. మిగ్21 విమానం నుంచి సురక్షితంగా బయటపడ్డానని, ఎందుకంటే దాంట్లే అన్నీ సేఫ్టీ ఫీచర్స్ ఉన్నట్లు చెప్పారు.

# ప్యూన్ ఉద్యోగాన్ని కూడా ఎవరు వదలరు..

- నేను సీఎం పదవిని పదిలేసా
- నేను అవినీతిపరుడిని కాదని ప్రత్యర్థులూ నమ్ముతారు
- "అసలు నేను చేసిన తప్పేంటి..? ఢిల్లీకి పదేళ్లు సీఎంగా ఉండడమేనా..
- అవినీతిపరుడినే అయితే..ఇంత అభివృద్ధి కనిపించేది కాదు
- హర్యానా ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్ వ్యాఖ్యలు



**చండీగఢ్:** తనను ఒక దొంగగా చిత్రీకరించేందుకు బీజేపీ భావించిందని ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవాల్ ఆరోపించారు. అందుకే తనను అరెస్టు చేయించిందని అన్నారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రానియా నియోజకవర్గంలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న కేజీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు.

"అసలు నేను చేసిన తప్పేంటి..? .. "అసలు నేను చేసిన తప్పేంటి..? ఢిల్లీకి పదేళ్లు సీఎంగా ఉండడమేనా. పేదల పిల్లలకు మంచి విద్యను ఏర్పాటు చేశా. గతంలో 7 నుంచి 8 గంటలు కరెంటు కోతలు ఉండేవి. కానీ, ఇప్పుడు ఢిల్లీ, పంజాబ్‌లలో ఉచిత కరెంట్‌ను అందిస్తున్నాం. అందుకోసం రూ.3 వేల కోట్లు ఖర్చు చేశాం. ఆప్ ప్రభుత్వం వృద్ధులకు ఉచితంగా 'తీర్థ యాత్ర' అందిస్తోంది. అదేనా నేను చేసిన తప్పు..? అవినీతిపరులెవరూ ఇలా చేయరు" అని కేజీవాల్ పేర్కొన్నారు.

"ఒకవేళ నేను అవినీతిపరుడినే అయితే.. ఆ డబ్బంతా నా జేబులోకే వెళ్లేది. అప్పుడు ఇంత అభివృద్ధి కనిపించేది కాదు. నన్ను ఓ దొంగగా చిత్రీకరించాలని బీజేపీ భావిస్తోంది. అందుకే నన్ను జైల్లో పెట్టింది. నా ప్రతిష్ఠను దెబ్బతీయాలని ప్రయత్నిస్తోంది. నేను అవినీతికి పాల్పడలేదని ప్రత్యర్థులూ విశ్వసిస్తారు. జైల్లో ఉన్నప్పుడు నన్ను మానసికంగా, శారీరకంగా దెబ్బతీయాలని చూశారు. నాకు ఇన్సులిన్ ఇవ్వకుండా నిలిపివేశారు. నాడు వారు నన్ను ఏం చేయాలనుకున్నారో అర్థం కాలేదు" అని కేజీవాల్ బీజేపీపైపై తీవ్ర ఆరోపణలు చేశారు.

అధికారం కోసం ఆరాటపడను..

ప్రస్తుతం ప్యూన్ ఉద్యోగాన్ని కూడా ఎవరు వదలడం లేదని.. కానీ, తాను మాత్రం ఢిల్లీ సీఎం పదవికి రాజీనామా చేశానని కేజీవాల్ పేర్కొన్నారు. తాను అధికారం కోసం ఆరాట పడే వ్యక్తిని కాదని అన్నారు. కాగా.. బెయిల్పై విడుదలైన కేజీవాల్ సీఎం పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత తాత్కాలిక సీఎంగా మంత్రి ఆతిశీ పేరును ఆప్ ప్రకటించింది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఆతిశీ.. పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, ఆమె వేరే సీట్లో కూర్చొని బాధ్యతలు చేపట్టారు.

# ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర

**విశ్వంభర, అమరావతి :** ఏపీలో నామినేటెడ్ పోస్టులపై జరుగుతున్న చర్చ తెరదింపారు సీఎం చంద్రబాబు తాజాగా పలు కార్పొరేషన్లకు ఛైర్మన్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో మొత్తం 20 మంది ఉన్నారు. అందులో టీడీపీ నుంచి 16 మంది, జనసేన నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ఒకరికి పదవులు దక్కాయి. ఇటీవల ఇదే అంశంపై సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీయే కూటమి సమావేశం జరిగిన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో నామినేటెడ్ పదవులు చర్చించి తుది నిర్ణయం తీసుకున్నారు. కాగా జనసేన మాత్రం తమకు ఐదు నుంచి ఏడు పదవులు ఇవ్వాలని, తమకు మూడు పదవులు కావాలని సీఎం చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది. అయితే అనూహ్యంగా జనసేనకు మూడు, బీజేపీకి ఒక పదవి దక్కింది. ఇదిలా ఉంటే ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో పార్టీ గెలుపు కోసం పొత్తు ధర్మంలో భాగంగా పార్టీ గెలుపు కోసం పని చేసిన వారికి ఈ జాబితాలో ప్రాధాన్యత ఇచ్చారు.

**ప్రభుత్వం ప్రకటించిన జాబితా...**

వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ (టీడీపీ)
శాప్ ఛైర్మన్ రవినాయుడు (టీడీపీ)
గృహనిర్మాణ బోర్డ్ ఛైర్మన్ తాతయ్యనాయుడు (టీడీపీ)
ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు (టీడీపీ)
మారిటైమ్ బోర్డ్ ఛైర్మన్ దామచర్ల సత్య (టీడీపీ)
20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ (టీడీపీ)
ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ (టీడీపీ)
ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం (టీడీపీ)
టూరిజంశాఖ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ (టీడీపీ)
SEEDAP ఛైర్మన్ దీపక్ రెడ్డి (టీడీపీ)
AP TRICAR ఛైర్మన్ బొరగం శ్రీనివాసరావు (టీడీపీ)
మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు (టీడీపీ)
సీడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్యం సుబ్బారెడ్డి (టీడీపీ)
పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ (టీడీపీ)
పద్మశాలి వేల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య (టీడీపీ)
లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాలరావు (టీడీపీ)
వినియోగదారుల రక్షణ కౌన్సిల్ ఛైర్మన్ పీతల సుజాత (టీడీపీ)
ఏపీ MSME డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ (జనసేన పార్టీ)
ఏపీ సివిల్స్ సప్లై కార్పొరేషన్ తోట మెహర్ సీతారామ సుధీర్ (జనసేన పార్టీ)
APTPC ఛైర్మన్ వజ్జా బాబూరావు (టీడీపీ)
ఆంధ్రప్రదేశ్ TIDCO ఛైర్మన్ వేనుములపాటి అజయ్ కుమార్ (జనసేన పార్టీ)



# చిన్నారిపై లైంగిక దాడికి యత్నించిన పీఈటీ

*** ఆందోళనలు చేపట్టిన తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు**

**విశ్వంభర, కామారెడ్డి:** కామారెడ్డి పట్టణంలోని జీవధాన్ పాఠశాలలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పాఠశాలలో చదువుతున్న ఆరేళ్ల చిన్నారిపై అదే పాఠశాలకు చెందిన పీఈటీ నాగరాజు అసభ్యంగా ప్రవర్తించాడు. పాఠశాలలో సోమవారం జరిగిన ఈ ఘటనతో పట్టణ పోలీసులు పీఈటీపై పోక్సో కేసు నమోదు చేశారు. అయితే విషయం తెలుసుకున్న చిన్నారి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల ఎదుట ఆందోళనలు చేపట్టారు. ఈ ఘటనపై నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ, కౌన్సిలర్లు పాఠశాలకు చేరుకుని మద్దతుగా నిలిచారు. ఆందోళనలో పాల్గొని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి సముదాయించినా వినకపోవడంతో కాసేపటికి డీఎస్పీ నాగేశ్వర్‌రావు అక్కడికి చేరుకుని నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. విద్యార్థి సంఘాల ఆందోళనలో తల్లిదండ్రులు కూడా పాల్గొనడంతో పాఠశాలలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.పరిస్థితి చేయిదాటకుండా ఉండేందుకు పోలీసులు పాఠశాలకు చేరుకున్నారు. అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి పాఠశాలకు చేరుకుని పరిస్థితి సమీక్షించారు. పాఠశాలలో ఉద్రిక్తత నేపథ్యంలో విద్యార్థులను బయటకు పంపించారు. దాంతో వారు కూడా ఆందోళనలో పాల్గొని నినాదాలు చేశారు.

కొందరు పాఠశాలలోకి దూసుకెళ్లడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పరిస్థితిని అదుపుచేసేందుకు యత్నించిన పోలీసులు ఆందోళనకారులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలోనే కొందరు రాళ్ల దాడి చేయగా కామారెడ్డి పట్టణ సీఐ తలకు గాయమైంది. సీఐతో పాటు పట్టణ ఎస్సై రాజారాం, లింగంపేట ఎస్సై, పలువురు కానిస్టేబుళ్లకు దెబ్బలు తగిలాయి. పరిస్థితి మరింత చేయిదాటకుండా పోలీసులు లాఠీఛార్జ్ చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు.

లాఠీ ఛార్జీని నిరసిస్తూ కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో ఆందోళన కొనసాగించారు. అత్యాచారయత్నానికి పాల్పడ్డ పీఈటీపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అర్హత లేకున్నా టీచర్లుగా కొనసాగుతున్న వారిని తొలగించాలని, పాఠశాలలో కో ఎడ్యుకేషన్ కాకుండా వేర్వేరు తరగతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అక్కడకు చేరుకున్న కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# మీరా ఫిరాయింపుల గురించి మాట్లాడేది?

*** కేటీఆర్‌పై మండిపడిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**విశ్వంభర, హైదరాబాద్ :** బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో ఫిరాయింపులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన కేటీఆర్ ఈరోజు నీతులు చెబుతారా? అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అరవై మంది ప్రతిపక్ష ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను, ఎంపీలను చేర్చుకున్న వారు కూడా ఫిరాయింపుల గురించి మాట్లాడుతారా అని నిలదీశారు.నాడు ప్రగతి భవన్‌లో ఎమ్మెల్యేలకు గులాబీ కండువా కప్పి చేర్చుకున్నది ఎవరని ప్రశ్నించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి ప్రలోభపెట్టి, బెదిరించి బీఆర్ఎస్‌లో చేర్చుకున్నది ఎవరని ధ్వజమెత్తారు. రోజుకో ఎమ్మెల్యేను చేర్చుకొని చివరకు విలీనం అంటూ అబద్ధాలు చెప్పిన దగాకోరులు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకు పార్టీలను మింగేసి ఇప్పుడు రాజ్యాంగం, ప్రజాస్వామ్యమంటూ కబుర్లు చెబుతారా అని ధ్వజమెత్తారు. పదేళ్ల పాటు కేటీఆర్, కేసీఆర్ ప్రదర్శించిన అతి తెలివిని తెలంగాణ ప్రజలు చూశారన్నారు.అయినా ఫిరాయింపుల అంశం కోర్టు పరిధిలో ఉందని, దాని గురించి కేటీఆర్ ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు.ప్రజలు ఛీత్కరించినా మీడియాలో నానడం కోసం ఏదో ఒకటి మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు నూకలు చెల్లే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డిని ఆడిపోసుకోవడమే బీఆర్ఎస్ ముఠాకు పనిగా మారిందని విమర్శించారు.

## మహిళల టీ20 ప్రపంచకప్‌లో
# టీమిండియా వార్మప్ షెడ్యూల్



**విశ్వంభర, క్రీడావిభాగం :** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా జరగనున్న ICC మహిళల T20 ప్రపంచ కప్ 2024కు ముందు వార్మప్ మ్యాచ్‌లలో వెస్టిండీస్, దక్షిణాఫ్రికాతో భారత్ పోటీపడుతుంది. 2024 టోర్నమెంట్‌కు అర్హత సాధించిన 10 జట్లలో ఒక్కొక్కటి రెండు ప్రాక్టీస్ గేమ్‌లలో పాల్గొంటాయి. ఈ వార్మప్ మ్యాచ్‌లు సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 1 వరకు జరగనున్నాయి. భారత్ వార్మప్ మ్యాచ్‌లు ఎప్పుడు? మహిళల టీ20 ప్రపంచకప్ లో వార్మప్ మ్యాచ్ లు సెప్టెంబర్ 28న పాకిస్థాన్ వర్సెస్ స్కాట్లాండ్ మ్యాచ్‌తో ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 29న వెస్టిండీస్‌తో భారత్ తన తొలి వార్మప్ మ్యాచ్ ఆడనుంది. భారత వార్మప్ మ్యాచ్‌లు దుబాయ్‌లోని ICC అకాడమీ గ్రౌండ్ నంబర్ 2లో రాత్రి 7:30 గంటలకు ప్రారంభమవుతాయి.

మహిళల టీ20 ప్రపంచకప్ 2024 కోసం భారత్ షెడ్యూల్ 29 సెప్టెంబర్, ఆదివారం, ఇండియా v వెస్టిండీస్, ICCA2, దుబాయ్ 1 అక్టోబర్, మంగళవారం, దక్షిణాఫ్రికా v భారతదేశం, ICCA1, దుబాయ్ మహిళల T20 ప్రపంచ కప్ యొక్క వార్మప్ షెడ్యూల్ 28 సెప్టెంబర్, శనివారం, పాకిస్తాన్ v స్కాట్లాండ్, సెవెన్స్, దుబాయ్ 28 సెప్టెంబర్, శనివారం, శ్రీలంక v బంగ్లాదేశ్, ICCA1, దుబాయ్ 29 సెప్టెంబర్, ఆదివారం, న్యూజిలాండ్ v సౌతాఫ్రికా, సెవెన్స్, దుబాయ్ 29 సెప్టెంబర్, ఆదివారం, ఇండియా v వెస్టిండీస్, ICCA2, దుబాయ్ 29 సెప్టెంబర్, ఆదివారం, ఆస్ట్రేలియా v ఇంగ్లాండ్, ICCA1, దుబాయ్ 30 సెప్టెంబర్, సోమవారం, శ్రీలంక v స్కాట్లాండ్, సెవెన్స్, దుబాయ్ 30 సెప్టెంబర్, సోమవారం, బంగ్లాదేశ్ v పాకిస్థాన్, ICCA2, దుబాయ్ 1 అక్టోబర్, మంగళవారం, వెస్టిండీస్ v ఆస్ట్రేలియా, సెవెన్స్, దుబాయ్ 1 అక్టోబర్, మంగళవారం, ఇంగ్లాండ్ v న్యూజిలాండ్, ICCA2, దుబాయ్ 1 అక్టోబర్, మంగళవారం, దక్షిణాఫ్రికా v భారతదేశం, ICCA1, దుబాయ్. అయితే మహిళల T20 ప్రపంచ కప్ 2024 వార్మప్ మ్యాచ్‌లను ఫ్యాన్ కోడ్ ప్రత్యక్ష ప్రసారం చేయనున్నది.

# భారత్ టీ20 మ్యాచ్ ఏర్పాట్లు షురూ

### ఉప్పల్ స్టేడియం బందోబస్తు కోసం

### డీసీపీని కలిసిన హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, కార్యదర్శి దేవ్‌రాజ్




**విశ్వంభర, హైదరాబాద్ :** రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో వచ్చే నెల 12వ తేదీన జరగనున్న భారత్‌బంగ్లాదేశ్ టీ20 మ్యాచ్ ఏర్పాట్లను ప్రారంభించినట్టు హైదరాబాద్ టికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అరిశనపల్లి జగన్‌మోహన్‌రావు వెల్లడించారు. మంగళవారం ఇందులో భాగంగా పోలీస్ బందోబస్తు ఏర్పాట్ల కోసం మల్కాజిగిరి డీసీపీ పీవీ పద్మజను జగన్‌మోహన్‌రావు, కార్యదర్శి దేవ్‌రాజ్, కౌన్సిలర్ సునీల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. దసరా రోజు మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయాలని డీసీపీని కోరారు. పోలీసు యంత్రాంగం సహకారంతో ఈ ఏడాది ప్రారంభంలో టెస్ట్ మ్యాచ్, వేసవిలో ఐపీఎల్ మ్యాచ్‌లను విజయవంతంగా నిర్వహించామని వచ్చే నెలలో జరగనున్న టీ20 మ్యాచ్ కూడా అందరి సహకారంతో విజయవంతంగా పూర్తి చేస్తామని చెప్పారు.

# అతడు టీమిండియా కోహినూర్..

### భారత క్రికెటర్‌పై అశ్విన్ ప్రశంసలు

**విశ్వంభర, క్రీడావిభాగం :** భారత క్రికెటర్లలో అత్యంత ఫిట్ ప్లేయర్ తానేనని పేసర్ జస్ప్రీత్ బుమ్రా చెప్పడం పట్ల నెట్టింట మిశ్రమ స్పందన వస్తోంది. ఇతర క్రికెటర్ల అభిమానులు అతడిపై ట్రోల్ చేస్తున్నారు.

తాజాగా ఈ విషయమై రవిచంద్రన్ అశ్విన్ స్పందించాడు. భారత క్రికెట్‌కు బుమ్రా ఓ కోహినూర్ వజ్రం అని పేర్కొన్నాడు. భారత జట్టు కిరీటంలో కలికితురాయి అని బుమ్రాపై ప్రశంసల జల్లు కురిపించాడు. అతనిపై విమర్శలు చేసినవారికి అశ్విన్ కాస్త చురకలు కూడా అంటించాడు.

అసలు ఏం జరిగిందంటే..?

ఇటీవల ఓ ఇంటర్వ్యూలో బుమ్రా తన ఫిట్నెస్‌పై మాట్లాడాడు. టీమిండియాలో ఎవరు అత్యుత్తమ ఫిట్‌నెస్‌తో ఉంటారు? అని అడిగితే, దానికి బుమ్రా తన పేరే చెప్పుకున్నాడు. దానికి కారణం కూడా చెప్పాడు.

"మీరు వెతుకుతున్న సమాధానం నాకు తెలుసు. కానీ నేను ఫాస్ట్ బౌలర్ కాబట్టి నా పేరు చెప్పాలనుకుంటున్నాను" అని బుమ్రా అన్నాడు. అయితే, అందరూ కోహ్లీ పేరు చెబుతాడని అనుకున్నారు. దీంతో ఫిట్‌నెస్ విషయంలో కోహ్లీ కంటే ఎక్కువ స్థాయిలో ఉంటాడా అని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో కామెంట్స్ వెల్లువెత్తాయి. భారత క్రికెట్‌లో ఫిట్‌నెస్ ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరిచిందే కోహ్లీ అని, ఎప్పుడూ గాయాల బారినపడే బుమ్రా ఎలా ఫిట్‌గా ఉన్నట్లు? అంటూ కాంట్రావర్సీకి దారితీసింది.





ఈ ఫిట్‌నెస్ చర్చపై బుమ్రాకు అశ్విన్ మద్దతు

ఈ చర్చలో బుమ్రా వ్యాఖ్యలను స్పిన్నర్ సమర్థించాడు. 2022లో గాయం కారణంగా బుమ్రా ఫిట్‌నెస్‌పై విమర్శలు చేసే ముందు టిప్పర్ లారీ, మెర్సిడెస్ బెంజ్ మధ్య వ్యత్యాసాన్ని అభిమానులు అర్థం చేసుకోవాలని అశ్విన్ పేర్కొన్నాడు. ఇక గాయం కారణంగా ఆ ఏడాది ఆస్ట్రేలియాలో జరిగిన టీ20 ప్రపంచకప్‌కు స్టార్ పేసర్ దూరమైన విషయం తెలిసిందే.

బుమ్రాను టిప్పర్ లారీతో పోల్చిన అశ్విన్

అశ్విన్ తన అభిప్రాయాన్ని వివరించడానికి బుమ్రాను టిప్పర్ లారీతో పోల్చాడు. "బుమ్రా గాయపడ్డాడని మీరు టక్కున చెబుతారు. అతను ఫిట్‌గా ఎలా ఉండగలడు? బాస్.. టిప్పర్ లారీ, మెర్సిడెస్ బెంజ్ మధ్య చాలా తేడా ఉంది. టిప్పర్ లారీ దేశం మొత్తం తిరుగుతుంటుంది. భారీ లోడ్‌ను కూడా మోసుకెళ్తుంది. ఫాస్ట్ బౌలర్ కూడా టిప్పర్ లారీ లాండివాడే. ఒక్కోసారి బ్రేక్‌డౌన్ అవుతుంది. అదే బెంజ్ కారును చాలా జాగ్రత్తగా నడుపుతుంటాం" అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

బుమ్రాను 'కోహినూర్ ఆఫ్ ఇండియా' అని ప్రశంసించిన అశ్విన్

బుమ్రాను అశ్విన్ భారత క్రికెట్‌కు కోహినూర్ వజ్రంగా పేర్కొన్నాడు. ఫాస్ట్ బౌలర్‌ను తన ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తీకరించడానికి అనుమతించాలని అతను కోరాడు. "మీరు ఈ విషయాన్ని ఎందుకు పెద్దది చేయాలనుకుంటున్నారు? జస్ప్రీత్ బుమ్రా ఒక ఫాస్ట్ బౌలర్. అతను మండే ఎండలలో కూడా గంటకు 145 కి.మీ. వేగంతో బంతులను సంధించగలడు. భారత క్రికెట్‌కు అతడు రత్న కిరీటం" అని అశ్విన్ అన్నాడు.

# మోస్ట్ డేంజరస్ ప్లేయర్ అతడే..

### ప్యాట్ కమిన్స్



**విశ్వంభర, క్రీడావిభాగం :** టీమిండియా స్టార్ వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ రిషభ్ పంత్‌పై ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ప్రశంసల జల్లు కురిపించాడు. టీమిండియాలో మ్యాచ్‌ను మలుపు తిప్పగల ఆటగాడు రిషభ్ పంత్ అని కొనియాడాడు. సుమారు 20 నెలల సుదీర్ఘ విరామం తర్వాత రిషభ్ పంత్ రెడ్ బాల్ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. బంగ్లాదేశ్‌తో చెన్నై వేదికగా జరిగిన తొలి టెస్ట్‌తో సుదీర్ఘ ఫార్మాట్‌లోకి పునరాగమనం చేసిన పంత్.. సెంచరీతో సత్తా చాటాడు. ఈ మెరుపు శతకంతో ఆస్ట్రేలియా జట్టుకు హెచ్చరికలు పంపాడు. కారు యాక్సిడెంట్ అనంతరం తొలి టెస్టులోనే సెంచరీతో అదరగొట్టిన పంత్.. 'నేను మళ్లీ వస్తున్నా. కాచుకోండి' అంటూ కంగారూలకు సవాల్ విసిరాడు. ఈ ఏడాది నవంబర్‌లో టీమిండియా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024 కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. అక్కడ 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడనుంది. ఇప్పటికే ఈ సిరీస్ గురించి ఇరు జట్ల మాజీ క్రికెటర్లు తమ మాటలతో హైప్ క్రియేట్ చేస్తున్నారు. తాజాగా రిషభ్ పంత్ బ్యాటింగ్ గురించి మాట్లాడిన ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ .. ఈ సారి అతన్ని నిశబ్దంగా ఉంచే ప్రయత్నం చేస్తామని చెప్పాడు. అతడికి ఏమాత్రం అవకాశం ఇవ్వమని అన్నాడు. 'మ్యాచ్‌ను మలుపు తిప్పగల ఆటగాళ్లు ప్రతి జట్టులో ఒకరో ఇద్దరో ఉంటారు. మా టీమ్‌లో ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్‌లు అలా దూకుడుగా ఆడి మ్యాచ్‌ను లాగేసుకుంటారు. రిషభ్ పంత్ కూడా అలాంటి ఆటగాడే. అతను ఆడే రివర్స్ స్లాప్ షాట్ చాలా ప్రత్యేకం. అతను ఈ మధ్య సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. అయితే.. ఈసారి మేము అతన్ని నిశబ్దంగా మారుస్తాం. అతనికి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా దూకుడుకు కళ్లెం వేస్తాం' అని కమిన్స్ చెప్పుకొచ్చాడు.

ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ చెప్పాడంటే ఆ పని చేస్తాడు. గతేడాది వన్డే వరల్డ్ కప్‌లో అహ్మదాబాద్ అభిమానులను నిశబ్దంగా మార్చేస్తానని తుది పోరుకు ముందు చెప్పాడు. అన్నట్టుగానే విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్‌ల వికెట్లు తీసి టీమిండియా పతనాన్ని శాసించాడు. ఆ మ్యాచ్‌లో భారత్ నిర్దేశించిన 240 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా అలవోకగా ఛేదించింది. ట్రావిస్ హెడ్(137), మార్నస్ లబూషేన్(58 నాటౌట్)లు దంచికొట్టడంతో ఆసీస్ 6 వికెట్ల తేడాతో గెలుపొంది ఛాంపియన్‌గా నిలిచింది.

అయితే ఆస్ట్రేలియా పర్యటన అంటే రిషభ్ పంత్‌కు పూనకాలు వస్తాయి. ఆసీస్ గడ్డ మీద అతనికి మంచి రికార్డులు ఉన్నాయి. 2020 21లో కంగారూ గడ్డపై పంత్ ఖతర్నాక్ బ్యాటింగ్‌తో భారత్‌ను గెలిపించాడు. గబ్బా టెస్టులో అర్ధ శతకం (89 నాటౌట్)తో టీమిండియాను గెలిపించి సరికొత్త చరిత్రను లిఖించాడు. ఇక సిడ్నీ టెస్టులోనూ ఛతేశ్వర్ పూజారాతో కలిసి చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడాడు. దాంతో, భారత జట్టు 21తో సిరీస్ సొంతం చేసుకుంది.

ఇప్పుడు.. మరోసారి టీమిండియా నవంబర్‌లో ఆస్ట్రేలియాకు వెళ్లనుంది. నవంబర్ 22న ఇరు జట్ల మధ్య పెర్త్ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఐదు టెస్టుల సిరీస్ ప్రారంభం కానుంది. 1992 తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌గా నిర్వహించడం ఇదే తొలిసారి.



### బంగ్లాదేశ్‌తో రెండో టెస్టుకు
### భారత జట్టును ప్రకటించిన బీసీసీఐ

**విశ్వంభర, క్రీడావిభాగం :** బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా శుభారంభం చేసింది. చెన్నై వేదికగా ఆదివారం ముగిసిన తొలి టెస్ట్‌లో టీమిండియా 280 పరుగుల భారీ తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. ఈ విజయంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌లో 10తో ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య రెండో టెస్ట్ సెప్టెంబర్ 27 నుంచి కాన్పూర్ వేదికగా జరగనుంది.

ఈ మ్యాచ్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) 16 మంది సభ్యులతో కూడిన భారత జట్టును ప్రకటించింది. ఎలాంటి మార్పులు లేకుండా తొలి టెస్ట్‌కు ఎంపిక చేసిన జట్టునే కొనసాగించింది. టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇస్తారని ప్రచారం జరిగినా.. అతన్ని కొనసాగించింది.

వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2025 పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న భారత్.. మూడో సారి ఫైనల్‌కు చేరుకోవడంపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే బంగ్లాదేశ్‌తో రెండో టెస్ట్‌కు ప్రధాన జట్టును బరిలోకి దించుతోంది. బోర్డు నిర్ణయంతో తుది జట్టులో కూడా పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు.

కాన్పూర్ పిచ్ కూడా పేస్‌కు అనుకూలంగా ఉండనుంది. మరోసారి టీమిండియా ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగే అవకాశం ఉంది. అదే జరిగితే కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశే ఎదురుకానుంది. మూడో పేసర్‌గా ఆకాశ్ దీప్ స్థానంలో యశ్‌దయాల్‌కు అవకాశం ఇవ్వవచ్చు. టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ తొలి విజయాన్ని నమోదు చేశాడు.

టీమిండియా....

రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్ మాన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, యశ్ దయాళ్.

## నాకు అవకాశం వస్తే.. కోహ్లీని అమ్మేస్తా : మైఖేల్ వాన్

**విశ్వంభర, క్రీడావిభాగం :** టీమిండియా గొప్ప ఆటగాళ్లలో ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు ముందువరసలో స్థానం ఉంటుంది. ఈ ముగ్గురు సారథులు దేశంకు ఎన్నో ట్రోఫీలు, టైటిల్స్ అందించారు. భారత్ జట్టు తరఫున ఒకే జట్టులో ఆడిన వీరు.. ఐపీఎల్‌లో మాత్రం వేర్వేరు జట్లకు ఆడుతున్నారు. అయితే వీరు ఐపీఎల్‌లో ఒకే జట్టులో ఉన్నప్పుడు.. ముగ్గురిలో ఒక్కరినే ఆడించాల్సి వస్తే.. ఎవరిని ఎన్నుకుంటారు?.. ఎవరిని వదులుకుంటారనే క్లిష్ట ప్రశ్నకు స్పందిస్తూ ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్ కీలక కామెంట్స్ చేశారు. 'ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల్లో ఒక్కరినే ఆడించాల్సిన పరిస్థితే వస్తే.. నేను మహీని ఎంచుకుంటా. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే కెప్టెన్‌గా ధోనీ దేశానికి రెండు ప్రపంచకప్ అందించాడు. వేరే ఎవ్వరూ జట్టుని అంత గొప్పగా నడిపించలేరు. రోహిత్, కోహ్లీల్లో ఒకరిని వదులుకోవాల్సి వస్తే.. కోహ్లీని మరో ఫ్రాంచైజీకి అమ్మేస్తా. ఎందుకంటే విరాట్ ఇప్పటివరకు ఒక్క ఐపీఎల్ ట్రోఫీ గెలవలేదు. రోహిత్ ఆరు సార్లు ముంబైకి కప్‌ను అందించాడు. రోహిత్‌ని ధోనీకి సబ్‌స్టిట్యూట్‌గా పెట్టుకుంటా' అని మైఖేల్ వాన్ తెలిపాడు. 'ఐపీఎల్ ట్రోఫీ గెలవకపోయినప్పటికీ 2008 నుంచి ఇప్పటివరకూ ఒకే ఫ్రాంచైజీకి ఆడిన ఏకైక ఆటగాడు విరాట్ కోహ్లీ మాత్రమే. కప్ లేకున్నా.. విరాట్ ఖాతాలో చాలా రికార్డులు ఉన్నాయి. ఐపీఎల్‌లో ఇప్పటివరకు 251 మ్యాచ్‌లు ఆడి 8 వేలకు పైగా రన్స్ చేశాడు. స్టార్ బ్యాటర్ల జాబితాలో కోహ్లీ అగ్రస్థానంలో ఉంటాడు. అతడిని వేరే ఫ్రాంచైజీకి అమ్మితే కోట్లు వస్తాయి. నాకు మంచి వ్యాపారం కూడా అవుతుంది' అని మైఖేల్ వాన్ చెప్పుకొచ్చాడు. మరో కొన్ని రోజుల్లో ఐపీఎల్ 2025కి సంబంధించి వేలం జరగనుంది. రోహిత్ వేలంకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. విరాట్ బెంగళూరుకే ఆడనున్నాడు. ఇక ధోనీ ఆడుతాడో లేదో చూడాలి.

## టీమిండియాలోకి రహానే, పుజారా..!



**విశ్వంభర, క్రీడావిభాగం :** టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సీనియర్ ఆటగాళ్లు అయిన అజింక్యా రహానే, చతేశ్వర్ పుజారా, శ్రేయస్ అయ్యర్, శార్దూల్ ఠాకూర్‌లను మళ్లీ భారత జట్టులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా శుభారంభం చేసిన విషయం తెలిసిందే. చెన్నై వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా 280 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా స్టార్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్ దారుణంగా విఫలమయ్యారు. శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్ మెరుగైన ప్రదర్శన చేసినప్పటికీ.. పేస్ బౌలింగ్ ఎదుర్కొనేందుకు ఇబ్బంది పడ్డారు.

ఇప్పుడు ఇదే టీమిండియా మేనేజ్‌మెంట్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. నవంబర్‌లో టీమిండియా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024 కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. అక్కడి పిచ్‌లన్నీ పేస్‌కు అనుకూలంగా ఉంటాయి. అంతేకాకుండా ఆస్ట్రేలియా స్టార్ పేసర్లు అయిన ప్యాట్ కమిన్స్, జోష్ హాజెల్ వుడ్, మిచెల్ స్టార్క్‌లను భారత బ్యాటర్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది.

సొంతగడ్డపై బంగ్లాదేశ్ పేసర్లనే ఎదుర్కొనేందుకు ఇబ్బంది పడిన యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్.. ఆసీస్ గడ్డపై వరల్డ్ బెస్ట్ పేసర్లు ఎలా ఆడుతారనేది? ఇప్పుడు టీమిండియా మేనేజ్‌మెంట్‌ను వెంటాడుతున్న ప్రశ్న. ఈ క్రమంలోనే అనుభవం కలిగిన ఆటగాళ్లను ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేయాలని గౌతమ్ గంభీర్ భావిస్తున్నాడట. టీమిండియా నయావాల్ చతేశ్వర్ పుజారాతో పాటు వెటరన్ బ్యాటర్ అజింక్యా రహానేలను మళ్లీ భారత జట్టులోకి తీసుకొచ్చేందుకు గంభీర్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో ఇరానీ కప్ జరగనుండగా.. అజింక్యా రహానే ముంబై ఇండియన్స్ జట్టుకు సారథిగా వ్యవహరించనున్నాడు.

# చెస్ ఒలింపియాడ్ గోల్డ్ మెడలిస్ట్‌లకు ఘన స్వాగతం

**విశ్వంభర, క్రీడావిభాగం :** హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లో ప్రతిష్ఠాత్మక 45వ చెస్ ఒలింపియాడ్ జరిగిన సంగతి తెలిసిందే. టైటిల్ కోసం 190కి పైగా దేశాలు పోటీ బరిలోకి దిగాయి. దేశ విదేశాల తరఫున ప్రపంచ అగ్రశ్రేణి ప్లేయర్లు తలపడ్డారు. అయితే ఈ చెస్ ఒలింపియాడ్‌లో భారత పురుషుల, మహిళల జట్లు కూడా విజేతలుగా నిలిచాయి. గోల్డ్ మెడల్‌ను సాధించాయి.

అయితే తాజాగా ఈ చెస్ ఒలింపియాడ్‌లో పాల్గొన్న ప్రజ్ఞానంద, వైశాలి, ఒలింపియాడ్ టీమ్ కెప్టెన్ శ్రీనాథ్ ప్రత్యేక విమానంలో స్వదేశానికి చేరుకున్నారు. వీరికి ఇక్కడ ఘన స్వాగతం లభించింది. ఇప్పటికే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, తమిళనాడు సీఎం, స్పోర్ట్స్ మినిస్టర్స్ కూడా వారికి అభినందనలు తెలిపారు.

చెన్నై విమానాశ్రయంలో ఈ ముగ్గురు దిగగానే తమిళనాడు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తమిళనాడు వారికి గ్రాండ్ వెల్‌కమ్ ఇచ్చింది. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రజ్ఞానంద, వైశాలి, కెప్టెన్ శ్రీనాథ్ హర్షం వ్యక్తం చేశారు. విజయం సాధించడంపై తమ అనుభవాల్ని, అభిప్రాయాల్ని పంచుకున్నారు.

"45వ చెస్ ఒలింపియాడ్‌లో భారత పురుషుల, మహిళల జట్టు తొలిసారి స్వర్ణ పతకం సాధించడం చాలా గర్వంగా ఉంది. చాలా పాయింట్లతో గెలిచాం. ఇప్పటికే రష్యాతో కలిసి గోల్డ్ మెడల్ సాధించాం. కానీ ఇప్పుడు సింగిల్‌గానే గోల్డ్ మెడల్ సాధించాం. ఇక ఇప్పుడు భారతదేశం అత్యుత్తమ జట్టు అని చూపించడం కన్నా ఎక్కువ. మేము పాయింట్లతో గెలిచాము". అని ఒలింపియాడ్ టీమ్ కెప్టెన్ శ్రీనాథ్ పేర్కొన్నారు.




వైశాలి మాట్లాడుతూ.. "చాలా ఆనందంగా ఉంది. గతసారి చెన్నైలో జరిగిన చెస్ ఒలింపియాడ్‌లో కాంస్య పతకం సాధించాం. అప్పుడు గోల్డ్ మెడల్ గెలవకపోవడం చాలా బాధగా ఉంది. కానీ ఇప్పుడు గోల్డ్ మెడల్ సాధించడం చాలా సంతోషంగా ఉంది. భారత పురుషుల జట్టు అత్యధిక పాయింట్ల తేడాతో గెలిచింది. కానీ మహిళల జట్టు ఒక మ్యాచ్‌లో ఓడిపోయింది, మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో మాత్రం గెలిచింది, పతకాన్ని గెలుచుకుంది" అని చెప్పింది.

ప్రజ్ఞానంద మీడియాతో మాట్లాడుతూ.. "చెన్నైలో జరిగిన గత చెస్ ఒలింపియాడ్‌లో మేము విజయానికి చాలా చేరువగా వచ్చి వచ్చి బంగారు పతకాన్ని కోల్పోయాము. ఈసారి ఎక్కువ పాయింట్లతో గెలవడం చాలా బాగుంది. ఆడిన అన్ని మ్యాచ్‌లు కఠినంగా ఉన్నాయి. అగ్రశ్రేణి USA జట్టును ఓడించిన తర్వాత, మన దేశానికి బంగారు పతకం ఖాయమైంది" అని ఆయన ముగించారు.

కాగా, గతంలో 2014, 2022లో రెండు బ్రాంజ్ మెడల్స్‌ను అందుకుంది భారత్. కరోనా సమయంలో ఆన్‌లైన్ వేదికగా నిర్వహించిన టోర్నీలో గోల్డ్ మెడల్‌ను రష్యాతో కలిసి పంచుకుంది. అనంతరం ఇప్పుడు గత 90ఏళ్ల చరిత్రలో ఒలిసారి సింగిల్‌గా స్వర్ణ పతకాన్ని సాధించింది.

# భారీగా పెరిగిన బంగారం




**విశ్వంభర, బిజినెస్ :** యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్న తర్వాత గ్లోబల్ మార్కెట్లో బంగారం ధర ధగధగ మెరుస్తోంది. అంతర్జాతీయంగా మంగళవారం ఔన్స్ బంగారం ధర 0.22 శాతం వృద్ధితో 2658.30 డాలర్లు పలికింది. ముమ్మందు గణనీయంగా వడ్డీరేట్లు తగ్గిస్తామని యూఎస్ ఫెడ్ రిజర్వు ప్రకటించడంతో మంగళవారం బంగారం ధర ఆల్ టైం గరిష్ట స్థాయిని తాకింది. సోమవారం ఔన్స్ బంగారం 0.04 శాతం పెరిగి 2647.30 డాలర్లతో జీవిత కాల గరిష్టాన్ని తాకింది. మరోవైపు మంగళవారం ఔన్స్ వెండి ధర 31.21 డాలర్లు పలికింది. సోమవారం వెండి ఔన్స్ ధర ధర 30.96 డాలర్ల వద్ద ముగిసింది. దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు ఫ్లాట్‌గా కొనసాగాయి. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం ధర రూ.76,950 వద్ద యధాతథంగా కొనసాగింది. సోమవారం రూ.600 వృద్ధితో రూ.76,950లకు చేరుకుని ఆల్ టైం గరిష్టాన్ని నమోదు చేసింది. గత మార్చి 22 తర్వాత తులం బంగారం గరిష్ట స్థాయికి తిరిగి పుంజుకోవడం ఇదే మొదటిసారి. మల్టీ కమోడిటీ ఎక్స్చేంజ్ (ఎంసీఎక్స్)లో గోల్డ్ ఫ్యూచర్ ట్రేడ్‌లో అక్టోబర్ డెలివరీ బంగారం తులం ధర రూ.248 పెరిగి రూ.74,543 వద్ద స్థిరపడింది. కిలో వెండి కాంట్రాక్ట్స్ డిసెంబర్ డెలివరీ ధర రూ.469 పుంజుకుని రూ.89,700 పలికింది. రోజువారీ మార్కెట్లో కిలో వెండి రూ.90 వేల వద్ద కొనసాగుతున్నది.

# ఎట్టకేలకు ఓటీటీలోకి ప్రతినిధి 2



తెలుగు సినిమా పరిశ్రమలో విలక్షణమైన నటనతో విశేషమైన గుర్తింపును సొంతం చేసుకున్న హీరోలు చాలా తక్కువ మందే ఉన్నారు. అలాంటి వారిలో నారా రోహిత్ ఒకడు. ఆరంభం నుంచే డిఫరెంట్ కాన్సెప్టులతో సినిమాలు చేస్తోన్న అతడు.. ఈ మధ్య చాలా గ్యాప్ తీసుకున్నాడు. ఈ క్రమంలోనే నారా రోహిత్ ఇటీవలే 'ప్రతినిధి 2' అనే సినిమాను చేసిన విషయం తెలిసిందే. నారా రోహిత్ హీరోగా నటించిన మెసేజ్ మూవీనే 'ప్రతినిధి 2'. మూర్తి దేవగుప్తపు తెరకెక్కించిన ఈ సినిమా గతంలో వచ్చిన 'ప్రతినిధి'కి సీక్వెల్‌గా రూపొందింది. ఇందులో ఎన్నో పొలిటికల్ థ్రిల్లింగ్ సీన్స్‌ను పెట్టారు. దీంతో ఈ చిత్రంపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. అందుకు తగ్గట్లుగానే మొదటి పార్టు కంటే హై రేంజ్‌లో ఈ సినిమాను రూపొందించారు. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందిన 'ప్రతినిధి 2' ఆరంభంలోనే మిక్స్‌డ్ టాక్ వచ్చింది. అందుకు తగ్గట్లే మొదటి వీకెండ్‌లో ఇది తక్కువ వసూళ్లనే రాబట్టింది. తర్వాత కూడా ఈ చిత్రం ఏమాత్రం ప్రభావాన్ని చూపించలేకపోయింది. ఫలితంగా తక్కువ సమయంలోనే డల్ కలెక్షన్లతో రన్‌ను ముగించుకోవాల్సి వచ్చింది. దీంతో హిట్ కోసం చూసిన రోహిత్‌కు నిరాశే ఎదురైంది. నారా రోహిత్ హీరోగా.. జర్నలిస్ట్ మూర్తి దేవగుప్తపు తెరకెక్కించిన సినిమా కావడంతో 'ప్రతినిధి 2'పై అందరిలోనూ ఆసక్తి వచ్చింది. కానీ, ఇది థియేటర్లకు ప్రేక్షకులను రప్పించలేకపోయింది. దీంతో వీలైనంత త్వరగానే ఈ సినిమా ఓటీటీలోకి వస్తుందని అంతా అనుకున్నారు. కానీ, ఊహించని విధంగా ఇది ఇప్పటి వరకూ స్ట్రీమింగ్‌కు నోచుకోలేదు. ఈ పరిస్థితుల్లో ఓ అప్‌డేట్ వచ్చింది. ఏపీ ఎన్నికల టైంలో హై ఎక్స్‌పెక్టేషన్స్‌తో వచ్చిన 'ప్రతినిధి 2' సినిమాకు సంబంధించిన ఓటీటీ స్ట్రీమింగ్ రైట్స్‌ను ఆహా సంస్థ సొంతం చేసుకుంది. అంతేకాదు, దీన్ని సెప్టెంబర్ 27వ తేదీ నుంచి అందుబాటులోకి తీసుకు రాబోతుంది. ఈ విషయాన్ని సదరు సంస్థ తాజాగా ప్రకటించింది. ఇక, ఇందులో సెన్సార్‌లో కట్ అయిన చాలా కాంట్రవర్శీ సీన్లు కూడా ఉంటాయని తెలిసింది. నారా రోహిత్ - జర్నలిస్ట్ మూర్తి కాంబోలో రూపొందిన 'ప్రతినిధి 2' సినిమాను వానర ఎంటర్‌టైన్‌మెంట్స్, రానా ఆర్ట్స్ బ్యానర్లపై కుమార్ రాజా బత్తుల, ఆంజనేయులు శ్రీ తోట, సురేంద్రనాథ్‌లు నిర్మించారు. ఇందులో ఉదయభాను, సచిన్ ఖేద్కర్, రఘుబాబు, జిస్సూ సేన్‌గుప్తాలు నటించారు. దీనికి మహతీ స్వర సాగర్ మ్యూజిక్ అందించాడు.

# సొగసుల రాశి మతిపోగొట్టేనే..

హీరోయిన్ రాశి ఖన్నా క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచియమైన ఈ భామ..జోరు, జిల్, బెంగాల్ టైగర్, శివం, సుప్రీం, హైపర్, జై లవ కుశ, రాజా ది గ్రేట్, టచ్ చేసి చూడు, తొలిప్రేమ, శ్రీనివాస కళ్యాణం తదితర సినిమాల్లో నటించారు.టాలెంట్ ఉంటే సరిపోదు దానికి అదృష్టం కూడా కలిసి రావాలి. ముఖ్యంగా సినిమా ఇండస్ట్రీలో రాణించాలంటే మచ్చ ఏసుకునే పుట్టాలి. ఇండస్ట్రీలో చాలామంది నటులు, నటీమణులు టాలెంట్ ఉన్నా అదృష్టం లేక ఫేడ్ అవుట్ అయ్యారు. హీరోయిన్ రాశి ఖన్నా కెరీర్ కూడా ఇలాగే ఉంది. అందానికి అందం , టాలెంట్‌కు టాలెంట్ రాశి ఖన్నా సొంతం. కెరీర్ స్టార్ చేసి పుష్కరకాలం అయినప్పటికీ అమ్మడు కెరీర్‌లో పెద్దగా హిట్లు లేవనే చెప్పాలి. కారణాలు తెలియదు కానీ స్టార్ హీరోలతో నటించే అవకాశం రాశి ఖన్నాకు దక్కలేదనే చెప్పాలి. ఎన్టీఆర్ మినయిస్తే మిగిలిన హీరోలెవ్వరూ కూడా రాశి ఖన్నా వైపు కన్నెత్తి చూడలేదు. ఇక సెకండ్ గ్రేడ్ హీరోలతో రాశి ఖన్నా నటించిన సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద బొల్తా కొట్టాయి. దీంతో బాలీవుడ్ బాట పట్టిన ఈ అమ్మడుకు అక్కడ కూడా నిరాశే ఎదురైంది. బాలీవుడ్‌లో బికిని, లిప్‌లాక్ వంటి సన్నివేశాల్లో నటించినప్పటికీ పెద్దగా లాభం లేకుండా పోయింది. అయితే తెలుగులో కన్నా హిందీలోనే అమ్మడకు వరుస అవకాశాలు దక్కుతున్నాయి. ప్రస్తుతం చేతి నిండా ప్రాజెక్టులతో బిజీగా ఉంది. 2024లో ఇప్పటికే యోధ, అరణ్మనై 4 సినిమాలతో పలకరించింది. త్వరలో గోద్రా రైలు దహన కాండ ఆధారంగా రూపొందుతోన్న ది సబర్మతీ రిపోర్ట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది రాశి ఖన్నా. ఇదిలా ఉంటే అందాలతో అదరగొడుతోంది రాశి. అందాలకు గేట్లు ఎత్తేసి గ్లామర్ షోకు తెరలేపింది. తాజాగా రాశి ఖన్నా గ్లామర్ ట్రీట్‌తో అదరగొట్టింది. రాశిఖన్నా తాజాగా సోషల్ మీడియాలో తన లేటెస్ట్ ఫొటోలను షేర్ చేసింది. ఫ్లోరల్ డ్రెస్ వేసుకున్న బ్యూటీ.. టీ తాగుతూ నేచుర్ ను ఎంజాయ్ చేస్తున్న ఫోటో పోస్ట్ చేసింది. మరోసారి థైస్ షోతో సెగలు రేపింది. వేరే లెవల్‌లో అందాలు ఆరబోసింది. క్లీవేజ్, థైస్ షోతో పిచ్చెక్కించింది. రాశి ఖన్నా గమ్మత్తుగా ఇచ్చిన ఫోజులకు యూత్ మైకంలో మునిగిపోతున్నారు. ప్రస్తుతం రాశి ఖన్నా హాట్ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





# ఇద్దరు తెలుగు స్టార్ హీరోల మధ్య చిచ్చు పెట్టిన యాంకర్ మంజూష!

గత కొన్ని రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా జాతీయంగా తిరుపతి లడ్డు వివాదం సాగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై రాజకీయ నాయకులు వారి వారి అభిప్రాయాలను మాట్లాడుతున్నారు. అయితే నిన్న రాత్రి సత్యం సుందరం ప్రీ రిలీజ్ ఈవెంట్లో కార్తీ అనుకోకుండా ఈ లడ్డు వివాదం గురించి వ్యంగ్యంగా మాట్లాడటంతో అది వైరల్ అయింది. దీంతో ఇవాళ పవన్ కళ్యాణ్ పెట్టిన ప్రెస్ మీట్ లో ఈ విషయాన్ని కూడా గుర్తుచేస్తూ.. నిన్న ఓ సినిమా ఫంక్షన్ లో లడ్డు సెన్సిటివ్ టాపిక్ అంటూ మాట్లాడారు. మిమ్మల్ని నటులుగా గౌరవిస్తాను కానీ ఇలాంటి అంశాలను అపహాస్యం చేస్తే తగదు అంటూ సీరియస్ గానే స్పందించారు. దీనికి కార్తీ వెంటనే పవన్ కళ్యాణ్ కు క్షమాపణలు చెప్పాడు. దీంతో కార్తీ – పవన్ లడ్డు వివాదం తెలుగు – తమిళ్ రాష్ట్రాల్లో చర్చగా మారింది. కొంతమంది పవన్ తప్పు అంటే, కొంతమంది కార్తీ తప్పు అని, ఇంకొంతమంది అసలు ప్రశ్న అడిగిన యాంకర్ తప్పు అని, ఇంకొంతమంది ఆ ప్రశ్న తయారుచేసిన ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థది తప్పు అని మాట్లాడుతున్నారు.

**కార్తీ ఏం మాట్లాడారు..**

నిన్న రాత్రి సత్యం సుందరం సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్లో యాంకర్ మంజూష సరదాగా హీరో కార్తీని మాట్లాడిస్తుంది. ఈ క్రమంలో అక్కడ వేదికపై ఉన్న స్క్రీన్ మీద కార్తీ డైలాగ్స్ తో ఉన్న కొన్ని మీమ్స్ వేయగా వాటిని కార్తితో చెప్పేస్తుంది యాంకర్. అయితే అక్కడ ఏ మీమ్స్ వస్తాయో యాంకర్ కి తెలీదు. అక్కడ వచ్చే మీమ్స్ ని బట్టి యాంకర్ ప్రశ్నలు అడుగుతుంది.ఈ క్రమంలో ఊపిరి సినిమాలోని ఓ డైలాగ్ వచ్చేలా ఓ మీమ్ స్క్రీన్ పై వేశారు. ఆ మీమ్ అర్థం.. లడ్డు కావాలా నాయనా, ఇంకో లడ్డు కావాలా నాయనా అని వస్తుంది. దీన్నే యాంకర్ మంజూష అడిగి అలాంటి ఇన్సిడెంట్ లైఫ్ లో జరిగిందా అని అడిగింది. అయితే సింపుల్ గా కార్తీ అన్నిటికి సమాధానాలు ఇచ్చినట్టే దీనికి కూడా ఏదో ఒక సమాధానం చెప్తే అయిపోయేదేమో. కానీ కార్తీ ఆ డైలాగ్ కి స్పందిస్తూ.. ఇప్పుడు లడ్డు గురించి మాట్లాడకూడదు, సెన్సిటివ్ టాపిక్, మనకు వద్దు అది అంటూ కామెడీగా చెప్పారు. దీంతో కార్తీ వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. కార్తీ అడిగిన దానికి సమాధానం చెప్పకుండా కామెడీగా మాట్లాడుతూ లడ్డు వివాదాన్ని ఇండైరెక్ట్ గా గుర్తుచేయడంతో ఆయనదే తప్పు అని అంటున్నారు. అందుకే పవన్ కళ్యాణ్ రియాక్ట్ అయ్యారని అంటున్నారు. అడిగిన దానికి సింపుల్ గా సమాధానం చెప్తే అన్ని ప్రశ్నల్లో ఇది కూడా వెళ్లిపోయేది అని, హైలెట్ అయ్యేది కాదని అంటున్నారు. కొంతమంది ఈ ప్రశ్న యాంకర్ అడిగి ఉండకపోతే ఇలా అయ్యేది కాదని అంటున్నారు. అయితే యాంకర్ స్వతహాగా ఆ ప్రశ్న అడగలేదు. ఈవెంట్ నిర్వాహకులు తయారుచేసిన మీమ్స్ స్క్రీన్ పై ఏవి వేస్తే వాటి గురించే అడిగింది. దీంతో అలాంటి మీమ్ ఎందుకు చేసారు అని ఈవెంట్ నిర్వాహకులను కూడా తప్పు పడుతున్నారు కొందరు. ఈ పూర్తి వివాదంలో ఎక్కువ మైలేజ్ కార్తీ సినిమాకు వచ్చింది అని కొంతమంది భావిస్తున్నారు. దేవర రిలీజ్ 27న ఉంది. 28న కార్తీ సత్యం సుందరం సినిమా ఉంది. దేవర హవాలో కార్తీ సినిమాని ఎవరు పట్టించుకోవట్లేదు. ఈ లడ్డు వివాదంతో, పవన్ కళ్యాణ్ మాట్లాడటంతో, కార్తీ క్షమాపణలు చెప్పడంతో ఇవాళ ఉదయం నుంచి కార్తీ గురించి, అతని సినిమా గురించి మాట్లాడుతుండటంతో ఇన్నాళ్లు లేని ప్రమోషన్, హైప్ ఇవాళ ఒక్క రోజులో కార్తీ సినిమాకు వచ్చిందని కొందరు అభిప్రాయపడుతున్నారు.



# నాకు మొదట మెసేజ్ చేసింది చిరంజీవి

## విభేదాల రూమర్లపై స్పందించిన కొరటాల శివ

ఇంతకు ముందు ఎన్టీఆర్‌తో జనతా గ్యారేజ్ చిత్రాన్ని రూపొందించిన దర్శకుడు కొరటాల శివ తాజాగా ఎన్టీఆర్‌తో 'దేవర' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. రూటెడ్ స్టోరీతో, మాస్ యాక్షన్ డ్రామాగా రూపొందిస్తున్న ఈ చిత్రం ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా కొరటాల శివ 'దేవర' గురించి చెప్పిన విశేషాలు

**దేవర విషయంలో కాన్ఫిడెంట్‌గా వున్నారా? లేక ఏదైనా ఒత్తిడి వుందా?**

**కొరటాల:** మంచి క్వాలిటీ ప్రొడక్ట్‌ను తయారుచేశాం. తప్పకుండా అందర్ని అలరిస్తుందనే నమ్మకం వుంది. ఒత్తిడి కంటే ఈ సినిమా విషయంలో బాధ్యతగా అనిపిస్తోంది.

**ఆర్ఆర్ఆర్ తరువాత ఎన్టీఆర్ ఇమేజ్ పెరిగింది? తరువాత కథలో ఏమైనా మార్పులు చేశారా?**

కొరటాల: ఆర్ఆర్ఆర్‌కు ముందు కూడా ఎన్టీఆర్ ఇమేజ్ తక్కువేమీ కాదు. ఆయనతో సినిమా అనగానే ఎలాగూ పెద్ద కథే రాస్తాం. నాకు తెలిసి ఎన్టీఆర్ బిగ్గెస్ట్ మాస్ హీరోల్లో ముందుంటారు. ముందు నుంచే దేవర బిగ్గెస్ట్ మాస్ ఫిలిం.

**ఆచార్య నిరాశపరిచిన తరువాత ఎన్టీఆర్ మీకు ఇచ్చిన మోరల్ సపోర్ట్ ఎలా వుంది?**

**కొరటాల:** ఎన్టీఆర్ నాకు చాలా మంచి మిత్రుడు. నాకు సోదరుడితో సమానం. కథలను, స్క్రిప్ట్‌లను నమ్మే హీరో అతను. ఇతర హీరోలతో చేసే సినిమా కథలను కూడా నేను ఎన్టీఆర్‌తో డిస్కస్ చేస్తాను. నా వరకు అతని దగ్గర ఎలాంటి క్యాలిక్యులేషన్స్ ఉండవు. ఈ సినిమా విషయంలో నిజాయతీగా నా హండ్రెడ్ పర్సెంట్ ఎఫర్ట్ పెట్టి పనిచేశా.

**దర్శకుడు రాజమౌళిలా మీరు దేవరకు ఎగ్రెసివ్ పాన్ ఇండియా ప్రమోషన్స్ ఎందుకు చేయడం లేదు?**



**కొరటాల:** నాకు అంతగా మార్కెటింగ్ తెలియదు. ఈ విషయంలో నేను చాలా వీక్. సినిమాల మార్కెటింగ్ అంతా నా నిర్మాత చూసుకుంటాడు.

**ఆచార్య తరువాత చిరంజీవితో మీకున్న అనుబంధం ఎలా వుంది?**

**కొరటాల:** దేవర ట్రైలర్ చూసిన వెంటనే చిరంజీవి గారు నువ్వు తప్పకుండా మళ్లీ సూపర్‌హిట్ కొడతావు అని నాకు మేసేజ్ పెట్టారు. అనవసరంగా కొంత మంది ఆయన నన్ను ఏదో అన్నారని హైలైట్ చేస్తున్నారు.

**దేవర మొదటి పార్ట్ ఎండింగ్ ఎలా వుంటుంది?**

**కొరటాల:** ఈ సినిమా ఇంటర్వెల్, క్లైమాక్స్ చాలా అద్భుతంగా కుదిరాయి. దేవర ఫస్ట్ పార్ట్ ఎండింగ్‌లో క్లిఫ్ హ్యాంగర్ (బలమైన సస్పెన్స్) ఉంటుంది. సెకండ్ పార్ట్‌కి లీడ్, సెకండ్ పార్ట్‌లో ఏముంటుందో అనే సస్పెన్స్ అయితే జనరేట్ అవుతుంది.

**దేవర కంప్లీట్ ఫిక్షనల్ స్టోరీనా? లేదా ఎక్కడి నుంచైనా ప్రేరణ పొంది రాసుకున్న కథ అనుకోవచ్చా?**

**కొరటాల:** ఇది ఎక్కడా జరిగింది కాదు. ఎక్కడో చూసి ప్రేరణ పొంది రాసిన కథ కూడా కాదు.

**ఈ కథ చెప్పినప్పుడు ఎన్టీఆర్ రియాక్షన్ ఎలా వుంది?**

**కొరటాల:** ఎన్టీఆర్‌తో నాది ఎప్పుడూ స్పెషల్ జర్నీ. ఆయన రియాక్షన్ చాలా స్ట్రాంగ్‌గా వుంటుంది. కథ బాగుండకపోయినా ఆయన రియాక్షన్ అంతే స్ట్రాంగ్‌గా ఉంటుంది. ఈసినిమా కథ చెప్పగానే ఎంతో హై రెస్పాన్స్ ఇచ్చాడు. ఆయన ఇచ్చిన నమ్మకంతోనే ఈ సినిమా చేశాను

**అల్లు అర్జున్‌తో మీరు చెయ్యాలనుకున్న కథ ఇదేనా?**

**కొరటాల:** ఆ కథ వేరు. దేవర ఓన్లీ ఫర్ ఎన్టీఆర్... ఇది ఎన్టీఆర్ కోసమే రాసుకున్న కథ

**ఆచార్య ఫలితం నుంచి ఎలా బయటపడ్డారు?**

**కొరటాల:** సినిమాలు అంటే సక్సెస్, ఫెయిల్యూర్స్ కామనే. మనం రెండూ ఒకేలా తీసుకోవాలి. ఇక ఆచార్య విడుదల తరువాత నేను వెంటనే లక్కీగా పనిలో పడిపోయాను. దేవర మోషన్ పోస్టర్ పనిలో ఉన్నాను. ఆచార్య విడుదలైన మూడో రోజే దేవర వర్క్‌లోకి వెళ్లిపోయాను.

**దేవర రెండో పార్ట్‌ను ముందే ప్లాన్ చేసుకున్నారా?**

**కొరటాల:** రెండో పార్ట్ తీయాలని ముందే అనుకున్నాం. ఈ కథను నేను నాలుగు గంటలు నేరేషన్ చెప్పాను. అంటే ఆన్ పేపర్ దీని పరిధి ఇంకా పెద్దగా ఉంటుంది. ఇక దేవర సెకండ్ షెడ్యూల్ సమయంలోనే రెండో పార్ట్ తీయాలనుకున్నాం. ఎందుకంటే ఒక పార్ట్‌లో కథ మొత్తం చెప్పడం కుదరదు అని తెలిసిపోయినప్పుడు అందరం కలిసి అనుకున్నాం. రెండు పార్టులుగా తీయాలనుకున్నది సెన్సేషన్ కోసమో, బిజినెస్ కోసమో కాదు.

**మీ దర్శకత్వంలో రాబోతున్న మొదటి పాన్ ఇండియా చిత్రం దేవర. కథ విషయంలో ఇది అందరికి కనెక్ట్ అవ్వాలనే నిబంధన ఏమైనా పెట్టుకున్నారా?**

**కొరటాల:** ఇంతకు ముందు సినిమాలకు ఎంత కష్టపడ్డానో ఈ సినిమాకు అంతే కష్టపడ్డాను. కాకపోతే ఈ సినిమా కోసం కాస్త పెద్ద కథ రాశాను అంతే. పాన్ ఇండియా కథ అని ప్రత్యేకంగా మైండ్‌లో ఏమీ పెట్టుకోలేదు.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com